# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

13th day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Friday, the 27th February, 1970.

The House met at Half-Past Eight of the Clock.

( Mr. Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS

### HIGH POWER COMMITTEE FOR TELANGANA SERVICES

221—

* 1087 Q.—Sri B Niranjana Rao (Malleswaram) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government decided to appoint a High Power Committee to go into the grievances of Government staff in Telangana area ;

(b) if so, who is the Chairman and other Members of the Committee ; and

(c) what are the terms of reference of the Committee.

The Chief Minister (Sri K. Brahmananda Reddy) : (a) Yes, Sir.

(b) 1. Sri Nasir Ulla Beg, Ex-Chief Justice, Allahabad High Court. .. Chairman.

2. Sri Ekbal Chand, I. A. S., Member, Board of Revenue. .. Member.

3. Sri C. R. Krishnaswamy Rao Saheb, I. A. S., Special Secretary to Government, in the Revenue Department. . Member.

(c) The Committee will look into grievances of any of the Telangana Service Personnel arising out of .—

(a) Non-Complince with the directives of the Government of India regarding the equation of posts and integration of services; and

(b) Non-observance of any special provisions in the matter of recruitment, promotion, pay etc., intended for safeguarding the service conditions of the Telangana employees.

శ్రీ బి. నిరంజనరావు :—ఇప్పుడు ఈ సీరీస్ ఆఫ్ కమిటీస్‌లో ఇది ఎన్నో కమిటీ? తరువాత ఇదివరకు, లోగడ చేసినటువంటి కమిటీసు ఎంతవరకు ఈ గ్రీవాన్సస్‌ను జస్టిఫై చేసినాయి? అవి చేయగా మిగిలిన వాటికోసమా ఈ కమిటీ వేసింది, లేకపోతే ఇదివరకు వేసిన కమిటీస్ చేసినటువంటివి కొత్తగా విచారణ చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—లేదండి, ఇది, తమకు తెలుసు, రీజినల్ కమిటీ వారు ఒక యునానిమస్ రెజల్యూషన్ పాస్ చేశారు; ఇట్లా ఒక హై పవర్ కమిటీని, ఇది చూడడానికిగాను, అపాయింట్ చేయవలసిందని వారు సిఫార్సుచేసిన ప్రకారం, నేను ఇదివరకు అసెంబ్లీలో మనవి చేశాను. ఆ రెజల్యూషన్ యాక్సెప్ట్ చేసినాము. దానికి అనుగుణంగానే ఇది అపాయింట్ చేయడం జరిగింది. దీంట్లో చెప్పినట్లు ఏదైనా గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు డైరెక్టివ్స్ ఇస్తే, అది ఇచ్చిన తరువాత ఇక్కడ అమలు జరగకపోతే దానినిచూసి వారు కరెక్టు చేయడానికి, ఏదైనా వాళ్ళకు స్పెషల్‌గా ఇదివరకు ఉన్నటువంటి దాంట్లో ఏదైనా అబ్‌జర్వ్ చేయలేదు అనేటటు వంటి కంప్లెయింట్ ఏదైనా ఉంటే దానిని చూస్తారు.

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల) :—ఈ కమిటీ అపాయింట్ చేయబడిన తరువాత ఏమేమి గ్రీవెన్సెస్ ఎంప్లాయీస్ యూనియన్ తరపున వచ్చినాయి? వాటిని పరిశీలన చేసి పరిష్కార మార్గము చూపెట్టినారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—లేదండి. వారు రెప్రజెంట్ చేసుకోడానికి మొట్టమొదట ఫిబ్రవరి 25 వరకు ఇచ్చినారు. దాని తరువాత టైము ఎక్స్‌టెండ్ చేసి మార్చి 5 వరకు ఇచ్చినారు. ఇప్పటివరకు దాదాపు 2,001 అప్లికేషన్సు వచ్చినాయి. అవి సార్ట్‌అవుట్ చేసిన తరువాత ఆ కమిటీముందు పెడతారు.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—అధ్యక్షా, తెలంగాణావారికి సంబంధించిన గ్రీవెన్సెస్‌కొరకు ఏదో 1, 2 కమిటీలు వేసినారు గాని ఇంతకంటె ఎక్కువగా, ఎస్.ఆర్.సి. కమిటీ రిపోర్టు తరువాత, ఇంతకంటె ఎక్కువ గ్రీవెన్సెస్ అన్యాయాలు ఆంధ్ర ఆఫీసర్సుకు జరిగినాయని వారు పదేపదే అసోసియేషన్ ద్వారా రెప్రజెంట్ చేస్తున్నారు. వాటిని కన్సిడర్ చేయడానికి ఏదైనా స్టేట్ లెవల్‌లో ఒక కమిటీని వేస్తారా, లేకపోతే ఈ కమిటీలోనె అయినా వారి గ్రీవెన్సెస్ విచారణ చేయడానికి అవకాశము కల్పిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది ఈ కమిటీకి కాదండి. ఈ కమిటీవల్ల వారికేమి అడ్వర్స్ ఎఫెక్ట్సు లేకుండా ఉండాలని, అడ్వర్సు ఎఫెక్ట్సు ఉంటే, వారు కూడా ఏదైనా రెప్రజెంటేషన్ చేసుకోడానికి అవకాశము ఇచ్చినామండి,

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్) :—అధ్యక్షా. ఇప్పుడే గౌరవ సభ్యులు నిరంజనరావుగారు ఈ సీరీస్ ఆఫ్ కమిటీస్‌లో దీని నంబరు ఎంత అని అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పలేదు. ఈ కమిటీని సెంట్రల్ గవర్నమెంటు డైరెక్షన్సు, సెంట్రల్ అడ్వయిజరీ కమిటీగాని స్టేట్ అడ్వయిజరీ కమిటీవారు గాని ఏవైతే కొన్ని డిసిషన్స్ ఇచ్చారో వాటిని అమలులో పెట్టేరా లేదా అని చూసేంతవరకే ఉన్నసని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ సెంట్రల్ అడ్వయిజరీ కమిటీ ఎన్ని డిపార్టుమెంట్సులో ఇంతవరకు తీర్పు ఇచ్చింది? స్టేట్ అడ్వయిజరీ కమిటీ ఎన్ని డిపార్టుమెంట్సులోతీర్పు ఇచ్చింది? ఎన్ని అమలు కాకుండా ఉన్నాయో సెలవిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అవి నేను ఇప్పుడు ఆఫ్-హ్యాండుగా చెప్పలేను. ఇదివరకు కొన్ని సందర్భాలలో చెప్పాను ఎన్ని తీర్పులు ఇచ్చారో. సుమారు 630 ఏమో సెంట్రల్ అడ్వయిజరీ కమిటీ డిస్పోజ్ ఆఫ్ చేశారు, from memory I am saying, Sir. స్టేట్ అడ్వయిజరీ కమిటీలో కొన్ని వేలు అయిపోయినాయి. యింకా ఏవో 130, 140 ఉన్నాయని, అప్పటికి ఉన్నటువంటి సమాచారం ఇదివరకు మనవి చేశాను, ఇక్కడ క్లియర్‌గా చెప్పానుకదా. "Non-compliance with the directives of the Government of India regarding the equation of posts and integration of services" వారు చెప్పిన సలహాను ఏదైనా కంప్లై చేయకుండా ఉంటే, ఏ డిపార్టుమెంటు చేయలేదు. ఎందుకు చేయలేదు అనేది వారు చూస్తారు. తరువాత రెండవది, non-observance of any special provisons in the matter of recruitment etc ; ఇది వారి జూరిస్‌డిక్షన్.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—ముఖ్యమంత్రిగారు సెలవిస్తూ రీజినల్ కమిటీ రెకమెండేషన్ మేరకు ఒక హై పవర్ కమిటీని వేయాలని ఒక సూచనద్వారా వేసినామని చెప్పారు. దీనికి స్టాట్యూటరీ పవర్స్ ఉన్నాయా లేక రెకమెండేటరీ పవర్సు ఉన్నాయో దయచేసి సెలవిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రెకమేండేటరీ పవర్సేనండి. All the same it is a High Power Committee with a retired Chief Justice heading it. Therefore all the respect that is due to it will be given.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—గవర్నమెంటు ఆఫ్ ఇండియా డైరెక్టివ్స్ నాన్-కంప్లయన్స్ కారణంగా, ఇతర స్పెషల్ ప్రొవిజన్స్‌కూడా అమలు పరచని కారణంగా ఈ కమిటీని వేశారని అన్నారు. అయితే హైకోర్టు కొన్ని జడ్జిమెంట్సుద్వారా ఇక్కడ కొన్ని అక్రమాలు జరిగినాయని తీర్పుఇచ్చింది; అనేక వందల ఉద్యోగుల సందర్భంగా, వాళ్ళు మళ్ళీ హైపవర్ కమిటీకి పిటిషన్ పెట్టుకోవలసి ఉంటుందా లేకపోతే హైకోర్టు తీర్పు ప్రకారం వాళ్ళకు జరగవలసిన న్యాయము చేకూరుస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—హైకోర్టువారు ఏదైనా తీర్పు ఇచ్చిఉన్నట్లయితే అది ఫైనల్ అయిఉన్నట్లయితే—if it is subject to appeal, Sir, naturally that will be considered on its own merits.

శ్రీ వి.సి. కేశవరావు (నంతనూతలపాడు) :—ఈ కమిటీని ఎప్పుడు అపాయింట్ చేశారు? ఎప్పుడు అది రిపోర్టు ఇస్తుంది? ఆ రిపోర్టు ఈ హౌసుముందు పెడతారా?

Sri K. Brahmananda Reddy :- It has been decided by the Cabinet, Sir, on 17-12-69—constitution of this Committee.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—ఈ కమిటీ తెలంగాణా ఏరియాలో ఉన్నటువంటి గవర్నమెంటు స్టాఫ్‌యొక్క గ్రీవన్సెస్, ఆ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సుకు అనుగుణ్యంగా పరిష్కరించడానికి పూనుకొంటుంది. కనుక తెలంగాణా ఏరియాలో ఉన్నటువంటి స్టాఫ్ ఈ కమిటీముందు వచ్చి పూర్తిగా సహకరించి వాళ్ళయొక్క గ్రీవెన్సస్ చెప్పుకొంటున్నారా లేదా అది ఏ దశలో ఉన్నది ? రెండవది, తెలంగాణా నాయకులు చాలా మంది ఉన్నారు కొన్ని రకరకాల పార్టీలు, గ్రూపులు. వారు ఈ కమిటీని హర్షిస్తున్నారా లేదా చెప్పమని కోరుతున్నాను.

Sri K. Brahmananda Reddy :—It is a unanimous resolution by the Regional Committee, Sir, and that Government have respected the unanimous resolution of the Regional Committee and, in persuance thereof, the Committee is appointed. I have already said that 2,001 applications have been received. That means the employees are co-operating.

Sri G. Sivaiah (Puttur) :—Sir, May I know whether the High Power Committee will look into the grievances of the staff in Telangana Region in comparison with the staff in the Andhra region ? When the grievances are there in Telangana staff, will it be in comparison with the Andhra region staff.

Sri K. Brahmananda Reddy.—Sir, this is not a Committee to go into all the grievances of all the employees, whether real or imaginary. This question relates only to non-compliance with the directives of the Government with regard to the integration of services etc. ఆ అథారిటీవారు ఒక అడ్వయిజు కాని, ఆర్డర్‌కాని ఇచ్చిఉన్నట్లయితే అది ఇంప్లిమెంట్ చేయలేదనేది ఏదైనా ఉంటే, అది ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదనేది చూస్తారు. 1956 కు ముందు స్పెషల్ ప్రొవిజన్స్ ఏవైనా తెలంగాణా ఎంప్లాయీస్‌కు ఇచ్చిఉన్నట్లయితే దానిలో ఏదైనా కంప్లైయిన్స్ లేకపోయినట్లయితే—అది వారు చెప్పుకొన్నట్లయితే అది విచారిస్తారు.

శ్రీ పి. నరసింగరావు :—మొన్న ఎన్. జి. ఓస్. అసోసియేషన్‌వారు ఒక రిజల్యూషన్ పాస్ చేశారు. హైపవర్ కమిటీ రికమెండేటరీ కమిటీగా ఉంటే లాభం లేదని. మేండేటరీగా ఉండాలని, వారు చెప్పింది ఇంప్లిమెంట్ చేయాలని, ఆ టరమ్స్ ఆఫ్, రిఫరెన్స్ మార్చకపోతే తాము స్ట్రయిక్ చేస్తామని చీఫ్ మినిస్టర్ దృష్టికి వచ్చిందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వచ్చింది. ఒకటి వేస్తే ఒకటి అంటూ ఉంటారు. రీజినల్ కమిటీవారు తమ సిఫార్సులలో—రిటైర్డుగాని, ఎవరైనాగాని హైకోర్టు జడ్జిని, ఇద్దరు ఆఫీసర్సును retired judge నిగాని, లేదా High Court Judge ని ఇద్దరు ఆఫీసర్సును వేయాలని అన్నారు. ఇక్కడివారిని ఒకరిని వేయవలసినదిగా ఆల్టర్‌నేటివ్‌గా ఇచ్చారు. మేము మద్రాసు, మైసూరు, మహారాష్ట్ర చీఫ్ జస్టిస్ దొరుకుతారేమోనని ప్రయత్నం చేశాము. మద్రాస్ రిటైర్డు చీఫ్ జస్టిస్ అనంతనారాయణ గారు మొదట వస్తామని చెప్పి తరువాత domestic difficulties వల్ల తాము రాలేమని అన్నారు. He is a Retired Chief Justice of Allahabad High Court. There is no point in asking a Retired Chief

Justice of a High Court.... But all the same if the High Power Committee headed by a retired Chief Justice and two very senior Members of the Government makes any recommendations, naturally their recommendations will be looked into with greatest respect due.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు రెండు విషయాలు చెప్పారు. ఒకటి— గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యీ సందర్భంలో చేసిన నిర్ణయాలు అమలు జరిగినవా లేదా అన్నది పరిశీలించటము — రెండు-1956 కు పూర్వం తెలంగాణా ఉద్యోగులకు ఉన్నటువంటి స్పెషల్ ప్రివిలేజెస్ ఇపుడుకూడ అమలు జరుగుతున్నవా లేదా అన్న విషయం విచారించటం — ఇవి చేస్తారన్నారు. 1-11-56 తర్వాత అప్పటి స్పెషల్ ప్రివిలేజెస్ అంతమవుతూ, సర్వీసు రూల్సు అన్నీ మారిపోతూ వచ్చినవి. ఉదాహరణకు ఇక్కడ లాంగ్వేజ్ టెస్టు లేకుండా ఒక తహశీల్దార్ ఆర్. డి. ఒ గా ప్రమోట్ కావటానికి అవకాశం ఉంది. ఆంధ్రలో లాంగ్వేజ్ టెస్టు పాసైతే తప్ప ఒక తహశీల్దారు ఆర్. డి. ఒ గా వెళ్ళటానికి వీలు లేదు. 1-11-56 కు పూర్వం నిజాం నవాబు కాలంలో ఉన్నటువంటి ప్రివిలేజ్ తెలంగాణా సర్వీసెస్‌కు ఇస్తూ, అట్లాంటి ప్రివిలేజ్ ఆంధ్ర సర్వీసుకు లేకుండా చేయాలనేదా యీ ప్రభుత్వ ఆలోచన ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—లేదండి. At the time of re-organisation, there was some speciality.......ఏదైనా స్పెషల్ ప్రొవిజన్ ఉన్నట్లయితే—అది అపుడు ఎగ్రీ అయినారు. కంప్లెయిన్స్ లేకపోతే అది చూస్తారు. Not that it will be extended always. ఆ టైముకు ఏదైతే స్పెషల్ ప్రొవిజన్స్ అపుడు ఉన్నటువంటి ఎంప్లాయీస్‌కు యిచ్చారో—ఇన్ మేటర్స్ ఆఫ్ రిక్రూట్‌మెంట్, ప్రమోషన్, ఆన్ పే—అది సేఫ్‌గార్డు చేయాలి. దానికి ఏదైనా కంప్లెయింన్స్ లేకపోతే అది కరెక్టు చేయాలి.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :—ఎస్. ఆర్. ఎ. యాక్టు క్రింద ఏదైతే నాన్ కంప్లెయిన్స్ ఉంటాయో ఆ విషయాలు చూడడానికి కమిటీ వేశారు. ఇపుడు కొన్ని పరిష్కారము చేశాము అన్నారు. వారు 1,200 కేసులు పరిష్కారం చేశామన్నారు. What is the gist of the decissions, Sir? దానిలో—అన్యాయం జరిగినట్లు కనపడిందా? లేక మామూలుగా రొటీన్‌గా అప్లికేషన్స్ పెట్టుకొంటే డిస్‌పోజల్ అయినట్లు కనబడిందా?

Sri. K. Brahmananda Reddy:—In some cases, the injustice was rectified.

శ్రీ పి. నరసింగరావు :— మన హైకోర్టు మూడు నాలుగు కేసెస్‌లో సర్వీస్ మేటర్స్‌లో డెసిషన్ యిచ్చింది. ఆ డెసిషన్ ఇంప్లిమెంట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. మీరు యింప్లిమెంట్ చేయకుండా డిలే చేస్తున్నారు. వారు "సబ్జక్టు టు అపీల్" అని అన్నారు. ఆ అపీల్‌కొరకు మీరు అవకాశం యివ్వాలని చెప్పి యిస్తున్నారా? ప్రభుత్వం డెలిబరేట్‌గా హైకోర్టు ఆర్డరును ధిక్కరిస్తున్నదని తృణీకరిస్తున్నదని, దానిని అమలుపెట్టటంలేదని మా ఉద్దేశ్యం. హైకోర్టు ఆర్డరును తప్పకుండా అమలుపెట్టాలిగాని—అది కమిటీకి ఎట్లా పోతుంది? హైకోర్టు డెసిషన్ అమలులో పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందికదా.

Sri K. Brahmananda Reddy :—Subject toother consideration, certainly, it will be duty of the Government to implement that.

Mr. Speaker :—If they do not do it, it amounts to contempt of Court.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—ఇదివరకు అపీలులో ఉన్నవాటిని కన్‌సిడర్ చేస్తాననుకోండి. ఫ్రెష్‌గా మళ్ళీ అప్లికేషన్సు పెట్టుకోవచ్చునా? ఎవరైనా గ్రీవెన్సెస్ ఉన్నవి అవి యిదివరకే గవర్నమెంట్ కమిటీకి, సెంట్రల్ గవర్నమెంటుకు, హైకోర్టుకు అపీల్ చేసినవాటినే తీసుకొంటారా? మాకు గ్రీవెన్సెస్ ఉన్నదని ఇపుడు కొత్తగా అప్లికేషను పెట్టుకోవచ్చునా?

Sri K. Brahmananda Reddy :—Certainly, Sir. నాన్ కంప్లెయిన్స్ క్రింద వచ్చేటట్లయితే వారికే పెట్టుకోవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు–కాపీ ఇస్తారా? మళ్ళీ ముఖ్యమంత్రిగారు అది చదవటం మంచిది.

Sri K. Brahmananda Reddy :—Yes, Sir.

(a) Non-compliance with the directives of the Government of India regarding the equation of posts and integration of services ;

(b) Non-observance of any special provisions in the matter of recruitment, promotion, pay, etc., intended for safeguarding the service conditions of the Telangana employees.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి (దోర్నకల్) :—హైకోర్టు డెసిషన్ వచ్చినపుడు దానిని వెంటనే ఇంప్లిమెంట్ చేయటానికి ప్రయత్నం చేయాలని అన్నారుగాని—సుప్రీంకోర్టునుండి మళ్లీ స్టే వచ్చేంతవరకు డెలిబరేట్‌గా అదేవిధంగా ఉంచటం జరిగింది. వెంటనే జడ్జిమెంటు ఇంప్లిమెంటు చేయాలిగాని మళ్లీ సుప్రీంకోర్టునుండి ఏమి వస్తుంది అని చూడవలసిన అవసరం లేదుకదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ కేసు ఏదో చెబితే–చెబుతాను.

Sri N. Ramachandra Reddy :—There are specific cases.

Sri K. Brahmananda Reddy :—You can kindly tell me, I will try to get the information.

Sri N. Ramachandra Reddy :—Regarding the promotion of S. Es, Sir., in the Electricity Department.

Sri K. Brahmananda Reddy :—I think, we are implementing the orders of the High Court.

Sri N. Ramachandra Reddy:—After exhausting all the avenues, people are going to appeals and getting the stay orders from the Supreme Court.

Sri K. Brahmananda Reddy :-Everybody including the Government has got right to make an appeal to Supreme Court, if it fells necessary. My point is any order of a High Court which is absolute, certainly that will be implemented by the Government.

Sri Ch. Rajeswara Rao :—Any order of the High Court, if it is absolute.... అని ముఖ్యమంత్రి గారు సెలవిచ్చారు. ఇది అబ్జల్యూట్ అవుతుంది. దానికి అపీల్ లేదు అంటూ లేదు. అపీలుకూడ ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసిన హైపవర్ కమిటీలో ఏ టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇచ్చారో—నాన్ కంప్లైయన్స్, నాన్ ఇంప్లిమేంటేషన్ అన్నారో—వాటి రెండింటికి సంబంధించిన అంశాలపైనే హైకోర్టు చాలా స్పష్టంగా జడ్జిమెంట్ ఇచ్చింది. అవి ఈనాటికి ఇంప్లిమెంట్ కాలేదు. వాటిని త్వరగా ఇంప్లిమెంట్ చేస్తూ యీ కమిటీయొక్క నిర్ణయాలను అమలుజరపటానికి—ఫైనాలిటీ అనేది ఉండటానికి ఒక డేట్ పెట్టి, యీ డేట్‌లోగా యీ తీర్మానాన్ని ఇంప్లిమెంట్ చేస్తామని చెబుతారా ? లేక 72 వరకు పొడగిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—72 ఏమిటండి ?—It will be implemented as expeditiously as possible.

శ్రీ జి. మల్లారెడ్డి (పెద్దపల్లి) :—దీనికి ఏమైనా గడువు వుంటుందా? పని పూర్తిచేయడానికి. లేకుంటే సమస్యలు ఎప్పటికప్పుడు ఉత్పన్నం అవుతూనే ఉంటాయి కాబట్టి ఎల్లకాలం పనిచేస్తుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—పీరియడ్ అంటూ ఏమీ లేదు. Procedural instructions have already been issued to all heads of departments. వాళ్ళకు శీఘ్రంగా యివ్వమని చెప్పడం జరిగింది.

డా. టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ–ఈస్ట్) :—ఈ యింటిగ్రేషన్ ఆఫ్ సర్వీసెస్ 12 సంవత్సరాలనుంచి ఎక్యూమలేట్ అవబట్టి యిన్నివేలు ఉన్నాయి అన్నారు. వైట్‌పేపర్ యిస్యూ చేసినతరువాత రీజినల్ కమిటీవారు చెన్నారెడ్డిగారి అధ్యక్షతన ఒక సబ్ కమిటి వేశారు. ఆ సబ్ కమిటీవారు ఎ. టి. ఎ. అంటే ఆంధ్ర తెలంగాణ ఆంధ్ర అనే దానిని ప్రొటెస్టు చేశారు. గవర్నమెంటు ఆఫ్ ఇండియానుంచి ఒక ప్రత్యేకోద్యోగి వచ్చారు. ఎ. టి. ఎ. కరెక్టు అని డెసిషన్ యిచ్చి వెళ్ళారు. ఆ ప్రకారంగాకూడా కొన్ని జరిగినాయి. కొన్ని జరగలేదు. ఇటీవల జనవరి 69 లో మోస్టు యిమీడియేట్ అని ప్రభుత్వంవారు ఈ జి. ఓ. లో యీ విధంగా యిచ్చారు. It is immaterial whether the first and third vacancy filled either by a domicile person or non-domicile person అని యిచ్చారు.

(Bell)

దానిని మళ్లీ మోడిఫై చేస్తూ మోస్టు యిమీడియేట్ అని జనవరి 69 లో యిస్యూ చేశారు. ఇది అసలు గవర్నమెంటు ఎస్టాబ్లిష్‌డ్, యాక్సెప్టెడ్ పాలసీనే రివర్స్‌చేసినది. దీనిలోనుంచి వచ్చేటటువంటి గ్రీవెన్సెస్‌కు యింకో హైకోర్టుజడ్జీతో కమిటీ వేస్తారా? దీనినిగురించి ప్రభుత్వం ఏమి చెపుతున్నది?

Sri K. Brahmananda Reddy:—A seperate question may be put

ADDITIONAL BUILDING FOR THE SECRETARIAT

222—

*73 (1821) Q.—Sarvasri P. O. Satyanarayana Raju (Yemmiganur) and A. Madhava Rao (Nellore):—Will hon. the Cheif Minister be pleased to state:

(a) whether it is a fact that the existing Secretariat Building is insufficient to locate all the departments of the Secretariat ;

(b) if so, whether the Government is contemplating to construct additional buidings;

(c) whether estimates have been prepared ; and

(d) if so, when is the work likely to be started?

Sri K. Brahmananda Reddy :—(a) Yes, Sir.

(b) No, Sir. However, the question of completing a portion of the third floor of the New Annexe in the Secretariat is under contemplation for providing additional accommedation to the expanding departments.

(c) For the above, estimates have been received from the Chief Engineer and are under scrutiny.

(d) As early as possible.

శ్రీ సి. వి. కె. రావు :—సెక్రటేరియట్ బిల్డింగ్ వర్టికల్‌గా పెంచుతున్నారా? హారిజాన్‌టల్‌గా పెంచుతున్నారా? ఆ విషయం కన్సర్న్డ్ లీడర్స్‌తో కన్‌సల్ట్ చేశారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇప్పుడు ఏమి లేదు. ఇప్పుడు చేసేది ఒక చిన్న ఎనెక్జర్. ఒకభాగం పూర్తి అయింది. ఇంకోభాగం పూర్తి చేస్తున్నారు. అంతకంటే ఎక్కువ ఏమీ లేదు.

శ్రీ ఆర్. మహానంద :—ఎ కి జవాబు చెపుతూ yes అన్నారు. క్రొత్తగా ఇక్కడ బిల్డింగ్ కట్టేటప్పుడు కొన్ని హెడ్సు ఆఫ్ ది డిపార్టుమెంట్స్, ఆఫీసెస్ యితర రీజియన్స్‌కు మార్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—అదికూడ ముందు ముందు ఆలోచించవచ్చు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—సెక్రటేరియట్ బిల్డింగును క్రొత్తగా కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో వేరే స్థలంలో కట్టాలనే ప్లాన్ యిదివరకు ఉండినది, దానిని వదలుకొన్నట్టేనా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—అది ఉన్నది. 1960 లో ఒక కమిటీ వేశారు. వారు రిపోర్టు యిచ్చినప్రకారం కోటి 52 లక్షల వ్యయంతో నిర్మాణం చేయాలి అనుకొన్నారు. 28-7-62 నాడు యిప్పుడు ఉండే ముఖ్యమంత్రిగారి అధ్వర్యాన సుందరయ్యగారు, అచ్చన్నగారు వారందరితో ఒక కమిటీ వేశారు. వారు అవన్నీ ఆలోచించిన తరువాత ఎమర్జన్సీ వచ్చినది. దానితరువాత అది పోస్టుపోను అయింది. 65 లో దానిని పునరుద్ధరణ చేయాలి అనుకొన్నారు. తరువాత జూనులో Defferd for better times. ఇప్పటికికూడ చాల కోరికమాత్రం యున్నది, ధనాభావంవల్ల జరగడంలేదు. ఎంత సాధ్యంగా వీలు అయితే అది చేతతీసుకోవడం మంచిది. ఎందుకంటె— రూ. లక్ష 50 వేలు కిరాయలపైన పట్టణంలో మనం ఖర్చు చేస్తున్నాము.

శ్రీ వి. సి. కేశవరావు :—సెక్రటేరియట్ బిల్డింగు అడిషనల్‌గా కట్టేది తెలంగాణ ఫండ్సుతో కడుతున్నారా, కామన్ ఫండ్సుతో కడుతున్నారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—మొదలు కట్టడమే నిర్ణయం కానప్పుడు ఏ ఫండ్సు అనేది ఎక్కడ వస్తుంది?

FINANCIAL ASSISTANCE BY STATE FINANCE CORPORATION

223—

* 260 (1827) Q.—Sri P. O. Satyanarayana Raju :—Will hon' the Chief Minister be pleased to state :

(a) the number of applications received from the small enter- preneurs of Kurnool district by the State Finance Corporation during 1968–1969 for financial assistance ; and

(b) the number of enterpreneurs sanctioned assistance ?

Sri K. Brahmananda Reddy :—(a) Four.

(b) One under Small Scale Industries.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మూడు సంవత్సరముల క్రిందట స్పెషల్ డైరెక్టరు ఫర్ యిండస్ట్రీస్, సింగుగారు ఉండగా వరసనే సెంట్రల్ గవర్నమెంటు నుంచి డబ్బు వచ్చినది. ఫైనాన్షియల్ కార్పొరేషనునుంచి డబ్బు యిస్తాము అని ప్రతి జిల్లాలో ఎంటర్ప్రెన్యూర్స్ అందరిని పిలిచి లిస్టు వ్రాశారు. వాళ్ళు తరువాత డబ్బు వస్తుందని ఎక్స్పెక్టు చేశారు. అది వచ్చేదా ? ఊరికే ఆశకు చూపారా ? అది ఏమైనా వివరం చెప్పగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అదివేరు, యిదివేరు. ఇది మన ఫైనాన్షియల్ కార్పొరేషన్...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఫైనాన్షియల్ కార్పొరేషన్ తరపున యిస్తాము అన్నారు. సెంట్రల్ గవర్నమెంటు డబ్బు వస్తున్నది. ఫైనాన్సు కార్పొరేషన్ తీసుకొని దానిద్వారా యిస్తాము అని చెప్పారు. నాకు తెలుసు. గుంటూరులో కాన్ఫరెన్సు జరిగింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది జరిగింది. అది వేరు విషయం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది ఏమి అయింది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది జరుగుతూనే యున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—డబ్బు యివ్వకుండా జరుగుతున్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇస్తున్నారు. అది వేరే ప్రశ్న. ఒక క్వశ్చన్‌కు యింకో క్వశ్చన్ వేస్తే కష్టం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మేము అడిగినప్పుడు జవాబులు రావు. వచ్చినవాటిని అడిగితే యిక్కడ కాదంటారు. మొత్తంమీద ఎవెజస్ తప్పితే రావడం ఉండదు. స్టేట్ మొత్తంలో డబ్బు ఎంత వచ్చినది చెప్పగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దీనికి సంబంధం లేదు. స్మాల్ యూనిట్సుకు ఎట్లా అసిస్టెన్స్ యిస్తున్నారు. ఏమి యిస్తున్నారు అని. కేంద్రప్రభుత్వమువారు యిదివరకు యిక్కడకు వచ్చి చూస్తాము అన్నారు. మూడు కోట్లు, నాలుగుకోట్లు సహాయం యిదివరకు వచ్చినది. మీరు వేరే ప్రశ్న వేస్తే నేను సమాధానం తెచ్చిపెడతాను For further information I may say that the loans sancitioned to units of Kurnool district since the inception of the Corporation as on 31-3-69 is Small Scale units - Rs. 5 lakhs and odd Medium and Large Scale Units Rs. 65 lakhs and 79 thousa ds.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—కర్నూలుజిల్లాలో నాలుగు అప్లికేషన్స్ వచ్చినాయి. ఒకదానికి ఇస్తున్నాము అన్నారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఇప్పటివరకు, ఎన్ని యూనిట్సుకు డబ్బు కేటాయించారు, ఎంత కేటాయించారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను అది చెప్పలేను. స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ వారు గత రెండు మూడు సంవత్సరాలలో ఏ డిస్ట్రిక్టుకు ఇంతవరకు ఎన్ని యూనిట్స్‌కు మీడియమ్‌గాని స్మాల్ స్కేల్‌గాని సహాయంచేశారు అనేది అయితే ఇన్‌ఫర్మేషన్ తెప్పించమంటే వారం రోజులలో తెప్పిస్తాను.

శ్రీ జి. తిమ్మారెడ్డి (ఆళ్లగడ్డ) :—నాలుగు అప్లికేషన్సు వచ్చినాయని చెప్పారు. ఆ అప్లికెంట్స్ పేర్లు చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : (1) స్మాల్ స్కేల్‌లో సాఫ్టు డ్రింక్స్‌కు కావాలి అన్నారు. (1) ప్రాసెసింగ్ ఆఫ్ మైనర్ ఓర్. (3) మాన్యుఫాక్చర్ ఆఫ్ పెస్టిసైడ్స్ దానికి ఇచ్చారు. రు. 2,28,000. (4) మాన్యుఫాక్చర్ ఆఫ్ సీమ్ సీడ్ ఆయిల్ కావాలి అన్నారు 40 వేలు. లార్జు స్కేల్ దానిలో టెక్స్టైయిల్ స్పిన్నింగుమిల్‌కు రెండు లక్షలు ఇచ్చారు. ఇది స్మాల్ స్కేల్ అన్నారు కాబట్టి ఒక లక్ష 28 వేలు ఇచ్చినారు. మీడియమ్ యూనిట్‌కు రెండు లక్షలు ఇచ్చినారు. టెక్స్టైయిల్ స్పిన్నింగ్ మిల్, సాఫ్టు డ్రింక్స్, ప్రాసెసింగు ఆఫ్ మినరల్ ఓర్, మాన్యుఫాక్చర్ ఆఫ్ సీమ్ సీడ్ ఆయిల్. వీటికి ఇచ్చారు. Sir, the applications in respect of other industries referred to were treated as lapsed or withdrawn since the parties concerned did not pursue their cases.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—ఇప్పుడు మంజూరు చేసిన యూనిట్స్ యొక్క ప్రోగ్రెస్ ఏ స్టేజ్‌లో వున్నది

Sri K. Brahmananda Reddy :—The loan of Rs. 1,28,000 sanctioned to pesticides is meant for buildings and machiery and the party has so far availed of only Rs. 40,200 and the project is in progress. The loan of Rs. 2,00,000 sanctioned to a textile mill is to acquire new machinery. It has already availed the loan facility.

Dr. T. V. S. Chalapathi Rao:—Whether the project of civil works is in progress, Sir?

Sri K Brahmananda Reddy ;—The project is in progress.

Dr· T. V. S. Chalapathi Rao :—What does it mean, Sir. Will the Hon'ble Chief Minister enlighten or enlarge the word 'progress'·

Mr. Speaker :—It seems that he did not have any information more than that.

శ్రీ సి. హెచ్. ప్రభాకరచౌదరి (రాజమండ్రి):—ఇప్పుడు స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్ వారు బిల్డింగ్సుకు, మెషినరీకి మాత్రమే యిస్తున్నారు. అన్నీ తనఖా పెట్టుకుని. వర్కింగ్ కాపిటల్‌కు స్టేట్ బ్యాంకుపైన. యితరుల పైన ఆధారపడవలసివస్తున్నది. బిల్డింగ్సు అన్నీ వారికిపెట్టి, మేము వర్కింగ్ కాపిటల్ యివ్వడమేమిటని వీరు యిబ్బంది పెడుతున్నారు. అందువలన, వర్కింగ్ కాపిటల్ కూడా స్టేట్ పైనాన్స్ కార్పొరేషన్ వారే యిచ్చేట్లు చూస్తారా?

Sri K· Brahmananda Reddy :—I do not know what they are doing at present. Anyway, I will get that information, also.

T. T· D· CO-OPERATIVE STORES LTD.

224—

* 509 (1970) Q.—Sri G. Sivaiah :—Will hon. the Chief Minister be pleased to state :

(a) what is the total membership in Tirumala-Tirupathi Devasthanam Co-operative Stores Ltd., at Tirupathi ;

(b) what is the total sum invested on the said stores ; the total business turnover, monthlywise in the years 1967 and 1968 and the total profits of the said stores for the said years ;

(c) whether the dividend in the profits is given to its shareholders and if so, the amount that has been given to the Tirumala-Tirupathi Devasthanam for the years 1967-68 ;

(d) whether the said co-operative stores is considering to open its branches in each taluk centre in Chittoor district, if not, why not; how many branches are there for the said stores and its places; and

(e) whether the said stores is considering to construct its own building at Tirupathi town and if so, the amount proposed to be spent for the said building and the place where the building will be constructed?

Sri K. Brahmananda Reddy :—(a) to (e) The answer is placed on the table of the house.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

(See answer to clauses (a) to (e) of the L. A· Q. (Starred)

No. 1976 [*224]

(a) As on 30/6/1969.

| | |
|---|---|
| A class Members. | 3180 |
| B class Members. | 840 |
| Total | 3970 |

(b) The investiments made by the members in the stores as on 30/6/1969 are as indicated below :

| | | |
|---|---|---|
| Share capital "A" Class. | Rs. | 25,116-70 |
| Share capital "B" Class. | Rs. | 1,686-00 |
| Trade deposit. | Rs. | 4,56,199-33 |
| Total. | Rs. | 4,83,002-03 |

The total business turned over by the Stores during the years 1966-67 and 1967-68 is as follows :

| | 1966-1967 | 1967-1968 |
|---|---|---|
| | Rs. | Rs. |
| July | 5,55,026-83 | 7,83,314-17 |
| August | 7,65,619-65 | 8,28,956-52 |
| September | 6,58,447-96 | 7,66,280-58 |
| October | 8,40,785-06 | 10,89,395-91 |
| November | 7,46,146-62 | 6,97,199-74 |
| December | 6,52,472-63 | 6,64,817-01 |
| January | 7,44,468-14 | 8,70,831-99 |
| February | 6,35,717-76 | 8,44,697-23 |
| March | 7,49,689-96 | 9,43,660-70 |
| April | 7,57,931-77 | 8,80,620-66 |
| May | 8,83,5'6-41 | 10,59,353-33 |
| June | 8,57,911-68 | 10,17,390-01 |
| Total : | 88,47,023-87 | 1,03,95,617-85 |

The society earned net profits during the Co-operative years 1966-67 and 1967-68 as specified below :

| | |
|---|---|
| 1966-1967. | Rs. 1,86,062 94 paise. |
| 1967-1968. | Rs. 3,83,285-79 paise. |

(c) The question of distribution of dividends and rebate for the year 1966-67 is proposed to be discussed by the general body of the stores in September or October, 1969. After taking the approval of the general body, the Stores will distribute the dividends and rebate. The Tirumala Tirupathi Devasthanam is likely to receive a dividend of Rs. 468.75 and a rebate of Rs. 52,122.23 for 1965-67. The audit report for 1 67-68 has been received by the Stores recently. It will therefore take some time for the stores to distribute the dividends and rebate for the year 1967-1968.

| | |
|---|---|
| (d) | The stores is a primary co-operative stores. Its area of operation is confined to Tirupathi, Tirumala and Tiruchanur As such, it cannot open its branches in each taluk centre of the district where it has no jurisdiction. It has a branch at Tirumala. The stores has opened 16 depots at the following places in Tirupathi and Tiruchanoor. |
| 1. Head office main (T.T.D. Huzur Office Compound). | Main godown, retail section, medical section, cloth section, temple section and fair price shop. |
| 2. Gandhi road. | G.P. depot for provisions and fair price shop. |
| 3. Tilak road. | M.M. depot for provisions and fair price shop. |
| 4. K.T. Road. | R.P.G. depot for provisions and fair price shop. |
| 5. Chinnangadi Street. | P.C. depot for provisions and fair price shop. |
| 6. University ca pus. | S.V.U.C. depot for provisions and fair price shop. |
| 7. New Choultry No. I. | Fuel depot. |
| 8. New Choultry No. II. | Fuel Depot. |
| 9. K.T. Road. | Workers colony fuel depot. |
| 10. Tiruchanoor north tank road. | Depot for provisions. |
| 11. Temple Ugranam. | T.T. Ugranam depot. All supplies to Srivari temple. |
| 12. Tirumala Diwanam. | T.T. Branch stores. Provisions, cloth and fair price shop. |
| 13. Tirumala Dharmasala. | Provisions. |
| 14. New Choultry No. II. | Provision depot. |
| 15. Padmavathi Ammavari temple, Tiruchanur. | Coconuts etc. |
| 16. Tirumala Tirupathi. | Coconuts etc. |
| (e) | The stores has a proposal to construct a building opposit to Mahant Mutt in Gandhi Road, Tirupathi It was originally proposed to spend Rs. 1,00,000 for the construction of the building. There is a proposal to revise the original estimates, in view of the enormous increase in the latest requirements. |

శ్రీ జి. శివయ్య :—డివిడెండ్ గూర్చి చెబుతూ, 1966-67, 67-68 యీ సంవత్సరాలకు సంబంధించి యింకా సెటిల్ కాలేదన్నారు, ఇంత అబ్నార్మల్ డిలే ఎందుకు జరుగుతున్నది ? తిరుపతిలో సాలుకు అయిదు ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టారు, తిరుచానూర్ లో మాత్రం లేవు. ఏరియా ఆపరేషన్ — అక్కడ యితరులకు యివ్వడం కష్టంగా వున్నది కాబట్టి, యీ సొసైటీస్ వారు ఎందుకని అక్కడ ఫెయిర్ ప్రైస్ షాప్ పెట్టకూడదు ?

శ్రీ టి. రామస్వామి :—తిరుచానూరులో కూడా ఒక ప్రొవిజన్ షాపు వున్నది, కాని, ఫెయిర్ ప్రైస్ షాప్ పెట్టలేదు, we will found out.

Dr. T. V. S. Chalapathi Rao :—Who is holding the Cooperation Portfolio, Sir ?

Mr. Speaker :—If I remember correct, on 6th, the Chief Minister made a representation to me saying that due to pressure of work he may not be able to do full justice to some subjects and so he has requested the Minister for Panchayati Raj to answer the question in regard to Co-operation and Sri Vijaya Bhaskara Reddy, the Excise ann study these things thoroughly. I have complied with the request of the Chief Minister. Even on yesterday also, he made a similar request to allow them to move the demands on his behalf.

Sri C. V. K. Rao :—Now the Chief Minister has taken the Co-operation Department into his hands. He holds that Portfolio. But actually he is holding the portfolio of non-co-operation department. Would you permit such thing Mr. Speaker ?

Mr. Speaker :—What is that non-co-operation ? Certainly not.

శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు (నర్సపూర్) :— ఇప్పుడు ముఖ్యమంత్రిగారి చేతిలో చాలా పోర్టిఫోలియోస్ వున్నాయి. జైల్స్‌కు సంబంధించి, నిన్న ఎవరో సమాధానాలు చెప్పారు. కోపరేటివ్స్‌కి యింకొకరు చెబుతున్నారు ఆథరైజేషన్ యిచ్చారా అని అంటే, ఏ పోర్టిపోలియోస్‌కు సంబంధించి, ఎవరు ఎవరెవరికి ఆథరైజేషన్ యిచ్చారో మాకు తెలియపరిస్తే కొంత వుపయోగకరంగా వుంటుంది. అన్ని పోర్టిఫోలియోలనూ ముఖ్య మంత్రి గారు వారిచేతిలో పెట్టుకుని మేము ప్రశ్నలు అడుగుతున్నప్పుడు, మధ్యలో ఇంటర్‌ఫియర్ అవుతూవుండడం, మేము చాలా సప్లిమెంటరీలు వేయవలసిరావడం ఇదంతా దేనికి — వారే చెబితే సరిపోతుంది.... అసలు యీ ఆథరైజేషన్ విషయంలోకూడా —

మిస్టర్ స్పీకర్ :— ఆథరైజేషన్ ఎవరెవరికి సంబంధించి ఇచ్చారో చెబుతాను మీకు కావాలంటే.

శ్రీ సి.వి.కె. రావు :— వారికి పోర్టిఫోలియోలు ఎక్కువ అయిపోతే కొన్ని ఇటువైపు వారికి పంపించేయమనండి.

మిస్టర్ స్పీకర్ :— అందులోనూ, కోఆపరేటివ్స్ పోర్టిఫోలియో సి.వి.కె. రావు గారికి ఇస్తె మరీ బాగుంటుంది ।

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—కేవలం శాసనసభలో ఆ ప్రత్యేకమైన, డిపార్టుమెంటుకు సంబంధించిన, ప్రశ్నోత్తరాలకు సంబంధించిన విషయమొక్కటే కాదిది. ఈ డిపార్టుమెంట్సు అన్నీ, ఇతర అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారాలన్నీ కూడా, ఒక్క చీఫ్‌మినిస్టరే వాటిని నిర్వహించడం సాధ్యంకాదని మాకు ఆచరణలో అర్థమవుతున్నది. పోర్టుఫోలియోస్ సరిగా పంపకం చేయకపోవడం, చేసుకున్న పోర్టుఫోలియోలను సరిగా నిర్వహించలేకపోవడం—చీఫ్‌మినిస్టర్ గారు అడ్మినిస్ట్రేషన్ లోపభూయిష్టంగా తయారయ్యే పరిస్థితిని కల్పించారనవచ్చునా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది పొరబాటు—I am b·stowing all atten tion. In fact, files fly from me.

Sri Ch. Rajeswara Rao :—That means you do not apply your mind.

Sri K. Brahmananda Reddy:—I do not sit on the files. All the same, actually every arrangement will have to be made.

Sri Ch. Rajeswara Rao:—Evidently,he is sle ping over the files

Sri G.Sivaiaht-Point of order, Sir. Under the Constitution the Governor has to allot portfolios to a particular individual. Under the sameprovision, the Chief Minister has been allotted with the Co-opera ion. Now, can he entrust the work of the same portifolio to the other Minister? On that, I want a clarification.

Sri K. Brahmananda Reddy :—I have not entrusted the depart ment.

Sri G. Sivaiah :—It amounts the same.

Sri K.Brahmananda Reddy :—In view of other pressing duties to enable some other colleague ot mine to reply the questions, on my behalf, I have requested the Speaker.

Sri G. Siviah :—The same kind of hitch was there in West Bengal. Similar thing had happened in West Bengal, Sir. The Home Minister entrusted the Home Portfolio to some other Minister as additional charge. Here also, our Chief Minister entrusted the Co-operation portfolio to some other Minister. Without the Governor's permission, can he do that? Your ruling must be given on a matter like this

Dr. T. V. S. Chalapathi Rao :—Before you proceed to give a ruling, there is one point for clarification. ఇప్పుడు చీఫ్‌మినిస్టర్ గారు చెప్పిన దానినిబట్టి, పైల్స్ డిస్పోజల్‌కు వారికి వెడుతున్నాయి అన్నమాట; ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి మాత్రం ఇంకొకరికి ఆథరైజేషన్ యిస్తున్నారన్నమాట అటువంటప్పుడు, ఆ పోర్టుఫోలియోకు సంబంధించిన పైల్స్ అన్నీ వారివద్దనే పెట్టుకుంటున్నప్పుడు, యీ మంత్రిగారు ప్రశ్నలకు ఏ విధంగా సమాధానాలు ఇవ్వగలరు ? పైల్సు చూడనిదే వారు ఏ విధంగా పరిస్థితిని అర్థం చేసుకొని చెప్పగలరు ? అంటే, పైల్స్ చూడకుండానే, వారు చెబుతున్నారని అర్థం చేసుకోవాలా ? How can he do justice? Is it fair to the Minister who is asked to simply answer the questions without having any opportunity to go through the files? So, let a decision be made and then on that basis, you may kindly give your ruling.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—ఎసైన్‌మెంట్ ఆఫ్ పోర్టుఫోలియోస్‌లో ఏ మినిస్టర్ ఏ పోర్టుఫోలియో హోల్డ్ చేస్తున్నారో తెలియడంలేదు. మాకు ఆ సమాచారం ఇవ్వలేదు. అంతేగాక, సెక్రెటేరియెట్‌కుపోతే, ఏ మంత్రి ఎక్కడున్నాడో మంత్రులకే తెలియదు. అందువలన, ఏ మంత్రులు ఏ మూలవుంటున్నారో మాకు తెలియజేయడం అవసరం. ఈ పరిస్థితి చాలా దారుణంగా వున్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మంత్రులంతా సెక్రెటేరియట్‌లో వున్నారు.

శ్రీ వై. వెంకటరావు :—ఏ మూలలో వున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మీరుపోయి కనుక్కోవాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు రెండు మూడు సమస్యలు వచ్చాయి. కొన్ని సబ్జక్ట్సు యితర మంత్రులకు యిచ్చారని తమకు తెలియపరచారని అన్నారు. వారు ఆ సబ్జక్ట్సుకు తమ అటెన్షన్ బెస్టో చేయలేకుండా వున్నారు. కనుక ఆ వివరాలు వారికే తెలిసివుంటాయి కనుక వారే చెబితే న్యాయం జరుగుతుందనే అభిప్రాయంతో చేశామన్నారు.

మిస్టర్ స్పీకర్ :—వారు అట్లా చెప్పలేదు. వారు ఏమి చెప్పారంటే...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు మళ్లా ముఖ్యమంత్రి గారు ఆ పోర్టుఫోలియోస్ వారికి యివ్వడం లేదు, నేనే చూస్తున్నామ అన్నారు. కాగితాల డిస్పోజల్ ముఖ్యమంత్రి గారు చేసి, అసెంబ్లీలో మాకు జవాబులు యితర మంత్రులు చెబుతారా ? ఒక మంత్రిగారి పోర్టు ఫోలియోకు సంబంధించి యింకొక మంత్రిగారు జవాబు చెప్పాలంటే అది అట్లా సాధ్యం అవుతుంది ? ఏమి జవాబులు చెబుతున్నారా, రామస్వామిగారు కో-అపరేషనుమీద జవాబులు చెబుతున్నారు. వారు ఆ కాగితాలను చూస్తూన్నారా ? లేకపోతే జవాబు చెప్పడానికి ఎట్లా వీలవుతుంది ?

[ Sri B. Niranjana Raorose in his seat ]

**Mr.** Speaker: -Will you please clear my doubts ? I too have got some doubts. I don't know through whom I can get my doubts cleared.

Sri G. Sivaiah :—You are above the doubts.

Mr Speaker:—No. No. So far as the Cabinet is concerned, there is several and joint responsibility.

Sri G. Sivaiah :—As far as decisions are concerned.

Mr. Speaker:—So far as conventions are concerned, there are certain cases according to the convenience the Speaker as myself, even my predecessors also, in certain circumstances, has been permitting ministers other than the minister who is holding the portfclio, not only to answer questions on his behalf in the House but also to move several demands or Bills, whatever it may be. This practice has been in vogue not only our legislature but in other Legislatures also. Now the question here is whether any Minister can answer on qehalf of any other Minister or move the bill ? Whatever it may be ?

he must be in a position to do full justice to the House. As Mr. Chalapathi Rao has pointed out, the Governor allocates the portfolios on the advice of the Chief Minister and they are published in the Gazette. So far as the work is concerned, the Minister will be carrying on. Another point is raised. When the Minister concerned has access to the file, whether he can do justice even in the matter of answering of questions. So far as the particular matter is concerned, the entire file will be sent to him naturally and the concerned Minister is expected to study the whole file on the entire subject matter and furnish full information to the House. That is exactly why, the Chief Minister has requested the other Ministers. Possibly because of the pressure of work or other engagements, whatever it may be, he made a request to me. I have agreed. If the House thinks that what I have done is not correct, then it is for me to revise.

శ్రీ బి. నిరంజనరావు :—ముఖ్య మంత్రి గారు చేసిన యీ ఫామిలీ అరేంజిమెంటువల్ల ముఖ్య మంత్రిగారు ద్రౌపది పాత్ర, సమాధానాలు చెప్పే మంత్రులు పాండవులపాత్ర వహిస్తున్నారనుకోవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ :—పాండవులవలె వుంటేనే యింత కష్టంగా వుంది, లేక పోతే ఎట్లా వుండేదో. No family planning or family arrangement.

Sri C. V. K. Rao :—You made an observation Sir.

Mr. Speaker :—It is not done with any other object. It is done with the object of doing full justice to the House. This is the letter which I received on the 7th from the Chief Minister.

" Dear Sri Subbareddi Garu,

I request you to permit some of my colleagues to answer the questions relating to subjects under my control. You were kind enough to agree ".

(Orally he represented to me about it and I agreed). " I have issued necessary instructions to the department concerned. For the information of the house, the following Ministers will answers the questions and Call attention notices and other matters on the subjects noted against their names.

| | | |
|---|---|---|
| 1. | Sri K. Vijayabhaskara Reddi, Minister for Finance. | Excise and Prohibition |
| 2. | Sri J. Vengala Rao, Minister for Home. | Law and Order |
| 3. | Sri Thota Ramaswamy, Minister for Panchayati Raj. | Co-operation |
| 4. | Sri S. Siddha Reddi, Minister for Irrigation. | Tribal Welfare |
| 5. | Sri P. V. Narasimha Rao, Minister for Education. | Law Courts, Prisons and Legislature. |

All matters relating to General Administration, Services, Major Industries will be answered by me.

With regards,

Yours sincerely,

( K. BRAHMANANDA REDDI ) "

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక ప్రణాళిక వేశారు. వారికి సంబంధించిన పోర్టుఫోలియోస్-జనరల్ అడ్మినిస్ట్రేషను, లా అండ్ ఆర్డరూ వుచ్చుకొని మిగతావి మిగతా మంత్రులకు పంపకం చేశారు. ఇది శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా తమ అనుమతితో ఇచ్చారు, వాస్తవమే. ఈ పద్ధతి ప్రవేశపెట్టుతూనే, భారంగా వుండటంవల్ల ఇది చేయవలసివచ్చిందని చెబుతున్నారు. వారు చెప్పినదానిని బట్టి వారినుంచి ఫైల్సు ఫ్లై అవుతున్నాయి. దానికి కారణం వ్యవధి లేక, విధిలేక అన్నమాట. ఈ పరిస్థితి మొత్తం శాఖలకు న్యాయం చేయలేకనేదానికి తార్కాణం కాదా ? ప్రజల సమస్యలపైన ఆకళింపు కలిగించడానికి, డిపార్టుమెంటు పాలసీ తెలుసుకోడానికి ఇది యిబ్బంది అవుతుంది. కాబట్టి యీ లోపాన్ని సంస్కరించడానికి ముఖ్యమంత్రిగారు బాధ్యత వహించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The Chief Minister stated files are flying from him, none to remain. He meant no file is allowed to remain for more than a day. That means on the same day when the files come he sits and disposes of all. It does not mean with closed eyes that he passes an order. Take the spirit in which he meant.

Sri K Brahmananda Reddy :—You are absolutely correct.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్షా, ఇప్పుడు తమరు ముఖ్యమంత్రిగారు వ్రాసిన ఉత్తరం చదివి వినిపించారు. ఈ విషయంలో తమరు తీసుకున్న నిర్ణయాన్ని గురించి మేము అడిగే సమస్యలేదు కాని, ముఖ్యమంత్రిగారు ఒక కొత్త సాంప్రదాయాన్ని సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

Mr. Speaker :—It is not a new practice at all. It is the practice in vogue everywhere.

శ్రీ టి. పురుషోత్తమరావు :—సభలో మంత్రిగారు లేనప్పుడు వారి ప్రశ్నలకు వేరే మంత్రిగారు జవాబులివ్వడం సాంప్రదాయంగా వస్తున్నది. కాని ఆ మంత్రిగారు సభలోనే కూర్చున్నప్పుడు వారికి సంబంధించిన శాఖకు సంబంధించి ఇంకొక మంత్రిగారు సమాధానం చెప్పడం కొత్త సాంప్రదాయమని చెప్పకతప్పదు. ఈ మూడు నాలుగు సంవత్సరాలనుంచి ఇది మనం చూడలేదు. ఇప్పుడు తమరు వేరే శాసనసభలలోకూడా ఇటువంటిది వుందని సెలవిస్తే దానినికూడా మేము ఒప్పుకుంటాము.

Mr. Speaker :—That can be easily avoided, When the other minister gets up, the Chief Minister should go out?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారిని అట్లా చేయమనండి. పార్లమెంటరి సాంప్రదాయాన్ని గౌరవించినట్లూ ఉంటుంది, మాకు తాటిస్పాత్తునూ వుంటుంది.

Mr. Speaker :—Let us take the spirit behind it.

శ్రీ కె. గోవిందరావు(అనకాపల్లి) :—ముఖ్యమంత్రిగారు చెప్పినదాని ప్రకారం వారికి పనిఎక్కువ కావడంవల్ల యీప్రశ్నలు వర్గాలకు సంబంధించి యితరమంత్రులు చెప్పడానికి వారు తమనుంచి పర్మిషను తీసుకున్నారు. ఇటువంటిది-ప్రసిడెంటు-యింతవరకు ఏ రాష్ట్ర శాసనసభలోగాని, కేంద్రంలోగాని

ఉన్నట్లుగా వినలేదు. నిజంగా కార్యభారం ఎక్కువ అయినప్పుడు పూర్తిగా ఆ పోర్టుఫోలియోస్ యితరులకు యిచ్చి జస్టిస్ చేయడం సరైనటువంటిది. లేక పోతే కొత్తగా మంత్రులను వేసుకోవడం వారికి సంబంధించిన విషయం. కాని ఒక్కొక్క పోర్టుఫోలియోను యిట్లా సగం సగం చూడటం అనేది.... .......

మిస్టర్ స్పీకర్ :—అందులో వుండే డిఫికల్టీస్ యిప్పుడు మీకు ఎట్లా తెలుస్తాయి ?

శ్రీ కె. గోవిందరావు :—ఏమైనప్పటికి యిది రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన వ్యవహారం కాని కేవలం కాబినెటుకు సంబంధించిన వ్యవహారం కాదు. ఒక వేళ వారికి యిబ్బంది వున్నప్పుడు తాత్కాలికంగా ఆ పోర్టుఫోలియోలను యితర మంత్రులకు యివ్వవచ్చు. అట్లా చేయకపోతే పరిపాలనాదక్షతకే నష్టం వస్తుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker : - That is not possible under the rules. Temporary allocation of portfolios to other Ministers is not possible unless it is notified in the Gazette and the Governor..

Sri K. Govinda Rao :—It can be done.

Mr. Speaker :—That can be done.

శ్రీ ప్రగడ కోటయ్య : —అధ్యక్షా, ఇదివరకు మనకు వున్న సాంప్రదాయానికి, యీనాడు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సాంప్రదాయానికి ఏమీ సంబంధం లేదు. అప్పుడప్పుడు కాజువల్‌గా వారికి అవకాశం లేనప్పుడు, వారు బయటకు వెళ్లినప్పుడు కాని, కౌన్సిలుకు వెళ్లిన సందర్భాలలోగాని వారికి బదులు మరొక మంత్రి సమాధానాలు చెప్పడం జరుగుతూ వుంటుంది. కాని యిప్పుడు దాదాపు యీ బడ్జటు సెషను సందర్భంలో మొత్తం కాలానికి వారు సభలో వున్నా లేకపోయినా కూడా యితరమంత్రులు సమాధానాలు చెబుతారని చెప్పడం దాదాపు పోర్టుపోలియోను కొంతభాగం విడదీయడం కాదాఅని అడుగుతున్నాను. టెక్నికల్‌గా కొంతభాగాన్ని విడదీయడానికి ముఖ్యమంత్రిగారు గవర్నరుగారికి సిఫార్సు చేయడానికి సావకాశం ఉన్నదికాని; యీ విధంగా చేయడానికి సావకాశం ఉన్నదా? దీనిని స్పీకరుగారు అంగీకరించడానికి సావకాశం వున్నదా? ఇదిదాదాపు పోర్టుఫోలియోను విడదీయడమేఅవుతుంది. కాబట్టి దీని మీద తమరు తప్పనిసరిగా రూలింగు చెప్పాలి. This is more or less a division of the portfolios because this is not a convention being followed in the House here or elsewhere.

Mr. Speaker:—I have heard completely. At the very outset I stated the circumstances under which I granted permission to the Chief Minister explaining the whole thing in detail. I don' think there is any further necessity to explain all these things.

శ్రీ జి. శివయ్య :—తిరుచానూరులో ప్రొవిజను స్టోరు ఉంది కాని ఫెర్ ప్రైస్‌షాప్ లేదు. ఎందుకు పెట్టలేదు? దేవస్థానం మహంతు భవనానికి ఎదురుగా స్టోర్సు భవనం కట్టాలనే ప్రపోజలు ఉందని అన్నారు. ఆ ప్రాపర్టీ

ఎవరిది? దేవస్థానం వారిది అనుకోండి. అక్కడ కట్టడానికి పర్మిషను ఇచ్చారా?

శ్రీ టి. రామస్వామి :—దేవస్థానం వారు స్టోర్సు కట్టుకోడానికి 99 సంవత్సరాల లీజు ఇచ్చారు. దానిపై సివిల్ లిటిగేషను వచ్చింది. అందుచేత ఆగింది. లిటిగేషను ఐపోయిన తరువాత స్వాధీనం చేసుకుని కడతారు.

Sri G. Thimm Reddy :—On a point of information, Sir. ప్రశ్నలకు గంట వ్యవధి ఉంటుంది. వాటిలో వేటికైనా జనరల్ డిస్కషన్ వంటివి అవసర మైతే తమరు వేరే ఎలా చేస్తే బాగుంటుంది. లేకపోతే ప్రశ్నలకు ముఖ్యమైన సప్లిమెంటరీలు వేయడానికి టైం ఉండడం లేదు. కొన్ని ప్రశ్నలకు జవాబులు లేకుండా పోతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—పాయింట్ అఫ్ ఆర్డరు అనేది ఫలానా టైంలో రైజ్ యాలి. ఫలానా టైమ్‌లో రైజ్ చేయకూడదని లేదు. రూల్సు విరుద్ధంగా జరిగితే ఎప్పుడయినా రైజ్ చేయవచ్చును. అందువల్ల ఇటువంటివి జరుగుతుం టాయి. సాధ్యమైనంతవరకు గంట లోపల పూర్తి చేయటానికి ప్రయత్నం జరుగు తోంది.

శ్రీ జి. శివయ్య :— ప్రాపర్టీ లిటిగేషనులో ఉందని అంటున్నారు. పరిస్థితులనుబట్టి వంద సంవత్సరాలైనా లిటిగేషను పూర్తి అయేట్లు లేదు. మరొక ఆల్టర్నేటు స్థలం ఐనా చూస్తారా?

శ్రీ టి. రామస్వామి :—ఇంకా ఆలస్యమైతే తప్పకుండా పరిశీలించి మరొక స్థలం చూస్తాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కో ఆపరేటివ్ సొసైటీల ఆడిట్ మూడు నాలుగు సంవత్సరాలైనా పంపించడం లేదు.

శ్రీ టి. రామస్వామి :—అది పొరపాటు. 1963-67, 1967-68 సంవత్సరాలకు ఐపోయింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—1968-69 విషయం—

శ్రీ టి. రామస్వామి :—ఇప్పుడు అవుతోంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మూడు సంవత్సరాలవరకు కావడం లేదు. కాపీలు ఇవ్వడం లేదు. అది చేస్తారా?

శ్రీ టి. రామస్వామి :—మా దృష్టికి ఇటువంటివి రాలేదు. ఈ సంవత్సరం ఆడిట్ మరుసటి సంవత్సరం జరుగుతుంది.

శ్రీ ప్రగడ కోటయ్య :—డిఫినిట్‌గా ఆడిటు సర్టిఫికేటు వచ్చి ఉండాలి. తమ వద్ద ఇన్‌ఫర్మేషను లేదేమో.

శ్రీ టి. రామస్వామి :—1968-69 ఆడిటు ఈ సంవత్సరం కంప్లీటు చేస్తారు.

## ENCROACHMENTS IN TIMAYAPALEM VILLAGE

226—

*263 (1832) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that Nizamabad and Guntur district ryots have encroached upon recently the S. Nos. 75, 76, 78/1 of Timayapalem village (Pulipadu) Darsi taluk, Nellore district without permission from the Tahsildar;

(b) how much area they have occupied and ploughed ;

(c) what are their names ;

(d) whether the village officer and Revenue Inspector, Darsi did not visit the area all these months ; and

(e) what is the action taken by the Government to evict them ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :—(a) Ryots who have come over from Nizamabad district and settled at Darsi have encroached upon the Government land.

(b) Ac. 35-00.

(c) The following persons have encroached upon the Government land :

1. Dasari Nageswara Rao
2. Nimmagadda Sivarama Krishnaiah
3. Mannekanti Venkata Rao
4. Dasari Satyam
5. Dasari Peraiah
6. Dasari Venkataratnam
7. Yelamachili Bharathamma
8. Sudri Raghavaiah
9. Vemulapalli Lakshminarayanadas
10. Sureddi Nagendramma
11. Madam Ramkotaiah
12. Ravi Ramamohana Rao
13. Yalamanchili Sambasiva Rao

(d) The village officer and the Revenue Inspector inspected the land and booked the encroachments.

(e) The Tahsildar, Darsi addressed the Tahsildar, Nizamabad to ascertain whether the persons are really landless poor. On receipt of the reply necessary action will be taken by the Government.

శ్రీ ఆర్. మహానంద :— నిజామాబాదునుంచి వచ్చిన వారు 35 ఎకరాలు ఆక్రమించిన విషయం చెప్పారు. అదైనా ఇచ్చిన సర్వే నెంబరు కరెక్టు కాదు. వాటిలో ఎ. 532-79 సెంట్లు గుంటూరు జిల్లానుంచి వచ్చినవారు ఆక్యుపై చేసారు. దాని విషయం చెప్పలేదు. ఇతర జిల్లాలనుంచి ఎవరో వచ్చి ఇష్టం

వచ్చినట్లు పర్మిషను లేకుండా ఆక్యుపై చేస్తుంటే ఊరుకుని హరిజనులను తన్ని పంపించారు. పెద్ద రైతులు ట్రాక్టర్లతో వచ్చిన మహానుభావులు ఆక్రమించుకుంటున్నారు. దీనికి కారణమైన అధికారులపై చర్య తీసుకుంటారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నాకు ఇటువంటి భోగట్టా లేదు. In S.No. 78' an extent of Ac. 169.95 cents is under the cultivation of some landless Harijans, Yanadies and others. అందువల్ల వారొక్కరే కాదు. స్థానికంగా ఉండేవారుకూడా సాగుచేస్తున్నారు. మొత్తం ఇంకా సాగుకు రానట్లు తెలుస్తున్నది. శివాయి జమా కట్టివేసను అంటే పర్మిషను తీసుకుని సాగు చేయడం ఉండదు. పర్మిషను తీసుకున్న తరువాత లెక్కలలో చూపిస్తుంటారు.

శ్రీ ఆర్. మహానంద :—సర్వే నెంబరు 75 లో 145 ఎకరాలున్నది. స. నెం. 76 లో 14 ఎకరాలు, స. నెం. 78 లో 370 ఎకరాలున్నది. వారు కాంట్రడిక్టరీగా చెబుతున్నారు. ఇప్పుడు పర్మిషను లేకుండా చేసుకుంటారని చెబుతున్నారు. మొన్న గుడిసెలు పీకివేసామని చెప్పారు. అధికారులు లాలూచీ ఐనందువల్ల ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా చేస్తున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఉండే పరిస్థితి మనవిచేస్తాను. Out of Ac. 706-60 cents covered by S. No. 78, an extent of Ac. 169-95 cents is under Sivajamma cultivation of some landless Harijans, Yanadies and others with the Hospicans cholam etc. Out of these, an extent of 35 acres was cultivated by the following persons — landless persons. As is being seen out of 760 acres only 200 acres is under cultivation. Still there about 500 acres available for cultivation.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—ఒక జిల్లాలోని పేదవారు మరొక జిల్లాలోని భూమికై అప్లయి చేసుకోడానికి ఏమైనా రిస్ట్రిక్షను ఉందా? ఏ జిల్లాలో వారు ఆ జిల్లాలోనే అప్లయి చేయాలని ఎక్కడైనా ఉందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అటువంటిదేమీ లేదు.

Mr. Speaker :—Answers to the other questions except for L.A. Qs. 229 and 235 will be placed on the Table of the House.

WATANDARS' STRIKE IN TELANGANA DISTRICTS

229—

*871 (1727-Y) Q.—Sarvasri B. Ratnasabhapathi (Rajampeta), T. C. Rajan (Palamaner), D. Venkatesam (Kuppam), Y. Venkata Rao and P. Narasinga Rao :- Will the hon. Minister for Revenue be pleased to state :

(a) is the Government aware of the news item published in 'Deccan Chronicle' dated 13-8-1969 under the heading "Watandars' strike" which states that the "Watandars" Association has called off the strike, while in the same news item it has been contradicted stating that "The Watandars' Federation" would continue its strike in Telangana Districts ;

(b) if so, in how many districts and taluks the Watandars' Association has the following with it and to how many districts and taluks does the "Watandars' Sethsendhies and Neeradies' Federation has the following ;

(c) are both the organisations of the watandars namely :

(i) the Telangana Gram Watandars' Association, and

(ii) Telangana Watandars Sethsendies and Neeradies Federation are duly registered and recognised bodies;

(d) if not, what is the creterion for recognition of such institutions by the Government ; and

(e) is it also a fact that the Government has issued a Memorandum No. 1569-H/69-6, dated 23-6-1969 declaring that no cognizance need be taken of the representations received from the Telangana Watandars' Sethsendhies and Neeradies Federation as it has not been accorded recognition by the Government ?

Sri P. Thimma Reddy :—(a) Yes, Sir.

(b) The particulars are not available with Government.

(c) The Telangana Gram Watandars Association has been recognised. The Federation has not been recognised.

(d) The criterion is that multiplication of Associations is not desirable for sound Administration. Two associations are not necessary to serve the same interest.

(e) Yes, Sir.

శ్రీ పి. నరసింగరావు :—అధ్యక్షా. బి. కి సమాధానం చెబుతూ పర్టిక్యులర్సు లేవని చెప్పారు. ఏ అసోసియేషనుకి స్ట్రెంగ్త్ ఉన్నదో దానిని రికగ్నయిజు చేయాలి. దాని గురించి చెప్పకపోతే ప్రశ్న ఉద్దేశ్యమే నెరవేర లేదు. రెండవది. రెండు సంఘాలవారిని పిలిచి ఒకటి చేయడానికి ఏమి ఎఫర్ట్సు చేశారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి : —వారి ప్రశ్నలో బి. భాగం యిలా ఉంది: "(b) if so, in how many districts and taluks the Watandars' Association has the following with it and in how many districts and taluks does 'Watandars'. Sethsendhies and Neeradies' Fedaration has the following." అది వారు చెబితేనే గాని ఎవరు ఏ సంఘంలో ఉన్నారో తెలియడం కష్టం.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, ఈ వతనుదారుల సంఘానికి దాదాపు 7 జిల్లాలలో ప్రతి తాలూకాలోను సంఘాలున్నాయి. వారు ప్రభుత్వానికి రిప్రజెంటేషను యిస్తున్నారు. ప్రభుత్వం దగ్గరనుంచి సమాధానాలు వస్తున్నాయి. కాని వాటిని సప్రెస్ చేయడానికి పేరలల్ ఆర్గనైజేషన్స ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నమాట నిజమేనా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి : — ప్రభుత్వం ప్రోత్సహించలేదు. ఇంక ఎవరైనా ప్రోత్సహించారేమో తెలియదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అసోసియేషను ఫెడరేషను రెండు ఉన్నాయి. వాటి మధ్య వైరుధ్యాలలో ప్రభుత్వ సానుభూతి ఎటువైపు ఉన్నదనేది అట్లా ఉంచి, ఈ రోజు విలేజి రివిన్యూ అడ్మినిస్ట్రేషను సిస్టం చాలా పురాతనమైనది కాబట్టి దానిని సంస్కరించవలసిన అవసరం ఉంది కనుక ఆలోచిస్తారా? వతనుదారులు స్ట్రయికులో ఉన్నారు. వసూళ్లు ఆగిపోయాయి. లెక్కలు వేయవలసి ఉంది. ఈ సంవత్సరం కిస్తు వసూలు చేయవలసి ఉంది. రైతులు యిబ్బంది పడుతున్నారు. స్ట్రయికు మానుకుని ఉద్యోగంలో తిరిగి జాయిను అయినవారికి యిబ్బంది లేకుండా జీతాలు యిచ్చు కార్యక్రమం నడిపించే నిర్ణయం చేస్తారా?

శ్రీ పి తిమ్మారెడ్డి :—అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు విలేజి అడ్మినిస్ట్రేషనుకు సంబంధించి చాలా చిక్కులున్నాయి. వాటిని సవరించవలసిన అవసరం చాలా ఉందని మనవి చేస్తున్నాను. ఉద్యోగంలో చేరిన వారికి సంబంధించి from time to time the Government had been giving consideration not only to the Association, but to the Federation also. మరి యింక ఏదో మనస్సులో పెట్టుకుని సాగదీస్తా ఉంటే ప్రభుత్వం సాగదీసిన వారికి యింకా దిగడం అంటే ఉన్న యిబ్బంది గౌరవ సభ్యులకు తెలుసును. వారు నాకు చెబుతూ ఉంటారు ఏమి చేయవలసి ఉంటుందో. He is one of my very good advisors.

Sri V. B. Raju :—Will the Minister kindly say whether the Government had at any time called both the Associations and tried to resolve the conflict and also the defficulties?

Mr. Speaker :– That is more important; the matter has got to be settled.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—గౌరవసభ్యులే దానికి జవాబుకూడా చెప్పి ఉండవచ్చు. వారికి చరిత్ర బాగా తెలుసును.

Sri V. B. Raju :—I would seek the protection of the Speaker. Sir, I have been bearing it very patiently and I had also expressed my resentment yesterday also; this sort of personal accusation, directly or indirectly, should stop. In the interests of the public outside, it will be advisable that the questions are answered objectively. It is not for me or for the hon. Minister to settle accounts here.

Mr. Speaker :—It is not necessary for the Minister to refer to the fact that the Member asking the question was a Minister at one time and thereby a sort of insinuation that he himself is responsible. This is certainly not proper. Please avoid it, in the interests of proper conduct of proceedings of the House. After all, now he is one of the Members and he is asking the question as a Member.

Sri P. Thimma Reddy :—It is not my intention to put the hon. Member to any inconvenience.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇదివరకు ఈ శాఖను నిర్వహించిన మంత్రిగారు, బోర్డు మెంబరు, గ్రామోద్యోగుల ప్రతినిధులతో మాట్లాడినారు. వారు సలహాలు తీసుకున్నారు. పరిష్కారానికి ప్రయత్నం చేసినారు. అయితే వతన్‌దారుల అసో

అసోసియేషను వారు చాలాభాగా కలిసి వస్తున్నారు. పరిష్కారం చేయాలనే ఆసక్తత వ్యక్తపరిచినారు. ఫెడరేషనుకు సంబంధించి కొంచెం చిక్కులు ఉన్నాయి, లేటెస్టుగా పనవి చేస్తున్నాను. చాలమంది ఉద్యోగాలలో చేరినారు.

Sri V. B. Raju :—Will the Government be pleased to again call for them and whether actually a settlement could be arrived at ?

Sri P. Thimma Reddy :—It is not the desire of the Government to keep these matters pending. We have tried our best and we have no difficulty in trying further. We are taking such steps as would be necessary to see that these associations function.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా, వతన్‌దారులు లేకుండా కలెక్షను కాదని మనకు బాగా తెలుసును. కావడం లేదని తెలుసును. అటువంటప్పుడు వారి డిమాండ్సు ఏమిటి ? ఎన్ని సంవత్సరాల నుంచి యిది పోతూ ఉంటుంది ? వారు స్ట్రయికులో ఉన్నారు. అమికబుల్‌గా సెటిల్మెంటు చేయడానికి ఏమి ప్రయత్నం చేశారు ? వారు ఏమి అడిగినారు ? గవర్నమెంటు ఏమి ఒప్పుకోవడం లేదో వివరాలు చెబుతారా ?

మిస్టర్ స్పీకర్ :—అదే చెప్పారు కదా. రాజుగారు అడిగిన ప్రశ్నకు చెబుతూ చెప్పారు. ఇప్పటికి కూడా ప్రయత్నం చేస్తూనే ఉన్నారని. The Minister has said that the Government is anxious to settle it as early as post sible.

Sri P. Thimma Reddy :—It has been answered Sir.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, మంత్రిగారు శలవిస్తూ రెండవ అసోసియేషన్‌ను రికగ్నయిజ్ చేయలేదని అన్నారు. ఆర్టికల్ 191 సి క్రింద అసోసియేషను పెట్టడానికి అధికారం ఉంది. ఇటీవల రిట్ 500/69 లో ఎ. పి. హైకోర్టు జడ్జిమెంటు యిచ్చింది. ఇలాంటి డిస్క్రిమినేషను చేయకూడదని చెప్పారు. ప్రభుత్వం గమనించి రెండవ అసోసియేషనును రికగ్నయిజు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది డిపార్టుమెంటును చూడమని చెబుతాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—అధ్యక్షా, గ్రామాధికారుల సమస్య దీర్ఘకాలం నుంచి ఉంది. చాలవరకు ప్రభుత్వం చేశారు. సంతోషమే. కాని వారి జీతాలు పెంచడం ముఖ్యమైన విషయం. జీతాలు పెంచడం ఒకటి. తాలూకాకు 30 మైళ్ళ దూరంలో ఉన్న మునసబు కరణాలకు ఉపయోగపడడానికి వీలుగా కనీసం ఒక ర్యాలీ సైకిలును యిప్పించడానికి ప్రభుత్వం గట్టి చర్య తీసుకుంటారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ సలహా పరిశీలన చేస్తాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మంత్రిగారు శలవిచ్చినట్లు వతన్‌దారీ సిస్టం వెనకటి ఫ్యూడల్ విధానానికి చెందినది. దానిని మార్చడానికి ఆలోచిస్తామన్నారు. అది ఎప్పుడు ప్రాక్టికల్ అవుతుందో చెప్పలేము. ఉద్యోగంలో చేరినట్లు రిపోర్టులు వస్తున్నాయన్నారు. మొన్న జి. ఓ. యిస్యూచేసినారు. చేరిన వారిని డ్యూటీలో ఉన్నట్లు పరిగణిస్తామన్నారు. కాని జీతాలు యిస్తారో యివ్వరో అందులో లేదు. కొంచెం క్లారిఫై చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—దానికి ఒక తేదీ పెట్టి, ఆగస్టు 1, లేక సెప్టెంబరులో ఒకటి పెట్టి ఆ తేదీ లోపల అంతకుముందు స్ట్రయికు, స్ట్రయికులో ఉండి అప్పుడు చేరినవారికి జీతాలు యివ్వాలని. తరువాత వచ్చినవారికి ఆ ఆబ్ సెన్సు పీరియడుకు లీవ్ మీద ట్రీట్ చేసి జీతం లేకుండా పనిష్మెంటు లేకుండా చేస్తాం.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—సమస్య జటిలంగా ఉంది. పలానా తేదీ అని పెట్టి డ్యూటీ క్రింద ట్రీట్ చేస్తాము. కాని జీతం యివ్వము. లీవు క్రింద చూస్తామంటే అసోసియేషను వారికి జీతం యిచ్చి ఫెడరేషను వారికి జీతాలు యివ్వరు అనే అర్థం వస్తుంది. దానిని క్లారిఫై చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చిన్న కరెక్షను. ఫెడరేషను వారికి ఆగస్టువరకు జీతాలు యివ్వబడుతాయి. వారు చెప్పేది ఆ తరువాత పీరియడ్‌కి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఫెడరేషనువారు ఆగస్టువరకు చేరలేదు. వారు ఇప్పటివరకు స్ట్రయిక్‌లో వున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇప్పుడు చేరినప్పటికి ఆగస్టువరకు జీతాలు యివ్వ బడుతాయి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఫిబ్రవరివరకు 8 మాసాలైనది. ఈ 8 మాసాలు on duty అన్న తరువాత జీతాలు యివ్వడములో అభ్యంతరము ఏమిటి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—సభ్యులు చెప్పేది పార్టు ఆఫ్ ది ఆర్డరు, ఫుల్ ఆర్డరు చూస్తే మిగతా విషయాలు దానిలోనే వున్నవి.

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్షా, సేత్ సింధీలు, సీరడీలు, పటేలు పట్వారీలు జీతాలు పెంచాలని చాల కాలముగా ఆందోళన చేస్తున్నారు. అవి పెంచే ఆలోచన ఏమైనా వున్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది కొంచెము చిక్కు సమస్య. చాల గ్రామాలలో వసూలు చేసే పన్నుల గ్రామోద్యోగుల జీతాలకు చాలని గ్రామాలు వున్నవి. ఆ గ్రామాలలో ఉద్యోగాలు లేకపోయినా పన్నులు లేకుండా వున్నట్లయితే ప్రజలకు చాల సంతోషముగా వుంటుందని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు. 1923 నుంచి 1927 వరకు మద్రాసు రాష్ట్రములో గ్రామాలు వయబుల్ యూనిట్స్‌గా వుండాలని గ్రామాలను రీ ఆర్గనైజు చేయడానికి ఏదో ప్రయత్నము చేశారు. మరల ఎందుకో దానిని విత్‌డ్రా చేశారు. సభ్యులు యిచ్చిన సలహాను పరిశీలన చేస్తాము.

## FACILITIES TO MR. FERRER

233—

*51 (1778) Q.—Sarvasri A. Madhava Rao, V. Rama Rao and C. Janga Reddy :—Will the hon. Minister for Home be pleased to state :

(a) the facilities extended by the Government to Mr. Ferrer, a Spanish Missionary working in the State ; and

(b) whether the programme of activities has been approved by the Government ?

The Minister for Home (Sri J. Vengala Rao):- (a) No facilities have been given to Revenue Father Ferrer for his work in the State;

(b) No, Sir.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, ఫెసిలిటీస్ యివ్వలేదని అంటున్నారు. పోయినసారి రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు మీటింగ్‌కి ఫెర్రర్‌గారు అటెండు అయినారు. ప్రభుత్వము పిలిచినదా ? వారే వచ్చి అటెండ్ అయినారా ?

శ్రీ జె. వెంగళరావు :—నా దగ్గర ఆ ఇన్‌ఫర్మేషను లేదు. ప్రభుత్వము ఆహ్వానించలేదు.

Mr. Speaker :—He was one of the spectators. No invitation was extended to him. He was one of the spectators as anybody else.

LICENCES FOR POWERLOOMS

235—

*674 (1728–F) Q.—Sri Ch. Rajeshwara Rao:—Will the hon. Minister for Handlooms and Co-operative Factories be pleased to state :

(a) whether it is a fact that our State Government have not yet permitted issuing licences for the Powerlooms in the private sector ;

(b) if so, what are the reasons therefor ;

(c) how many applications of private parties are pending for issuing of such licences ; and

(d) does the State Government decide to issue the same without delay?

The Minister for Handlooms and Co-operative Factories (Sri A. Bhagavantha Rao):—(a) Yes Sir.

(b) Government have recently permitted the installation of Powerlooms in the Co-operative Sector. The question of installation of powerlooms in the private sector is under active consideration at present.

(c) Does not arise.

(d) After decision is taken for the introduction of powerlooms in the private sector, applications for the issue of licences would be entertained.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ప్రైవేటు సెక్టారులో వాటికి అనుమతి యివ్వకపోవడమువల్ల కేంద్రము నుంచి ఈ సెక్టారులో మనకు వచ్చే సహాయము పొందలేక పోతున్నాము. చేనేత పరిశ్రమకు సంబంధించిన అనేకమంది ఎంటర్‌ప్రెన్యూర్స్ షోలాపూర్, ఇతర ప్రాంతాలకు వెళ్ళి పరిశ్రమలను నెలకొల్పుతున్నారు. పారిశ్రామికముగా మనము వెనుకబడి వుంటున్నాము. గవర్నమెంటు వెంటనే నిర్ణయము తీసుకొని వాటికి అనుమతి యిస్తారా ?

శ్రీ ఎ. భగవంతరావు :— రాజేశ్వరరావుగారు చెప్పినది ప్రభుత్వ దృష్టికి వచ్చినది. నిజమే. పవర్ లూమ్స్ మన స్టేటులో ఇంటర్‌డ్యూస్ చేస్తే హాండ్ లూమ్ సెక్టారులో వున్న వీవర్సుకు అన్ ఎంప్లాయిమెంటు వస్తుందనే వాదన బలముగా రాష్ట్రములో వున్నందువల్ల దానిని మెరిట్స్‌మీద కన్సిడర్ చేయవలసిన అవసరము వచ్చినది.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :- అధ్యక్షా, పవర్లూమ్స్ ఇవ్వక పోవడమువల్ల ఎక్కువ నిరుద్యోగ సమస్య ఏర్పడుతూ వున్నది. మైసూరు స్టేటులో పవర్ లూమ్స్ పెట్టుకొని ఎంతో అభివృద్ధి చెందుతూ వుంటే మనకు వచ్చిన కోటాను మనము పోగొట్టుకొనడము జరుగుతున్నది. కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా జరగడము లేదు. ప్రైవేటు సెక్టారులో యివ్వడానికి మరల కన్సిడర్ చేస్తారా ?

శ్రీ ఎ. భగవంతరావు :— పవరులూమ్స్ ఇంటర్‌డ్యూస్ చేస్తే అన్ ఎంప్లాయిమెంటు ఎక్కువ అవుతుంది అనే వాదన ఒక వైపున వుంది. ఇక్కడ ఇంటర్‌డ్యూస్ చేయకపోవడము, ఇతర రాష్ట్రాలలో వుండడమువల్ల అక్కడ పవరులూమ్స్ వల్ల ప్రొడ్యూస్ అయిన క్లాత్ మన రాష్ట్రములోకి వచ్చి దాని ఇంపాక్టు ఇక్కడ వుంటున్నది అనే వాదన వుంది. ఈ రెండు వాదనలు మనస్సులో పెట్టుకొని ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, చేనేత పరిశ్రమ నానాటికి దిగజారి పోతున్నది. పూర్తిగా ఎంప్లాయిమెంటు లేదు అంటూ వుంటే పెనుభూతములాగ పవరు లూమ్సుని మన రాష్ట్రములో ఇంటర్ డ్యూస్ చేసి చేనేత పరిశ్రమను సర్వ నాశనము చేయడానికి ప్రభుత్వము తలపెట్టినదా ?

శ్రీ ఎ. భగవంతరావు :— కన్సిడరేషనులో వున్నది అన్నాను. ప్రభుత్వము తలపెట్టినది అని కాదు. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు అశోక మెహతా కమిటీని అపాయింటు చేసిన మాట వారికి తెలుసు. పవరు లూమ్సుని ఇంటర్‌డ్యూస్ చేయడము మంచిదని వారు రికమెండ్ చేశారు. మనకు కొంత కోటా ఫిక్స్ చేసి మనకు యిచ్చినమాట నిజమే. ప్రైవేటు సెక్టారులో ఇంటర్‌డ్యూస్ చేయాలని ప్రభుత్వము ఆర్డరు యిస్తే హాండులూమ్ సెక్టారుకు దెబ్బ తగులుతుందేమో అనే ఆలోచనవల్లనే ఇంతకాలము పెండింగ్‌లో వుంచడము జరిగింది. హాండ్‌లూమ్ సెక్టారు మంచిదా, పవరులూమ్ సెక్టారు మంచిదా అనే కన్సిడరేషను ప్రభుత్వ ఆలోచనలో వున్నది. మెరిట్సుని బట్టి డెసిషను తీసుకొంటాము.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, రాష్ట్రములో చాల ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు కాని, బయట వున్న చేనేత పారిశ్రామికులకుగాని పనిలేదు. Fact finding Committee ని ఏర్పాటుచేసి వీరందరికి ఉద్యోగ కల్పనావకాశాలు గురించి జాగ్రత్తగా పరిశీలన చేస్తామని మంత్రిగారు చేసిన ప్రకటన రేడియోలో చాల కాలము క్రిందట వినపడింది. అది ఏ దశలో వున్నది? ఇంతలో అది ఏమైనా ప్రభుత్వము ముందుకు వస్తుందా?

శ్రీ ఎ. భగవంతరావు :— Fact finding Committee ని తొందరలో వేయాలనే ప్రభుత్వము చూస్తున్నది.

### MOLAGOLUKULU RICE OF NELLORE

238—

*691 (1971) Q.—Sri R. Mahananda:— Will the Hon. Minister for Civil Supplies be pleased to state.

(a) whether Molagolukulu rice of Nellore district is classified as Superfine rice;

(b) what is its price as fixed by the State Government and the Union Government this year;

(c) what is the price recommended by the State Government; and

(d) whether there are repeated representations from the Ryots of Nellore district to enhance the rate ?

The Minister for Civil Supplies (Sri A. Sanjiva Reddy):—(a) No. Sir. It is classified as Medium Slender (fine) variety.

(b) The procurement price of Molagolukulu variety has been fixed at Rs. 58 per quintal of paddy and at Rs. 91 per quintal of rice for the 1969-70 crop season.

(c) No specific price has been suggested by the State Government. But on representation by the State Government, the Central Government have agreed to enhance the procurement prices of this variety by Rs. 3 per quintal of paddy and Rs. 4-58 per quintal of rice.

(d) Yes, Sir.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, మొలకొలుకులను మీడియమ్ సార్ట్ క్రింద చేర్చారని అన్నారు. పంజాబులో పండే పంట ఇంతకంటే తక్కువ వెరైటీ అయినప్పటికి దానిని ఫస్టు సార్టు క్రింద చేర్చారు, అది ప్రభుత్వము ఆలోచించి కేంద్రానికి రిప్రజెంటు చేస్తారా?

శ్రీ ఎ. సంజీవరెడ్డి :—కేంద్రానికి వేరే స్పెసిఫికేషన్సు వున్నవి. దానికి అందితే తప్ప సూపర్ సైజ్ చేయరు.

### INDUSTRIAL RELATIONS COMMISSION

235—

*168 Q.—Sri T. S. Murthy (Warangal):—Will the hon. Minister for Labour be pleased to state:

(a) whether it is a fact that the National Labour Commission recommended the establishment of Industrial Relations Commission, at State level; and

(b) if so, the steps taken by our Government to implement the same in the State ?

The Minister for Labour (Sri G. Sanjiva Reddy):—(a) Yes, Sir.

(b) The decision of Government of India on the recommendations of National Commission on Labour are awaited. The State Government are also considering the recommendation.

శ్రీ టి. యస్. మూర్తి :—అధ్యక్షా, దానిని గురించి వారికి డీటెయిల్స్ తెలుసునా? కమ్యూనికేషను గురించి ఎదురు చూస్తున్నారా?

శ్రీ జి. సంజీవరెడ్డి :—కమ్యూనికేషనుకు ఎదురుచూస్తున్నాము. మనము కూడ కమిటీని వేయాలని చూస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇంతవరకు వున్న మెషినరీకి దీనికి తేడా ఏమిటి? అది ఏ విధంగా వుంటుంది? వారు ఏ రికమెండేషన్స్ చెప్పారు? మనము ఏమి చేయాలని ఆలోచన చేస్తున్నారు?

శ్రీ జి. సంజీవరెడ్డి :—ఇప్పుడువున్న ట్రిబ్యునల్‌లో ఒక్కరే జడ్జి వున్నారు. ఇప్పుడు ఏర్పాటు చేసే ట్రిబ్యునల్‌లో ఒక జడ్జి, పరిశ్రమలగురించి అనుభవము వున్నవారిని, ట్రేడ్ యూనియన్‌లో అనుభవము వున్నవారిని కలిపి బెంచి మాదిరి వేయాలని నేషనల్ లేబరు కమీషనువారు చేప్పారు. తగాదా పరిష్కారము కాకుంటే కన్సిలియేషను ఇవ్వాలని నేషనల్ లేబర్ కమీషనువారు చెప్పారు.

Sri T. G. Thimmayya Setti (Adoni) :—The question of village officers speaks of the character of the village officers. Will the hon· Minister reply for that? I am referring to Qn. No. 229

Mr. Speaker: :—At this rate, I do not think we will be able to finish the questions within one hour. Unless the Members cooperate with me, how can I complete all the questions in the list.

There are two short notice questions. The first one is in the name of Sri M. B. Parankusam. The Member is not present in the House and the Minister will read the answer. No Supplementaries will be allowed. For The second question also (240-B), the Member is not present and the Minister will read the answer.

EMBEZZLEMENT BY VILLAGE OFFICERS

227—

*286 (1866) Q·—Sri B. Niranjana Rao :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) how mony cases of embezzlement of village officers have been detected during financial year 1967-68 & 1968-69 in the State; and

(b) what is the total amount involved in the same ?

Sri P. Thimma Reddy:—(a)

| year | No. of cases. |
|---|---|
| 1967-68 | 185 |
| 1968-69 | 144 |

(b) Rs. 4,36,77.19

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్షా, గ్రామాధికారులు చేసే అవకతవకలు ప్రభుత్వోద్యోగుల దృష్టికి రాగానే 3 మాసాలో, లేక కనీసము 6 మాసాలో పైము పెట్టి, దానిలోపల చర్య తీసుకొనకపోతే కేసులు ఎక్కువ అయిపోతున్నవి. భయము లేకుండా పోతున్నది. ఇప్పుడున్న రూల్సులో అటువంటిదేమీ లేదు. అలాంటి దేమైనా ఏర్పాటు చేసే దానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ పి తిమ్మారెడ్డి :—నిజమే. చాల కేర్‌లెస్‌గా వుంది. 3 సంవత్సరాలో, 4 సంవత్సరాలో విచారణ లేకుండా సస్పెన్షన్‌లో పెట్టడము కేసులన్నీ నడవడము జరుగుతున్నది. I promise that I will take all the necessary steps.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### JUNIOR COLLEGE AT PALAKONDA.

240—A

*1442 Z-Q:—Sri M. B· Parankusam (Uunukur) :—Will the hon. Minister for Education be pleased to state:

(a) the date on which the Junior College at Palakonda in Srikakulam District was started;

(b) the reason for not appointing the principal and the lecturers so far ; and

(c) whether steps will be taken to appoint the Principal and the Lecturers immediately without any delay so that the students may not lose their precious time?

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :—

(a) 15-12-1969.

(b) and (c) The appointment of Principal was made· The Junior Lecturers are being appointed.

### STUDENTS OF JUNIOR COLLEGES WHO APPEARED FOR X CLASS EXAMINATION

* 220-B. 1444-E. Sri K· Muniswamy (Satyavedu) :—Will the hon· Minister for Education be pleased to state :

(a) the number of Andhra Students from Telangana that appeared for 10th Class Public Examination who are studying in Junior Colleges after passing entrance examination in Guntur Centre in the month of October, 1969 ;

(b) how many candidates passed in the 10th Class Public Examination ;

(c) what will be the fact of the failed candidates ; and

(d) will they be allowed to continue in the Junior Colleges?

Sri P. V. Narasimha Rao :—(a) and (b) From the particular available 51 candidates took their S.S.C. (XClass) Public Examination

held in November 1969 from Guntur Centre. Out of the 51 candidates, 42 have come out successful in the examination.

(c) The X Class students who passed the Entrance Examination were admitted provisionally into the Intermediate Course by Andhra and S. V. Universities on the specific condition that they should pass the S. S. C. Examination when conducted by the Board of Secondary Education as decided at the meeting of the Vice-Chancellors with the Secretary (Education) and the Director of Public Instruction on 9-7-1969. In accordance with this decision. The Colleges will have to cancel the admission of such candidates who failed to secure eligibility at the S. S. C. Public Examination and remove their names from rolls. The only course open for such candidates would be to appear for the next examination and take admission into the Junior Intermediate only during the next academic year after passing the S. S. C. Examination.

(d) No, Sir. As matters stand, the failed candidates can not be allowed to continue their studies in the Junior colleges.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### Cultivation of Tank bed land in Yamaganipalli village

226—

* 330 (1937) Q.—Sri D. Venkatesam:—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether any representation has been made by the ryots of Yamaganipalli village, Kuppam taluk, Chittoor district and President Panchayat Board to the Revenue authorities regarding the cultivation of the tank bed land and catchmen area by some ryots of the said village which has resulted in silting up of the tanks and reduced the capacity of the tanks ;

(b) whether the petitioners have not represented that the water in the said tanks will not be sufficient even for a single crop :

(c) if so, what is the action taken by the Government to evict the encroachers ;

(d) whether the ayacutdars of the said tank protested to pay kists for the wet lands on account of the encroachment of the tank catchment by some ryots which has reduced the capacity of the tanks; and

(e) what is the action taken thereon ?

A :—

(a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

(d) No, Sir.

(e) Penalties have been levied at the rate of 6 times the assessment during F. 1378 for the encroachments in Mandanpalli village.

MISAPPROPRIATION CASES AGAINST VILLAGE OFFICERS

228—

*323 (1921) Q–Sri T·G.L. Thimmaiah:—Will the hon. Minister for Revenue be pleased to state:

the number of misappropriation cases pending against Village officers in Adoni Division and involved for the past 3 years ?

A:—

14 Cases involved an amount of Rs. 80,747.63.

SCARCITY OF DRINKING WATER IN PRAKASHNAGAR VILLAGE

230—

* 720 (2411) Q.—Sri P. Sanyasi Rao :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that the Government have failed to remove the drinking water scarcity in Prakashnagar village, in Visakhapatnam Munic pality;

(b) whether it is a fact that the public themselves have dug forty feet deep for sinking a well, through Sramdan and donations; and

(c) what were the estimates as prepared by the municipality for digging the same well and what is the amount paid to the Contractor for digging the earth ?

A:—

(a) As the Prakashnagar area is not getting piped water, Visakhapatnam Municipality took up the deepning of two existing wells and constructed a new well to remove the drinking water scarcity·

(b) Yes, Sir.

(c) An estimate of Rs. 11,500 was prepared for completing the well. An amount of Rs· 999.92 was paid to the Contracter for digging the earth and deepening the well and a further amount Rs. 7,603 was paid to him for completing the work.

HEART TRANSPLANTATION UNITS

231—

* 777 Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether there are proposals before the Government to provide Heart transplantation units in the General Hospitals in the State;

(b) if so, when they are likely to be established; and

(c) the cost of each of the unit?

A:—

(a) No, Sir.

(b) and (c): Does not arise.

SPECIAL PAY TO DOCTORS

232—

* 707 (229?) Q.—Sri S. Vemayya:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) whether there are proposals with the Government to give a Special pay of Rs. 150 to the Doctors working in the Villages in primary Health Centres; and

(b) if so, the details of the Scheme?

A:—

(a) No, Sir.

(b) Does not arise.

SUGAR FACTORY AT RENIGUNTA

234—

* 311 (1904) Q.—Sri Agarala Eswara Reddy:—Will the hon. Minister for Handlooms and Co-operative Factories be pleased to state:

(a) whether there is a proposal to start a Sugar Factory at Renigunta in Chittoor district, soon; and

(b) the stage at which the public sector undertaking stands now?

A:—

(a) Yes, Sir.

(b) The proposed factory is not a public Sector undertaking. The question of grant of industrial licences is under consideration of Government of India.

INDUSTRIAL RELATIONS COMMISSION

237—

* 119 (2351) Q.—Sri S. Vemayya:—Will the hon. Minister for Labour be pleased to state:

(a) whether there are proposals with the Government to constitute a Industrial Relation Commission in place of Industrial Tribunal now; and

(b) if so, the details of the scheme?

A:—

(a) Yes, Sir.

(b) As per the recommendation of the National Commission on Labour Report.

SKY SCRAPERS AT HYDERABAD

239—

* 778 Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Housing and Accommodation be pleased to state :

(a) whether there are proposals to construct Sky-scrapers in Hyderabad by the State Housing Board;

(b) if so,the number of such buildings likely to be constructed; and

(c) the estimated cost of each of such building?

A:—

(a) Yes, Sir.

(b) Four Sir, two 7 storeyed, one 10 storeyed and one 14 storeyed.

(c) Rs. 17.00 lakhs for 7 storeyed building for offices (Gruhakalpa)

2. Rs. 11·63 lakhs for 7 storeyed building for shops and offices (Manorajan)

3. Rs. 19.00 lakhs for 10 storeyed building.

4. Rs. 30.00 lakhs for 14 storeyed building (Gaganvihar).

COPPER AND LEAD DEPOSITS OF AGNIGUNDALA MINES

240—

* 397 (2297) Q:—Sarvasri S. Vemayya and Poola Subbaiah :—Will the hon. Minister for Commerce be pleased to state :

(a) whether there are proposals with the Government to exploit Copper and Lead Deposits from Agnigundala mines in the Guntur district now ; and

(b) if so, the details of the scheme ?

A :—

(a) The Hindusthan Copper Ltd., which is a Government of India undertaking has taken up the exploitation of Copper and Lead deposits of Agnigundala Mines in Guntur.

(b) A preliminary feasibility study of Agnigundala Copper and Lead Deposits has been undertaken by M/s. Hindusthan Copper Ltd., it is considered that on the basis of techno-economic survey Bandlamottu deposits are capable of providing 500 tonnes per day ore-averaging 6·5% of lead. An exploratory mining schemes was drawn up by M/s Hindusthan Copper Ltd., to develop 1.2 million tonnes of lead ore of 6.5% above 215 metra level and also to achieve production at 500 tonnes per day lead ore developing three explora-

tory levels at 215, 245 and 260 metre levels immediately and to develop 220 MRL at a later date. The total cost of the project would be about Rs.5 crores. The cost of exploratory mining now und r taken would be about Rs. 81 lakhs.

## ANNOUNCEMENT

*re* : Charge of party affiliation by Sri P. V. G. Raju M. L. A.

Mr. Speaker :—I have one announcement to make. Sri P.V.G. Raju has written a letter to me like this on 25 th. "I request you to allot my seat as an indepennent M.L.A. I am no longer with the ruling Congress Party for some reasons. Thanking you.'

## PRESENTATION OF A PETITION

*re* :—Distribution of lands to landless poor.

శ్రీ బి. నరసింహారెడ్డి (తుంగతుర్తి) :—అధ్యక్షా, నిన్న దున్నేవారికే భూమి కావాలనే నినాదంలో భూసంస్కరణలు ఖచ్చితంగా అమలు జరపాలని డిమాండు చేస్తూ 30,40 వేల మంది ప్రజలు పెద్ద ప్రదర్శనం జరిపి ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం ఇచ్చారు. ఆ సందర్భంగానే మా ద్వారా తమకు అందచేయవలసిందని పిటిషన్ పంపారు. ఈ సందర్భంలో ఎక్కువ సమయం తీసుకోను కాని అందులోని ముఖ్య విషయాలు చదవటానికి తమరు అనుమతించవలంసిందిగా కోరుతున్నాను. "బ్రిటిష్ ప్రభుత్వం పోయి 22 సంవత్సరాలు దాటింది, నిజాం సంస్థానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదీనంలోకి తెచ్చుకొని 21 సంవత్సరాలు అయింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి 15 సంవత్సరాలు అయింది. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 13 సంవత్సరాలు అయినా మన రాష్ట్రంలో పదేపదే వ్యవసాయ సంస్కరణలను వాగ్దానం చేసిన కాంగ్రెసు ప్రభుత్వం కనీస సంస్కరణలను కూడా అమలు జరుపకపోవడాన్ని మేము ఖండిస్తున్నాము. పైగా సమైక్య తెలుగు రాష్ట్రాన్ని మళ్ళీ ముక్కలు చేయాలనే విచ్ఛిన్నకర వాదానికి అస్కారం ఇచ్చిన పరిస్థితులను మేము నిరశిస్తున్నాము. రాష్ట్రపురోగమనానికి కీలకం భూసంస్కరణలు, సమైక్యతాభావం పెంపొందటానికి, సమైక్యతకు పునాది వేసేవి భూసంస్కరణలు, కటిక దరిద్రంతో కుమిలిపోతున్న మా జీవితాలకు పరమావధి భూసంస్కరణలు, ఆ సంస్కరణలను తక్షణం అమలు తలపెట్టవలసిందని మేము డిమాండు చేస్తున్నాము, రాష్ట్రంలో శ్రామికులమైన మేము సత్వరమే సమగ్ర భూసంస్కరణలు అమలు చేయాలని కోరుతున్నాము." అధ్యక్షా, ఈ పిటిషన్‌ను తమకు అందచేస్తున్నాను. భూసంస్కరణలపై ఖచ్చితమైన చర్యలు ఏమి తీసుకొంటారో ముఖ్యమంత్రిగారు ఈ వేదిక మీద నుండి చెబితే చాలా సంతోషిస్తాము.

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజి (భోనగిరి) :—కాంగ్రెసు గవర్నమెంటుకు వ్యతిరేకంగా వుంటూ ఆ కాంగ్రెసు గవర్నమెంటుకు సంబంధించిన వారినే పిలిచి నిన్న ఆ సభలో ప్రసంగింపచేశారు.

శ్రీ బి. నరసింహారెడ్డి :—పాత కాలపు భూస్వామ్య సిద్ధాంతాలను మనస్సులో పెట్టుకొని కొండా లక్ష్మణ్ గారు తమ అక్కసును, కోపాన్ని వెల్లడిస్తున్నారు. అదే కాంగ్రెసులో సభ్యత్వాన్ని పుచ్చుకొని....

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :—లాండ్ రిఫార్మ్స్‌కు ఎవరూ వ్యతిరేకం కాదు. (శ్రీ రజబలి, శ్రీ నరశింహారెడ్డి, శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ, శ్రీ గోవిందరావు, ఒక్కసారిగా అధ్యక్షులవారి అనుమతి లేకుండా మాట్లాడటంవల్ల ఏమీ వినిపించలేదు).

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, ప్రజలు వచ్చి తమ సమస్యల గురించి చెప్పుకొనడానికి హక్కు వుంది. అయినప్పుడు లక్ష్మణ్‌గారు ఆ రకమయిన రిమార్కు చేయడం బాధాకరమైన విషయం. వారు మర్యాదగా విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. ఇదివరకు మేము ఊరేగింపు జరిపినప్పుడు 30 వేలమంది వ్యవసాయ కూలీలు వచ్చారు. అప్పుడు ముఖ్యమంత్రిగారు సంజీవరెడ్డిగారు రావడం తమకు తెలుసు. ఏమయినా వారు యీ రకంగా చెప్పడం మోటివ్స్ ఇంపిట్ చేయడం బాగాలేదు. వారు విత్‌డ్రా చేసుకొనడం మంచిది.

శ్రీ బి. నరసింహారెడ్డి :—వేలాది ప్రజలు భూసంస్కరణలు కావాలని కోరినప్పుడు యీ శాసనసభలో చెప్పే హక్కు మాకు లేదా. అంత మాత్రాన వారు యీ రిమార్కు చేయడం ఎందుకు? వారు విత్‌డ్రా చేసుకొనడం శాసనసభా గౌరవానికి ఇది సంబంధించిందని మనవిచేస్తున్నాను.

Sri G.Siviah :— Itpained mewhen Mr. Konda Laksman Bapuji mentioned that Cong essmen and Communists are Cnitning or something like that. It is not that way. Thousands of poor masses had come to the capital to present a memorandum in respect of their ordinary day to day problems. When they have come from far off places with a petition, it is the duty of the Chief Minister to go and receive and hear them. It may not be proper on the part of any member to doubt their bonafides. It pains me much, After all, if we go through their demands. we will realise they are purely economic in nature rather than political. Therefore, in a matter like this, I feel that all the Opposition members should stand to support their demands. Let there not be and controversy like this in future.

శ్రీ వి. బి. రాజా (సిద్దిపేట) :—అధ్యక్షా, యునైటెడు తెలంగాణ ఫ్రంటు పక్షాన ఒక విషయం స్పష్టం చేయాలి. వేలమంది పేద ప్రజానీకం వచ్చి భూమి పంపకంకొరకు ప్రభుత్వాన్ని కేవలం అభ్యర్థించడం కాకుండా వత్తిడితెచ్చి తొందరగా యీ సమస్య పరిష్కారం చేయాలని వచ్చిన ప్రజలని యునైటెడు ఫ్రంటు పక్షాన అభినందిస్తున్నాను. మన రాజకీయ పక్షాలమధ్య అభిప్రాయభేదాలున్నా వ్యక్తిగతంగా కోపాలు ద్వేషాలు ఉన్నా ప్రజాసమస్యలు వచ్చినప్పుడు ముఖ్యంగా ప్రతిపక్షాలు ప్రజల కోరికలు ప్రతిబింబింప చేయాలి. అది ధర్మం. ఏ ప్రతిపక్షం చేసిందని ప్రశ్న కాదిది. అందుచేత యీ విషయాన్ని సమర్థిస్తున్నాను. కొన్ని చర్చలవలన అసలు విషయం మరుగుపడి మన వ్యక్తిగత ద్వేషాలు పార్టీ ద్వేషాలు బయటకు రావడం మంచిదికాదు. అటువంటి మహత్తర విషయంయొక్క ప్రాముఖ్యతకు మన సంకుచిత చర్యల వలన మరుగుపరచకుండా మంచి వాతావరణం కాపాడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—వారదేకోరేది. మీరు బాగా చెప్పారు. కొండగారు యీ విధంగా మోటివ్స్ అట్రిబ్యూట్ చేశారని బాధపడుతున్నారు. అది వారు చెప్పిన విషయం. నేను చెప్పింది కాదు.

శ్రీ సి. వి. కె. రావు :—ఇప్పుడు ప్రజల కోర్కెల విషయంలో వారి జీవితం బాగుచేయాలనే విషయంలో ఎవరికి అభ్యంతరం లేదని యునైటెడ్ ఫ్రంటునాయకులు చెప్పారు. కొండాగారిది అదే ఉద్దేశమనుకుంటాను. ఏమయినప్పటికీ యిప్పుడు యీ సభలో ప్రతిపక్షంలోకి వచ్చిన సభ్యులు అందులో ప్రత్యేకంగా మేము బాధపడేది వేలమంది పేదలు వచ్చి తమ జీవిత సమైక్యత పెంపొందించుకొనడానికి ఆర్థిక కోరిక గురించి అడిగినప్పుడు తెలుగు ప్రజలు ఏకం కావాలని మేము అడిగేట్లయితే అది మేము చెప్పడంగాని తెలంగాణ ప్రజలు చెప్పడంగాని నాయకులు చెప్పడంగాని ఒక నేరం క్రింద ఒక సిగ్గుపడవలసిన విషయం క్రింద ఇక్కడ ప్రతిబింబింప చేయడం పదే పదే హెచ్చరించడం చూస్తే ఆక్షేపణగా ఉంటుంది. ఆ భావం విడిచి పెట్టాలని ఆ నాయకులను కోరుతున్నాను. అది నేరం కాదు. అది ఆంధ్ర ప్రజల సౌభాగ్యం గురించి ఆంధ్రప్రజలు సోషలిజంవైపు పోవడం గురించి అది ఒక కీలక స్థానమని మా అభిప్రాయమని చెప్పవచ్చు. అంతేకాని వారు ఒక నేరస్థుల క్రింద ఇక్కడ చూస్తే సహించడం కష్టంగా ఉంటుంది. కనుక మీ భావం చెప్పుకోవచ్చుగాని ఇలా చెప్పడం మంచిదికాదు. కనుక మీ భావము ఏదో, మీ rectiriomism ఏదో అది చెప్పక పోవచ్చునుగాని. ఇతరులనుగురించి అనడం మంచిదికాదు.

శ్రీ మహమ్మద్ రజబలి :—అధ్యక్షా, యిప్పుడు ఒక సమస్య మీద కొంత బాధాకరమైనటువంటి సమాధానము చెప్పవలసిన పరిస్థితి ఉన్నది. ఎందుకంటె మన ఆంధ్ర అసెంబ్లీలోనే తెలంగాణా ప్రతిపక్షము ఏర్పడినప్పుడు వివిధ సమస్యలమీద వారికి ఉన్నటువంటి వైఖరి మాతో ముఖతా చర్చించిన సందర్భంలో వారు చెప్పిన విషయాలకు ఈనాడు ఈ మెమోరాండము సమర్పించిన తరువాత అందులో భాగస్వాములుగా ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీగారు ఇస్తున్నటువంటి వ్యాఖ్యానాన్ని చూచినట్లయితే కొంచెము బాధాకరంగా ఉన్న విషయంగా కొంచెము ఉద్రిక్త వాతావరణము ఏర్పడుతూంది. అయితే అది ఇప్పుడే వచ్చినటువంటి సమస్య కాదు. అది నిన్న హైదరాబాదు నగరానికి వేంచేస్తున్నటువంటి ప్రజానీకము, ఆ ప్రయాణీకుల వివరాలను తెలుసుకొనేందుకు కొండా లక్ష్మణ్ బాపూజీ నిన్న ఏదో zero hour లో, ప్రశ్నల సమయంలో, ఏదో ఒక సందర్భంలో వారు ఆ ప్రస్తావన తమ ముందు తెచ్చారు. ఆ విషయాన్ని చూచినప్పుడు ఇలాంటి వైఖరి ఎందుకు వచ్చింది అని నాలాంటివాడు అర్థంచేసుకోలేకుండా ఉన్నాడు: అయితే ఇప్పుడు రాజుగారు తమ United Frontలో ప్రతిపక్షానికి ఉండవలసినటువంటి తమ roll ను వివరించారు. అంతవరకు అభినందనీయమైన విషయమే. ఇక్కడ వారి వర్గ స్వభావాలనుగురించి అనుమానాలు అన్న మాట యదార్థమే. అందుకనే ఈ United Front ప్రతిపక్షముగా ఏర్పడినప్పటికీ కూడా మేము ఒక రకంగా మాకు ఉన్నటువంటి సిద్ధాంత అవగాహనరీత్యా మేము ఏ రకంగా వారితో కలిసి సహకరించాలి అనేటటువంటి విషయము పదే పదే

మాహృదయాలలో సంకోచంగా ఉండనేఉన్నది. దానికి తార్కాణంగా కొండా లక్ష్మణ్ బాపూజీగారు ఈ రకంగా వ్యాఖ్యానించడం చాలా దురదృష్టకరమైన విషయం. దయచేసి ఇప్పటికైనా ఇలాంటి సమస్యలమీద మేము, మీరు అంతా ఈ వేళ భూసంస్కరణలు అంటున్నాము. దానికి నాందిగా మొట్టమొదట ప్రజలను action లోకి తీసుకురావడం, అది బాగలేదని భావిస్తే నేను చేయగలిగిందేమీ లేదు. ఇప్పుడు మీరు ఇచ్చినటువంటి వివరణతోనైనా, ఇప్పటినుంచి అయినా ఉండడానికి దానిలో ఒక clarity కావాలని అంటున్నారు. Clarity అవసరం లేదు. మా వాదన ఒక దానికి ఒకోటి సంబంధమై మేము ఆ రకంగా ఈ లక్ష్యసాధన కోసం పోతున్నాము. అది conventional గా ఉన్నవి మాకు. మమ్మలను ఏ శక్తి అడ్డగించినా గాని, అధిగమించినాగాని ఆ లక్ష్యసాధన కోసం మేము పోతాము అని మనవిచేస్తున్నాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—అధ్యక్షా, ఈ భూసంస్కరణలు అనే సమస్య, దున్నేవాడికే భూమి అనేది ఏనాడు మహాత్మగాంధీగారు అదృష్టవశాత్తు అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించారో ఆనాడే మహాత్మగాంధీగారు, మొట్ట మొదట, ఇప్పుడు ఉన్నటువంటి ప్రత్యేక వివిధ రాజకీయ పార్టీలు అన్నీ కూడా కాంగ్రెసులో ఇమిడి ఉన్న రోజునే ఈ భూసంస్కరణలు అనే సమస్య, గాంధీగారు దున్నేవాడికే హక్కు ఉండాలి అని వారు ఎలుగెత్తి చాటటమే కాకుండా, బాబు రాజేంద్రప్రసాద్‌గారు కాంగ్రెస్ ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు, కీ. శే. డా. జె. సి. కుమరప్పగారి అధ్యక్షతన Congress Agg-esion Reforms Committee నిర్మించారు. దానిలో మన సభా సభ్యులు అయినటువంటి రాఘవులుగారు కూడా సభ్యులు. అందువల్ల మేము మనవి చేసేది, organisation, కాంగ్రెసు పక్షానికి సంబంధించినంతవరకు, బూటకపు భూసంస్కరణలు కాకుండా, నినాదాలతో కూడు కొన్నటువంటి భూసంస్కరణలు కాకుండా, ఆదర్శమైనటువంటిది, ఎవరైతే అట్టడుగున పడిఉన్నారో వారికి, కొంత గంజి త్రాగడానికి అవకాశం ఉంచేటటువంటి, న్యాయమైనటువంటి, నిజమైనటువంటి భూసంస్కరణలు ప్రవేశపెట్టడానికి మహాత్మాగాంధీగారు ఇచ్చినటువంటి నినాదం ప్రకారం మేము బలపరుస్తున్నాము కాంగ్రెసు పక్షము తరపున నుంచి అని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—Let there be no political spee:hes.

డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు :—వారు political గానే లేవదీశారు. Political గా వారు జవాబు చెప్పుతున్నప్పుడు, It is my duty to represent the views of my party. It is not a political speech, Sir. If any political speeches are made, it is from elsewhere. and certainly it is not from me, with due respect.

Mr. Speaker :— You have to do your duty. You have done your duty, and very effectively also.

శ్రీ కొండాలక్ష్మన్ బాపూజీ :—నన్ను withdraw చేసుకొమ్మని అన్నారు మిత్రులు. Land reforms విషయంలో లేక భూములు పేదవాళ్లకు పంచి పెట్టాలి అనే విషయములో ఎవరికీ భేదాభిప్రాయాలు లేవు. నిన్న బహుళ నరసింహారెడ్డిగారు, ఇంకాకొందరు మిత్రులు, విలేఖరులుకూడా బయట లాబిలలో

మేము కలుసుకొన్నప్పుడు, గోవిందసింగ్ గారు, leader of the municipality ఇక్కడ ఉండినారు. అప్పుడు మేము మాట్లాడుతూ ఉన్నాము. "we will extended our full co.operation even in the procession, అదికూడా నేను చెప్పానండి. అదికూడా నరసింహా రెడ్డిగారికి తెలుసు. ప్రదర్శకులు వందలకొలది సంఖ్యలలో నాఇంటికి నిన్నవచ్చి, shed లో కానివ్వండి, నాఇంటిలో కానివ్వండి భోజనము చేసుకొని, నీళ్లుతాగి విశ్రాంతి తీసుకొన్నారు. నేనువాళ్లకు అన్ని సౌకర్యములు కూడా కలుగజేసినాను. Basic గా land విషయంలో ఏమీ బేదాభిప్రాయాలు లేవు. నరసింహ్మారెడ్డిగారికి కూడా తెలుసు, 16 సంవత్సరాలకు పూర్వము Hyderabad State లో land Reforms బిల్లు వచ్చినప్పుడు మేము Congrss లో ఉన్నాగాని communists మేము informal గా discuss చేసుకొని progressive legislation కావాలని కాంగ్రెసులో మేము వాదించి ఒప్పించిన విషయాలు కూడా బహుశా నరసింహా రెడ్డిగారికి లేక వారిమిత్రులకుకూడా జ్ఞాపకము ఉండవచ్చు. కాబట్టి ఆ point పైన మా full support sympathy ఉన్నది. ఇంకాపెద్దఎత్తున ప్రజలు తీసుకొని వస్తే మేముకూడా అందులో దోహదము కలుగజేసేవాళ్లమే. మొన్న ఏమైందంటే, ఇంతకుపూర్వము నేను మనవిచేశాను. మేము ప్రదర్శనలుచేసే సమయములో, ఒకవేళ నరసింహా రెడ్డిగారు కేవలం ఆభాగమే చదివినట్లు ఉంటే సందేహాము ఉండకపోయేది కొన్ని points చదివి వినిపిస్తాను. మొదట్లో ఏమో Congress Government ను ఎంత తిట్టాలో అంత తిట్టుకొంటూ ఆ భాషలో చదివారు. తరువాత సమైఖ్యసంగతి వారు పేర్కొన్నారు. ఆ point అంతవరకే (interruption). మాకుచెప్పే స్వాతంత్ర్యం ఉన్నది. సంపూర్ణ స్వాతంత్ర్యం ఉన్నది. సమైఖ్యతకావాలని definition ఇవ్వండి. నేను objection చేయడంలేదు. మీరు గవర్నమెంటు వారిని, ముఖ్యమంత్రిని పిలిపించుకొని వారితో ఆ సభలో ఉపన్యాసాలు చేయించినారు. సమైఖ్యత అనే పేరుతో, అదే freedom, అదే వైఖరి separatists కు కూడా ఇవ్వాలని, వారికి civil rights ఇవ్వడంలేదు. అటువంటి గవర్నమెంటుతో మీకు ఈ సమైఖ్యత అనే point అంతవరకు collusion గా ఉన్నారు అని నానేరము. ఆ joint విషయంలో ఒక మాట అనార్థము కారాదని నేను మనవిచేస్తున్నాను. రాజుగారు T. U. F. పక్షమునుంచి ఏదైతే clarifiy చేశారో, లాండ్ విషయములో మా policy సంపూర్ణంగా కమ్యూనిస్టు మిత్రులకు హామీ ఇస్తున్నాము. ఇంకా వాళ్లు ఆ విషయంలో వెనుకకు పోవచ్చుగాని మేము పోవడంలేదు.

శ్రీ బి. నరసింహారెడ్డి :—అధ్యక్షా, Point ఏమిటంటె, సమైక్యత అంటె బ్రహ్మానందరెడ్డి పొత్తు చేసే పద్ధతిలో మాట్లాడే కొండాలక్ష్మన్ బాపూజీగారు చరిత్రవిషయములో జ్ఞానహీనులు, జ్ఞాన శూనులని అనుకోవలెనా ? సమైఖ్యత అనేది రెండువేల సంవత్సరాలుగా ఉండగా ఆంధ్ర ప్రదేశ్ సమైఖ్య ప్రభుత్వము ఏర్పడి 14,15 ఏళ్లు అయిఉండగా, ఆ సమైఖ్యత అనినేను అంటె అదేదో బ్రహ్మానంద రెడ్డిగారి సొత్తట! అసలు Separate తెలంగాణాఅనేది నడుమవచ్చింది. అది మార్వాడి గుజరాత్ పెట్టుబడిదారు, వయి పెట్టుబడిదారుల సొత్తు అయితే

కావాలిగాని సమైక్యత అనేది తెలుగువాళ్ల సొత్తుకదా! అంతమాత్రాన వారు ఇలాంటి remarks చేయడం బాగాలేదు. తరువాత ఆ ప్రజలు వారి యింటికి వచ్చారన్నారు. నిజమే. వారు ఆ ప్రజలకు ఆశ్రయం ఇచ్చినందుకు సంతోషమే అందుకు కృతజ్ఞత కాని ఒక విషయం. తమరు త్రోవలో ఉన్నారు గనుకను, వారు ఆకలిగొన్నారు గనుకను పోతూ పోతూ అక్కడికి పోయినారు. అంతేగాని తను పార్టీ ఎడల అభిమానం ఉండిమాత్రం కాదు.

Sri C. V. K. Rao :—I raise a point of order, Sir. దానిమీద ruling ఇవ్వాలని కోరుతున్నాను. కొండాలక్ష్మణ్ బాపూజీగారు అనేక వేల మంది ప్రజలు ముఖ్య మంత్రిగారికి, ప్రభుత్వానికి ఒక మెమోరాండము, ఒక మహాజరు ఇవ్వడానికి రావడము ఆ మహాజరు స్వీకరించడానికి ఆయనే అక్కడికి వెళ్లడము, స్వీకరించడం, ఆ మహాజరు కాపీఇక్కడ ఇవ్వడము, ఈయన దానిని నిర్వహించడం ఎట్లాఉన్నదంటే అక్కడ ఆ మహాజరు కమ్యూనిస్టులు ఎవరైతే ఇచ్చారో వారు తొత్తులు అయిపోయినట్లు, అది అభ్యంతరకరము కాదా అని అడుగుతున్నాను.

Mr. Speaker :—My ruling is this: Every one of us owe our existence here to those people there. Now. when those people come in thousands; naturally any Chief Minister has to receive a memorandum. Even previously, five or six years back, the then Chief Minister did the same thing; not only here, everywhere, it happens like that.

Sri Konda Lakshman Bapuji :—Even the Separatists—they wanted to present a memorandum. Government should adopt the same attitude towards the public.

Sri C. V. K. Rao :—When once a ruling is given, could a Member challenge it, Sir ?

Mr. Speaker :—Let them belong to any party ; it is the duty of the Chief Minister to receive the memorandum and hear them. ఏవరైనగాని ప్రజలు వచ్చినప్పుడు అధికారంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారికి మేము ఏదైనా చెప్పుకొంటాము అంటె it is his duty to receive the memorandam.

Sri Konda Lakshman Bapuji :—That is only what we wanted.

Mr. Speaker :—That is exactly what I have said.

శ్రీ బి. నరసింహారెడ్డి :—ఒక clarification రాలేదు. కొండాలక్ష్మణ్ గారికి ఒక విషయం మనవిచేయదలచింది ఏమిటంటె వారు మంత్రిగా ఉండగా మంత్రిగా ఇటీవల వచ్చేటటువంటివారు. అది సాంప్రదాయం ప్రకారం బ్రహ్మానంద రెడ్డి గారు బయటికి వచ్చినారు. బ్రహ్మానంద రెడ్డి అంటె మాకెవరికి గౌరవం లేదు.

Mr. Speaker :—It is not Brahmananda Reddy. It is the Chief Minister.

శ్రీ బి. నరసింహారెడ్డి :- వారి cabinet లో మేము ఇదివరకు లేము. ఆరీత్యా విడివడినందుకు మేము బాధపడ వలెంలేదు. అందువల్ల రేపో ఎల్లుండో అదే పార్టీ పేరుచెప్పుకొనిన వారు ఆ బ్రహ్మానందరెడ్డిగారు కాకుండా మరొకరు ఉంటే, దాంట్లో ఆ కొండాలక్ష్మణ్ గారు ఉంటారో లేదో బాగా తెలుస్తుంది.

## BUSINESS OF THE HOUSE.

శ్రీ కె. ప్రభాకరరావు (బాపట్ల) :—అధ్యక్షా, బాపట్ల మునిసిపల్ టీచర్స్‌కు 87 వేల రు.లు ఎరియర్స్ రావాలి. వారు హంగర్ స్ట్రైక్ చేయబోతున్నారు. దానిని గురించి ఏమి చెబుతారు ?

Mr. Speaker :—Please give notice. It concerns the Minister for Education. Are you in a position to say anything. Mr. Narasimha Rao ?

Sri P. V. Narasimha Rao :—Not offhand.

Mr. Speaker : —Please pass it on to him.

శ్రీ పి. వి. నరసింగరావు :—అధ్యక్షా, నిన్నటి రోజు వరంగల్‌లో పోలీసు వారు గరల్ స్టూడెంట్స్‌ను లాఠీచార్జి చేసి, 10, 12 మందిని తీవ్రంగా గాయపర్చారు. ఇక్కడ పోలీసులు సిటీకాలేజిలో చొరబడి లెక్చరర్‌ను ఒక వర్కర్‌ను చావమోదారు. ఇది ఒక పాలసీగా ఒక కార్యక్రమంగా పెట్టుకొని పోలీసు ప్రభుత్వం చేస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :—మీరు ఎక్కడ చూశారు ? అనవసరంగాపోయి ఎవరినైనా కొట్టాలనే ప్రభుత్వం ఎక్కడైనా ఉన్నదేమో నాకు తెలియదు.

You give notice. I will ask the Home Minister to make a statement. He may not be in a position to make a statement straight way. Do not think he will be in a position to make a statement. Please give notice. I will call the Minister to make a statement.

Sri Konda Lakshman Bapujee :—Representation was made by the City College principal to the Government about the Police entering into the College. The Minister is aware of it.

Mr. Speaker :—I will ask the Minister to make a statement. Please give notice.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఉర్దూ మీడియమ్ జూనియర్ కాలేజీలు కావాలని ఉర్దూ మీడియమ్ విద్యార్థులు చాలా ప్రాంతాల్లో ఆందోళన చేస్తున్నారు. సత్యాగ్రహం చేస్తున్నారు. ప్రభుత్వానికి పిటిషన్ పెట్టుకొన్నారు. ప్రభుత్వం ఆ విషయంలో సానుభూతితో ఆలోచిస్తున్నామని, నిర్ణయం చేయబోతున్నామని చెప్పినా, ఇంకా సుస్పష్టమైన ప్రకటన రానందువల్ల ఆ వర్గంలో చాలా ఆందోళన ఉంది. కాబట్టి విద్యాశాఖా మంత్రి గారు ఎట్టి అనుమానాలు లేకుండా ఏ పద్ధతులలో చేయబోతున్నారో మళ్ళీ స్పష్టంగా ప్రకటనచేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

Dr. T. V. S. Chalapathi Rao :— Regarding the strike at Bezwada by the students of Government Polytechnic a copy of which was given to the Minister.

శ్రీ పి. వి. నరసింహారావు :— దానిని గురించి ప్రకటన యీ సభలో అనేకసార్లు చేయటం జరిగింది. ప్రభుత్వ ప్రకటన పత్రికలలో వచ్చింది. ఇంకా ఎవరికైనా ఇండివిడ్యుల్‌గా ఇబ్బంది ఉన్నట్లయితే అది విచారణ చేయటానికి నేను సిద్ధంగా ఉన్నానని మనవి చేస్తున్నాను.

## MESSAGE FROM THE GOVERNOR

*re* :— MOTION ON ADDRESS BY THE GOVERNOR.

Mr. Speaker :— I have to announce to the House that I have received the following message from the Governor of Andhra Pradesh. It reads like this :

"Dear Sri Speaker,

I write to acknowledge with thanks the receipt of your D. O. letter of the 13th February, 1970 with which you have been good enough to send me a copy of the resolution adopted by the Andhra Pradesh Legislative Assembly, thanking me for my address to the Joint Session of both the Houses of the Legislature on the 7th February 1970.

I am extremely grateful to the House for the resolution.

Yours sincerely,
Sd./-
(Khandubhai K. Desai)."

*re* : ADJOURNMENT MOTION STRIKE BY NILLACE OFFICERS

Mr. Speaker :—Sarvasri N. Ramachandra Reddy, Raja Ram, Narasing Rao, V. B. Raju and Konda Lakshman Bapuji had given notice on 19-2-1970 under Rule 63 of the Andhra Pradesh Legislative Assembly Rules seeking adjournment of the business of the House to discuss, what in their opinion a definite matter of urgent public importance, the indefinite strike of the village officers in Telangana Region for the last about one year. This matter was heard on 25-2-1970 regarding admissibility. Several members, viz. Sarvasri V.B. Raju. G. Rajaram and P. Narasing Rao who participated during the course of the discussion which ensued, expressed their views regarding the immediate necessity of settling this question and the Hon. Minister for Revenue replied to the several points raised by them.

Since however the matter has been there for about nearly one year and not one of emergency which has suddenly arisen to conclude that it is one of recent occurrence and as the hon. Members will again have an opportunity of referring to this issue during discussion on Revenue Demand which is likely to be moved in a few days, I consider that it is not a fit case for admitting under Rule 63 of the Assembly Rules. Hence, it is disallowed.

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

**Re: NON-ADMISSION OF DIPLOMA-HOLDERS WORKING IN PUBLIC UNDER TAKINGS TO THE PART-TIME DEGREE COURSES IN NAGARJUNA ENGINEERING COLLEGE.**

Mr. Speaker :- Now there is a motion under Rule 74 given notice of by Sri Poola Subbaiah and others, to draw the attention of the Minister for Education to the non admission of Diploma-holders working in Public Undertakings to the part-time Degree Course in Nagarjuna Engineering College. Sri Poola Subbayya is not here in the House. I request one member from your party may speak, and I request the members to be brief.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, పబ్లిక్ అండర్ టేకింగ్సులో గవర్నమెంట్ సర్వీసులో ఉన్న డిప్లొమా హోల్డర్స్ ఇంజనీరింగ్ కోర్సులో డిగ్రీ పొందటానికిగాను ఉస్మానియాలో ఇంజనీరింగ్ కాలేజీ 1963 లో ఏర్పాటు చేశారు. మన హైదరాబాద్‌లో ఉన్నటువంటి ఆంధ్ర, తెలంగాణా డిప్లొమా హోల్డర్స్‌కు యీ ఇంజనీరింగ్ కాలేజీలో 2 : 1 రేషియోలో ప్రవేశం ఉండేది. వారు యీ సదర్భంలో జారీచేసినది చూస్తే—Admission is ordinarily restricted to candidates who are domiciled in the Telangana area of the State. ఉంది. కాని ప్రారంభంనుండి ఉన్న విధానం ఏమిటంటే —The courses are open to domiciles of Andhra Pradesh in the ratio of 1 : 2 for Telangana and non-Telangana areas. ఇది 1958 నుండి 66 వరకు ఇచ్చినటువంటి నోటిఫికేషన్. ఆ నోటిఫికేషన్ ప్రకారం హైదరాబాదులో తదితర ప్రాంతాలలో డిప్లొమా కోర్స్ పొంది పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లోగాని, గవర్నమెంట్ సర్వీసులోగాని ఉన్నవారికి ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీలో డిగ్రీకోర్సు పొందటానికి 2 : 1 రేషియోలో అనుమతి ఇచ్చారు. తిరిగి 69 లో నాగార్జున ఇంజనీరింగ్ కాలేజీ సైఫాబాదు హైదరాబాదులో—ఒక్క డొమిసైల్స్‌కు మాత్రమే అవకాశం ఉన్నదని ఆంధ్రులకు అవకాశం లేదని ఒక నోటిఫికేషన్ డైరక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జారీచేశారు. ఎందుకు యీ విధానాన్ని అవలంబిస్తున్నారు ? ఇప్పటికే డిస్క్రిమినేటరీ మెథడ్స్‌వల్ల ఇరుపక్షాలవారిలో విపరీతమైన అసంతృప్తి ఏర్పడింది. ప్రభుత్వం ప్రతి విషయంలో ఆంధ్రులను ప్రక్కకునెట్టి తెలంగాణా వారికి మాత్రమే ప్రయోజనాన్ని కలుగజేస్తే తమ లక్ష్యాన్ని సాధించుకొంటాము అనే భ్రమలో పడిపోయి దాదాపు యీ సెపరేట్ టెండన్సీని యీ రాష్ట్రంలో పెంపొందింపజేస్తున్నది. ఈ రాష్ట్రం సమైక్య రాష్ట్రంగా ఉండాలని, తెలుగుజాతి సర్వతోముఖాభివృద్ధికి సమైక్యంగా కృషి చేస్తున్నామనే అభిప్రాయాన్ని కల్పించే విధంగా ప్రభుత్వం వ్యవహరించటంలేదు. ప్రభుత్వ సర్వీసులో, పబ్లిక్ అండర్ టేకింగ్సులో పనిచేస్తున్న డిప్లొమా హోల్డర్స్‌కు తగినంత వేతనాలు లేని కారణంగా తమకు పూర్తి ఇంజనీరింగు డిగ్రీకోర్సు పొందటానికి సావకాశం కలుగజేయాలని వారు ఆందోళన చేసిన మీదట 63 లో పెట్టి, 66 వరకు వారికి ఆ అవకాశం కల్పించి, ఇపుడు ఆంధ్ర ప్రాంతం వారికి

ఆ అవకాశం లేకుండా ఒక్క తెలంగాణా ప్రాంతంవారికే అందులో అవకాశం ఇవ్వటం చాలా అన్యాయమైన విషయం. ప్రభుత్వం తప్పకుండా యీ విధానాన్ని సవరించాలని కోరుతున్నాను.

(Sri K. Ramanatham in the Chair.)

శ్రీ జి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, ఇది కాస్మాపాలిటన్ సిటీ అనుకోండి. ఇక్కడ ఆంధ్రులే కాదు. తెలంగాణ వారే కాదు, యితర ప్రాంతాల నుంచి యితర రాష్ట్రాలనుంచి వచ్చి యిక్కడ ఉద్యోగాలు చేసేవారు ఉన్నారు. యితర భాషలు మాట్లాడేవారు ఈ పట్టణంలో ఉంటున్నారు. డొమిసైల్ సర్టిఫికెట్ అని అంటున్నారు. డొమిసైల్ సర్టిఫికెట్ విషయంలో సుప్రీమ్‌కోర్టు తీర్పు వచ్చినది అనుకోండి. దానిని గురించి మేము బాధ పడటంలేదు. కాని ఒక విషయం మనవి చేయదలచుకొన్నాను. డొమిసైల్ సర్టిఫికేట్ రావడానికి 12 సంవత్సరాలో, 15 సంవత్సరాలో కావలసి యున్నది 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, 1970 వ సంవత్సరం యిది. యిక ఒక సంవత్సరమో, రెండు సంవత్సరాలకో డొమిసైల్ సర్టిఫికెట్ రావాలి. ఇప్పుడు అడ్మిషన్ ఆఫ్ ది కాలేజెస్ వచ్చేటప్పటికి చాల కష్టమైన వ్యవహారంగా తయారైంది. క్రొత్తగా కట్టిన యింజనీరింగు కాలేజీలలో పబ్లిక్ అండర్ టేకింగ్సులో పని చేస్తున్న వారికి అడ్మిషన్ లేకపోయినట్లయితే కనీసం పర్సంటేజ్ అయినా యివ్వండి. మొత్తంమీద తెలంగాణ ప్రాంతంలో ఈక్వల్‌గా మెరిట్‌మీద అనడంలేదు. నాలుగు సీట్లు తెలంగాణ వారికి యిస్తే ఒకటి నాన్ డొమిసైల్ పద్ధతిలో అవకాశం కల్పిస్తే తప్పితే సుహృద్భావ వాతావరణం కలుగజేసే పరిస్థితులు లేవని మనవి చేస్తున్నాను. డొమిసైల్ సర్టిఫికేట్ లేకపోయినా యిక్కడ చదువుకోవాలని కోరిక ఉన్నటువంటి ఉద్యోగస్థుల పిల్లలు ఉన్నారు. వారికికూడ ఈ నాడు కాలేజీలలో సీట్స్ దొరకడంలేదు. డొమిసైల్ సర్టిఫికేట్స్ కావాలి అంటున్నారు. అంటే చాల దారుణమైన విషయమని మనవి చేస్తున్నాను. ఇక్కడ ఉద్యోగాలు చేస్తూ, వాళ్ళ పిల్లలకు చదువు చెప్పించుకోవాలంటే వెంకటేశ్వర యూనివర్శిటికో, ఆంధ్ర యూనివర్శిటికో పంపించే స్థితిలో ఈనాడు ప్రభుత్వం ఉంటే యిది చాల దారుణమైన విషయమని మనవి చేస్తున్నాను. కనీసం కాలేజీ సెపరేట్‌గా పెట్టి దానిని ఆంధ్ర యూనివర్శిటీకో, వెంకటేశ్వర యూనివర్శిటీకో అఫిలియేట్ చేయండి. గాని యిక్కడ చదువుకోవాలని కోరిక ఉన్నటువంటి ఉద్యోగుల పిల్లలకు అన్యాయం చేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయంలో వెంటనే శ్రద్ధ తీసుకొని ఉత్తరువులు జారీ చేయాలని మనవి చేస్తున్నాను. కన్సిడర్ చేస్తాము అంటే గాప్ అయిపోతుంది. అప్లికేషన్స్‌కు టైమ్ అయిపోయింది. కన్సిడర్ చేస్తామనే పద్ధతిలో కాకుండా ఈ విషయంలో వెంటనే చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*re* : Non-admision of diploma-holders working in public undertakings to the part-time degree course in Nagarjuna Engineering college.

Sri C. V. K. Rao :–These are employees in public undertakings and they hold a diploma and now they want to study. Whatever may be the concessions, whatever may be the special considerations for any group or section, there need be no bar as far as the Government is concerned on any principle on any student whatever not to permit them to pursue part-time degree courses in the Nagarjuna Engineering College. That is my plea. My plea is that the Government should protect the rights of its own people, of its own employees. Let the Government allow them to study.

Sri P. V. Narasimha Rao :—Admission to part-time degree course in Engineering in Nagarjuna Engineering College, the intake of which has been fixed at 60, is generally restricted to the candidates who are domiciles of Telangana for the reason that this institution is covered by the Regional Committee Order according to which the Regional Committee makes rules for admissions to the Educational Institutions in the Telangana Area. That, the hon. Members already know. Further, there is a similar course already being conducted at the Andhra University Engineering College, Waltair. It is not as though Nagarjuna College is the only place where this course is being conducted in the whole State and that there is no other place or instituiton that is conducting a similar course. There are a number of employees of Bharat Heavy Electricals and other Public Undertakings working in the twin cities and domiciles of Telangana Region who possess diplomas seeking admission in the part-time Engineering Course in the Nagarjuna College. But there are some non-domiciles and there has been representation on their behalf that we should do something about them also. I submit, Sir, that the Government have taken up the matter with the Andhra Pradesh Regional Committee and in consultation with them we are considering to explore the possibility of increasing the intake by about 20. అందుకని ఆ స్టేజ్‌లో యున్నది. వారిని కన్సల్ట్ చేస్తున్నాము. వారు ఒప్పుకోవడం జరిగినట్లయితే యింకా 20 సీట్లు పెంచడానికి ప్రయత్నం చేస్తాము. The present intake may have to be increased.

Sri C. V. K. Rao :—Is it Andhra Pradesh Regional Committee

Sri P. V. Narasimha Rao :—It is Andhra Pradesh Regional Comittee for the Telangana Region. I am technically correct.

శ్రీ ఆర్. మహానంద :—డొమిసిల్ 10 సంవత్సరముల సర్టిఫికేట్ లేకుండానే వారికి పర్మిషన్ యిచ్చి కొంతమంది యిక్కడ ఉన్నటువంటి వారు చేరి చదువుకొంటున్నారుగదా. అది విత్‌డ్రా చేయవలసిన అవసరం ఏమి యున్నది.

శ్రీ పి. వి. నరసింహారావు :— ఇదివరకు చదువుకొంటున్న వారిని వద్దని అనము గాని రీజినల్ కమిటి వారికి నిర్ణయం యివ్వడానికి అధికారం యున్నది. రూల్స్ ప్రకారం జరగడం లేదని, ఎక్కడైనా ఉన్నట్లయితే చెప్పడానికి వారికి

అధికారం యున్నది. We are always in touch with them. So, we have to take that discision.

శ్రీ ప్రగడ కోటయ్య :—1963లో మొదటిసారిగా బి. ఇ. డిగ్రి కోర్స్ ఇక్కడ ఏర్పాటు చేశారు. సర్వీసెస్‌లో గాని పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లో ఉన్నటువంటి డిప్లొమా హోల్డర్స్‌కు చాల స్పష్టంగా చెప్పారు. The courses are open to domiciles of Telangana and others in the ratio of 1 : 2. 63 నుంచి 66 వరకు ఆ విధానాన్ని అవలంభించి తెలంగాణ నాన్ తెలంగాణ అనే బేధంలేకుండా 1 : 2 రేషియోలో అందరు చదువుకోడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు ఆకస్మాత్తుగా రీజినల్ కమిటీ కలలోకి ఏదైనా వచ్చి దానిని మీకు అందచేస్తే దానిని మీరు అంగీకరిస్తూ పోవడమేనా ? ఇందులో జరుగుతున్న అన్యాయం ఏమిటి? ఆంధ్ర ప్రజలకుగాని, తెలంగాణేతరులకు గాని జరుగుతున్న అన్యాయం ఏమిటి అనే విషయాన్ని నామమాత్రంగా ఆలోచించే విచక్షణకూడ ఈ ప్రభుత్వానికి లేకుండా పోయేటట్లుగా ఉంటే ఆంధ్రదేశాన్ని మీరు కావాలని చేతులారా చీల్చడం తప్ప ఇంకొకటి ఏమి చేయలేరని మనవిచేస్తున్నాను. ఏమిటి ఈ విధానం ? రీజినల్ కమిటీ వారి స్వంతసొత్తా ? మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఆదాయం నుండి కావలసిన ధనాన్ని హైదరాబాద్‌లో ఉన్న ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సమస్తానికి ఖర్చు పెడుతూ, అది 2 : 1, లేకపోతే 1 : 2 పి దయ వచ్చినట్లు ఖర్చు పెడుతూ అందులో కనీసం హైదరాబాద్‌లో ఉన్నటువంటి నాన్ తెలంగాణ వారికి డిప్లొమా హోల్డర్ అయి ఉండి ఆయన బి. ఇ. డిగ్రి సంపాదించుకోడానికి సావకాశం ఇవ్వము, 63 నుంచి యిచ్చాముగాని ఇప్పుడు తెల్లవారేసరికి మాకు కల వచ్చినది అని అంటే అది న్యాయం కాదు. మీరు కావాలని చేతులారా ఆంధ్రదేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, యీ పొలిటికల్ ఉపన్యాసానికి నే నేమి సమాధానం చెప్పగలను ! We are bound by the Regional Committee Order as much as the Regional Committee. There can be no two opinions about it..

Sri Pragada Kotaiah :—On what considerations are you bound by the decisions of the Regional Committee?

Sri P. V. Narasimha Rao :—By a Presidential Order.

Sri Pragada Kotaiah :—You are dealing with people. You cannot go on according to mere rules .

Sri P. V. Narasimha Rao :—So far as this matter is concerned we are entirely bound by the Rules made by the Regional Committee not only in regarding to Medical Colleges and Engineering Colleges, but in respect of all institutions. There is nothing new about it. I am trying to submit to the House that although there is hardship here we are trying to solve it in consultation with the Regional Committee. There is absolutely nothing to be excited about because

excitement is uncalled for. I have submitted that we are in consultation with the Regional Committee. We are trying to convince them that there is a hardship likely to be caused. So, without causing inconvenience or any hardship to the Telangana people, we are going to increase the intake. There is no need to go into extraneous matters.

## PAPERS LAID ON THE TABLE

### ANNUAL ADMINISTRATION REPORT, 1967-68 OF THE A. P. STATE TRANSPORT CORPORATION

The Minister for Transport (Sri M. N. Lakshminarasiah) :—I beg to lay on the Table a copy of the Annual Administration Report 1967-68 of the Andhra Pradesh State Road Transport Corporation as required under sub-section (3) of Section 35 of the Road Transport Corporation Act, 1950 (Central Act 64 of 1950).

### AMENDMENT TO SUB-RULE (1) OF RULE 3 OF THE A. P. HINDU MARRIAGES REGISTRATION RULES, 1965.

The Minister for Home (Sri J. Vengal Rao) :—I beg to lay on the Table a copy of the Notification issued in G. O. Ms. No. 1044 Home (General-A) Department dated 2-8-69 and published at page 316 of the Andhra Pradesh Gazette Rules Supplement Part II dated 21-8-69 amending sub rule (1) of Rule 3 of the Andhra Pradesh Hindu Marriages Registration Rules, 1965, as required under sub-section (3) of Section 8 of the Andhra Pradesh Hindu Marriages Act, 1955.

Mr. Chairman :—Papers are laid on the Table.

## BUSINESS OF THE HOUSE

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—అధ్యక్షా, జనరల్ డిస్కషన్ ప్రారంభమయ్యే ముందు ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకురావలసిన అవసరమున్నది.

మిస్టర్ చైర్మన్ :—జీరో అవర్ అయిపోయింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—నేను ఎక్కువ సమయం తీసుకోను. మీరు ఎంత సమయం ఇస్తే ఆ సమయంలో ముగిస్తాను. తప్పకుండా ఒక విషయాన్ని ఈ సందర్భంలో మీ దృష్టికి తీసుకురావలసిన అవసరమున్నది. ఈ గన్‌పార్క్ నుండి ఇంతవరకూ పోలీసును విత్‌డ్రా చేయలేదు. ఆ స్టోన్ విషయంలో—ప్రజాసమితి నుంచి ఒక ఎనౌన్స్‌మెంటు చేశారు. దినం ఇద్దరు కౌన్సిలర్సు వచ్చి—యాజ్ ఎ ప్రొటెస్ట్ చేస్తారు — అక్కడ దానికి పరిగణన ఇచ్చే విషయమై ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది ?

మిస్టర్ చైర్మన్ :—హోం మినిస్టర్‌గారు లేరు, తరువాత రెయిజ్ చేయండి.

## THE ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71.

### GENERAL DISCUSSION

శ్రీ పానుగంటి పిచ్చయ్య (పాల్వంచ) :—అధ్యక్షా, మా దగ్గరవున్న బూర్గంపాడు, ఎల్లెందు కొత్తగూడెం ఇవి కోయప్రాంతాలు, కోయవారలు ఉండేప్రాంతాలు, పేరుకు దొరలేగాని, చాలా బీదవాళ్లు, మగవాళ్లు గోచి పెట్టుకుంటారు, ఆడవాళ్లకు సరిగా బట్టలే ఉండవు. అడవులలో దేవారు మొదలైన ఆకులు, గడ్డలు తింటూ బ్రతుకుతున్నారు. ఈ కోయలగూర్చి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరమున్నది. వారి ఇబ్బందులనుగూర్చి ప్రభుత్వం వెంటనే ఆలోచించవలసి ఉన్నది. ఎందుకంటే కోయలు చాలా అమాయకులు; వారు పెట్టుబడిదారులవలన నాశనం అయిపోతున్నారు. తమ రెక్కల కష్టంతో, రాత్రింబగళ్లు భూమి దున్నుకుని వారి కృషిచేత జీవించే దొరలు. దొరలు అంటే—పట్టణాలలో భోగభాగ్యాలు అనుభవించే దొరలు ఉంటారు, వారు వీరుకాదు. పిట్టలు, పక్షులు, పశువులు, పెట్టుబడిదారులు, పటేల్‌పట్వారీలు, చాకలి, మాదిగ, మంగలి ఈ విధంగా, చీమదోమ దగ్గర నుంచి పశుపక్ష్య మనుషులు వీరి కష్టాన్ని అనుభవించే ప్రాణులు, ప్రభుత్వం వీరికి కావలసిన సౌకర్యాలగూర్చి పట్టించుకోవలసిన అవసరమున్నది. వీరు మొట్టమొదట పెట్టుబడిదారుల వలన నాశనమైపోతున్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే—ఈ మూడు తాలూకాలకు, మా పాల్వంచ రాజుగారు ఉండేవారు; ఆయన పరిపాలనలో—ఈ పన్నాలాల్ శంభూనాథ్ ప్రతి మార్వాడీ, నోటురాయించుకుని కొంత ఇచ్చి, తరువాత ఎనిమిది లక్షలకు దావావేసి, డిక్రీ తీసుకుని ఆయనకు ఉన్న ఆస్తినంతా సర్వనాశనం చేశాడు. ఇవాళ వారికి చిప్పెడు భూమిలేదు. ఆయనగాని, ఆయన కుటుంబ సభ్యులుగాని, ఎవరయినా చనిపోతే పాతి పెట్టడానికి కూడా భూమిలేదు. రాజా పరిస్థితే ఆ విధంగావుంటె, ఇంక అక్కడ సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఆలోచించండి. కోయలు పెట్టుబడిదారులవలన నాశనం అయిపోతున్నారు. ప్రభుత్వం వీరి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి వుంది. గండికోళ్ల, సాతివాగు, లింగ సముద్రం, తెల్లవాగు, యీ మొదలైన ప్రాజెక్టు అక్కడ కట్టాలి. లక్ష, రెండు లక్షలకు మించని ప్రాజెక్టులు ఇవి. ఇంతవరకూ ప్రభుత్వం ఒక చెరువుగాని, కుంటగాని తీసినదిలేదు. అమాయకులైన, యీ గోచీ పెట్టుకుని, శరీరకష్టంతో బ్రతికే, పెట్టుబడిదారులవలన నాశనమవుతున్న ఈ కోయల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అక్కడ అవసరమైన కార్యక్రమాలను వెంటనే చేపట్టవలసినదిగా మీద్వారా ఆర్థికమంత్రిగారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకువస్తున్నాను. తమరు సమయం ఎక్కువలేదంటున్నారు కాబట్టి, తక్కిన విషయాలు డిమాండ్సు వచ్చినప్పుడు చెబుతానని మనవిచేస్తూ ఇప్పుడు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. లక్ష్మీనరసింహారావు (జగత్యాల) :—అధ్యక్షా, ఈ బడ్జెట్ కాంగ్రెస్‌లో స్ప్లిట్ వచ్చిన తరువాత, బొంబాయి కాంగ్రెసు సమావేశంలో సోషలిజం అని ఏదో పెద్ద నినాదాలు ఇచ్చిన తరువాత, ఒక ప్రోగ్రాం చాకౌట్ చేసిన తరువాత, ఈ వచ్చే బడ్జెట్‌లో కొత్త విషయాలు వుంటాయని, ఆసక్తి కలిగించే విషయాలుంటాయని, ప్రజలకు మేలు కలిగించే విషయలుంటాయని, ఆశించాము. కాని, అటువంటివేమీ లేవు. లాండ్ రిఫార్మ్స విషయమై చెబుతూ—సీలింగ్ యాక్టును అప్లయి చేసి,

ఆ భూములు తీసుకొనేదానికొరకు యాభై లక్షలు కేటాయించామని మాత్రం చెప్పబడింది. ఈ కేటాయింపబడిన యాభై లక్షలకు ఎంతభూమి వస్తుంది? దానివలన వచ్చే ఆ భూమిని పేదలకు పంచిపెడతారా? అదీ అనుమానాస్పదమే. నిన్న అటువైపు నుంచి కొంతమంది సభ్యులు మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో టాక్సేస్‌లేవు చాలా సంతోషకరం అన్నారు. అందుకు వారు ప్రభుత్వాన్ని చాలా అభినందించారు. కాని అది చాలా పొరబాటు. మనవద్ద ఈ విధానం చాలా పరిపాటి అయిపోయింది. బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు కొత్త పన్నులను వేయకుండా, తరువాత మధ్యలో బిల్లులను తీసుకువచ్చి, వాటిద్వారా పన్నులను వేసేపద్ధతి యీ ప్రభుత్వానికి ఒక అలవాటు అయిపోయింది. అందువలన, ఇందులో టాక్సెస్ ఏమీలేవని వారు సంతోషం వెలిబుచ్చడం వలన ఏమీ లాభంలేదని మనవిజేస్తున్నాను.

అదీగాక, మనం యిందులోని అంకెలు చూచినప్పుడు యివి ఎంతఅవాస్తవికంగా ఉన్నాయో, టేక్సెస్ వేయకపోతే యిది ఎట్లానడుస్తుందో తెలుస్తుంది. 69-70 సంవత్సరపు ప్లానును ప్లానింగ్ కమీషన్ చెప్పినదానికంటే ఎక్కువగా 94 కోట్ల 62 లక్షలకు ఏర్పాటుచేసుకొని, సెంట్రల్ అసిస్టెన్సు 66.87 లక్షలు వస్తుందనుకుంటే ఇప్పటివరకూ 45 కోట్లు మాత్రమే సెంట్రల్ గవర్నమెంటు యిచ్చిందనేది కూడా స్పష్టపడింది. 21 కోట్ల గ్యాప్ 69-70 ప్లానులోనే చూపబడింది. 70-71 సంవత్సరం ప్లానుకూడా—సెంట్రల్ గవర్నమెంటు 56 కోట్ల ప్లాను చేసుకోమన్నారు, సెంట్రల్ అసిస్టెన్సు 43 కోట్లు ఉంటుంది అని చెప్పారు. కాని మేము 77 కోట్ల 39 లక్షలకు చేస్తున్నాము అంటే ఇందులో 21 కోట్ల రూపాయలు ఎక్కువచేసి, ప్లాను వస్తుందని ఎపెట్టు చేసినారు. ఆ డబ్బు ఎక్కడనుంచి వస్తుంది? ప్లానులో చూపించి ఆ డబ్బు విడుదలచేయక, లాప్సు అయిపోయే పరిస్థితులు వచ్చి అసంతృప్తి రావడంతప్ప దీనివల్ల ఉపయోగం ఉండదని అనుకొంటున్నాను. ఇదికాక, యింకొక 15 కోట్ల రూపాయల ప్లానుకూడా స్పెషల్‌గా తీసుకువస్తామని—తెలంగాణా, రాయలసీమ, కోస్తల్ ప్రాంతములో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికోసం తెస్తామని చెప్పారు. ఇందులోనే 21 కోట్ల రూపాయల గాప్ కనబడుతున్నప్పుడు యింకా 15 కోట్లు తెచ్చి అభివృద్ధిపరుస్తామనేది అవాస్తవికమైన విషయంగానే ఉన్నది. ఇది నమ్మదగ్గవిషయంకాదని మనవిచేస్తున్నాను. ఈ బడ్జట్ అంతా అంకెల గారడి. ఇది మోసపుచ్చేవిధంగా వుందితప్ప సామాన్య ప్రజానీకానికి మేలుకలిగే విషయం యిందులో లేదని మనవిచేస్తున్నాను.

తెలంగాణా విషయం ఉన్నది. ప్రతిరోజూ యీ బడ్జటు సెషను ప్రారంభమైనప్పటినుంచి ఏవిధంగా వాదోపవాదాలు జరుగుతున్నాయో, యీనాడుకూడా ఎట్లా జరిగిందో. తెలంగాణాప్రజలలో ఒకరినొకరు కొట్టుకొని, బజారులలోపడే పరిస్థితి — సివిల్‌వార్ తెచ్చే పరిస్థితి ఏవిధంగావుందో మనకు కనబడుతూనేఉన్నది. కొందరు తెలంగాణాకావాలనీ, కొందరు సమైక్యరాష్ట్రం వుండాలనీ అంటున్నప్పుడు ప్రజల అభిప్రాయాలు ఎందుకుతెలుసుకోరు, వారికోరిక ఎందుకుతీర్చరు అని మేము అంటున్నప్పుడు ముఖ్యమంత్రిగారు గవర్నర్ అడ్రస్‌మీద సమాధానం చెప్పేటప్పుడు ఏప్రాంతంలో ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి, ప్రజలంటే ఎవరు, ఏ 30 మందో

చెబితే అదే ప్రజాభిప్రాయం అవుతుందా అని సవాలుచేశారు. వారు చాలా కించపరచే విధంగా మాట్లాడారు. ఇది 30 మంది సమస్యకాదు. ప్రజలందరిసమస్య. నిన్న 30 వేల మందివస్తే వారిముందు ముఖ్యమంత్రిగారు ఉపన్యాసంచేస్తే అది న్యాయం అవుతుందా? కోటి 50 లక్షల ప్రజలు ప్రొసేషనులో వచ్చేటప్పుడు వారికి తప్పుడు మాటలుచెప్పి తీసుకువస్తారని అందరకూ తెలిసినప్పుడు, అది వాస్తవికమైన విషయంగా పరిగణించలేము. ప్రజాభిప్రాయం తీసుకోవాలని మేముకోరుతూ వచ్చాం. కాన్‌స్టిట్యూషను తెలంగాణా ప్రాంతమును గుర్తించినప్పుడు ముఖ్యమంత్రిగారికి తెలంగాణాప్రాంతమంటే ఏమిటో తెలియదా? ముఖ్యమంత్రిగారు నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతంవారు కోరితే వారికికూడా యివ్వాలాఅంటే ఆ ప్రాంతమును ఒక ప్రాంతముగా కాన్‌స్టిట్యూషను గుర్తించలేదు. తెలంగాణా ప్రాంతమును ఒక ప్రాంతముగా గుర్తించింది. కాబట్టి యీ ప్రాంతం అభిప్రాయాలు సేకరించి ఆప్రకారం నడచుకోవాలని మేము కోరుతున్నాము. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలలో ప్రత్యేకంగా ఉండాలనే కోరిక ఎక్కువఅవుతోంది. గన్ పార్కు, సికింద్రాబాదులలో జరిగిన ఉదంతాలు మనకుతెలుసు. అందులో హోం మంత్రిగారు చెప్పేది ఒకటి, ముఖ్యమంత్రిగారు చెప్పేది మరొకటి. ఆర్డర్సును విత్‌డ్రా చేశామని హోంమంత్రిగారు చెబితే చేయలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కార్పొరేషను పొజిషనులో ఉన్న గన్ పార్కులో మేయరును ట్రెస్‌పాస్ చేశారని నిర్బంధంలో ఉంచడం జరిగింది. ఈనాడు పోలీసుబలగం ఉన్నదని, స్టేటు ప్రభుత్వం చేతిలో బలం ఉన్నదని మేయరును నిర్బందంలో పెట్టారు యిక్కడ. కేంద్రప్రభుత్వం తన మిలిటరీబలంతో వచ్చి హోంమినిస్టరును, ముఖ్యమంత్రిని నిర్బంధంలో పెట్టితే మనం ఏమిచెప్పాలి? కాబట్టి యివన్నీ ఆలోచనచేసుకోవాలి. చేతిలో మాకు బలం ఉన్నదను కోడానికి వీలులేదు. కార్పొరేషనులో—ఎలక్టెడ్ బాడీలో తీసుకున్ననిర్ణయం అది. ఫైనాన్షియల్ కమిట్‌మెంటు లేనినిర్ణయం. లా అండ్ ఆర్డరు పేరుతో ప్రభుత్వం యిట్లా చేయడం న్యాయంకాదు. ఎలక్టెడ్ బాడీ యునానిమస్‌గా తీసుకున్న నిర్ణయం అమలుచేస్తుంటే— లా అండ్ ఆర్డరు ప్రాబ్లెమ్ వస్తే లా అండ్ ఆర్డరును కాపాడ వలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. కాని ఆ నిర్ణయం చేసినవారిని నిర్బంధంలో పెట్టడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. పొట్టిశ్రీరాములుగారు మదరాసు రాష్ట్రం నుంచి ఆంధ్రరాష్ట్రమును విడదీయడానికి ప్రయత్నంచేసి వారు మార్టియరు అయ్యారు. వారికి అందరూ స్వాగతంచెప్పారు, మన అసెంబ్లీలోకూడా వారి బొమ్మ పెట్టుకున్నాం అనేకచోట్ల వారి విగ్రహాలు పెట్టుకోవడం జరిగింది. తెలంగాణా కొరకోసం చనిపోయినవారిని గౌరవిస్తామంటే ఎందుకు యీ పద్ధతి అవలంబించారు? ఇక్కడి ప్రజల ఫీలింగ్సు వూండ్ అయ్యే పనులే చేస్తున్నారు.

సర్‌ప్లస్ విషయంలో భార్గవాకమిటీ పెట్టారు. 28 కోట్లని తీర్మానంచేసి, 17 కోట్లు కలిపి 45 కోట్లు అన్నారు. తెలంగాణా రీజినల్ కమిటీనుంచి చొక్కారావు గారు, వాసుదేవరావుగారు, నరసారెడ్డిగారు వీరంతా కలిసి 107 కోట్లు అని సర్‌ప్లస్ నిర్ణయంచేసి ఒక రిపోర్టు యివ్వడంజరిగింది. వాసుదేవరావుగారు యిప్పుడు మంత్రి అయ్యారు. అప్పుడు అంతాకలసి ఆ రిపోర్టు యిచ్చారు. అప్పుడు ఎవరిని మిస్‌లీడ్ చేయడానికి అట్లా యిచ్చారు? ఇప్పుడు ఆపార్టీలో ఉన్నంతమాత్రాన వారు జవాబు

దారీకాగా? ప్రజలను ఆనాడు మిస్‌లీడ్‌చేసి, యీనాడు 28 కోట్లకు ఎట్లా ఒప్పుకోమని చెబుతారో వారే చెప్పవలసివుంటుంది. దీనికి వారిమీదే జవాబుదారీ ఉన్నది. సబ్‌_కమిటీ ఆనిర్ణయం చేసింది. ఆ సబ్‌_కమిటీలోని సభ్యులు యిప్పుడు ఆ పక్షాన ఉన్నారు. రీజినల్‌కమిటీకి పవర్సు ఎక్కువచేస్తే యిది తేలేదికాదు. తెలంగాణాకు సర్‌ప్లసెస్ విషయంలో_ యీ సంవత్సరం 9 కోట్ల రూపాయలు కేటాయించారు. మరలా, 3 కోట్ల 60 లక్షలు అంటే 40% విద్యుచ్ఛక్తికోసం యిచ్చామన్నారు. 3 కోట్ల 60 లక్షలు ఎలక్ట్రిసిటి బోర్డుకు యిచ్చినది లోను మాత్రమే అవుతుంది. ఆ లోను డబ్బు మళ్ళా స్టేటు ప్రభుత్వానికి వచ్చేదిగా ఉంటుంది. దానిని తెలంగాణా సర్‌ప్లసెస్ క్రింద ఎట్లా చూపించగలంగుతారు? అది లోను అకౌంటులోకి రావాలి కాని కాపిటల్ ఎక్స్‌పెండిచరులో డెవలప్‌మెంటు ఖర్చులోగాని, రెవిన్యూ ఎక్స్‌పెండిచరులోగాని తెలంగాణాకురాదు కనుక ఆ 3 కోట్ల 60 లక్షలు 9 కోట్లనుంచి తీసేయాలని మనవిచేస్తున్నాను. కరీంనగరుజిల్లాకు యిచ్చిన కోటి రూపాయలలో 28 లక్షల 59 వేల 338 రూపాయలు మాత్రమే యిప్పటికి ఖర్చుఅయింది. మిగతా 72 లక్షల ఎప్పుడు ఖర్చుచేస్తారో తెలియదు. ఇదంతా సవ్యంగా ఖర్చయ్యేదికాదని, ప్రజలను మభ్యపెట్టడంతప్ప మరొకటికాదని అనిపిస్తున్నది. విద్యుచ్ఛక్తికోసం కేటాయించిన 40 లక్షలలోనూ 3 లక్షల 78 వేల రూపాయలు మాత్రమే ఖర్చుఅయినదని మనవి చేయడానికి నేను విచారపడుతున్నాను. పార్టు ఎ. లిస్టు ఆపి, పార్టు బి లిస్టులో ఫేవరిజం చూపించి, అవి పూర్తిచేయండి అని ప్రభుత్వం యిచ్చిన ఆదేశాలు దారుణంగా ఉన్నాయని, యీ డబ్బు సక్రమంగా ఖర్చుఅయి, అభివృద్ధిఅయ్యే మార్గం కనుపించడంలేదని మనవిచేస్తున్నాను. తెలంగాణాలో ప్రతిజిల్లాలోనూ యీ కోటి రూపాయలు ఖర్చుకాదని నార్మల్ ఫండ్సు ఫ్రీజ్ చేశారని చెప్పవలసివుంటుంది. నేను యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ జి. సత్యనారాయణరావు (ఎల్లందు) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను సమర్థించలేకపోతున్నాను. ఈ బడ్జెటు జాగ్రత్తగా ఆలోచించినట్లయితే మనం అనుకునే సామ్యవాద సిద్ధాంతానికి పూర్తిగా భిన్నంగా ఉంది. ప్రజా శ్రేయస్సును కాని సామ్యవాదాన్ని కాని మనం దృష్టిలో పెట్టుకున్నప్పుడు కొన్ని మెజరింగ్ రాడ్స్ ఉండాలి. ప్రజలకు ఎంతగా ఉపాధి కల్పించబడింది. ఎన్ని ఉద్యోగాలు కల్పించబడ్డాయి. టాక్సెస్ లేకుండా ఉందా, ఉంటే ఏ విధంగా వేసారు అనేవి మనం చూచినట్లయతే ఈ బడ్జెటు పూర్తిగా ప్రజా వ్యతిరేకంగా ఉందని తమ దృష్టికి తెస్తున్నాను. రెండవ పేజిలో ".In respect of employment, the reduced investment levels in the State and Central Plans and the lower investments in the private sector have necessarily led to a dimunition in the employment opportunities." అన్నారు. దీనిని బట్టి ఉద్యోగ అవసరాలు పూర్తిగా తగ్గించబడ్డాయని తెలుస్తున్నది. ఒకవైపు రిట్రెంచిమెంటు జరుగుతున్నది, మరొక వైపు గ్రాడ్యుయేట్సు, పోస్టు గ్రాడ్యుయేట్సు ప్రతి సంవత్సరం ఎక్కువై పోతున్నారు. ఉద్యోగ వసరులను మాత్రం ఎక్కువ చేయడానికి బదులు తగ్గించబడ్డాయని అంటున్నారు. టాక్సెస్ లేవని చెప్పినారే కాని అది పూర్తిగా ప్రజలను మభ్యపరచడానికి చెప్పినదే తప్ప మరేమీ కాదు. పేజి 23 లో

"There are no taxation proposals in the Budget. But this should not make us feel complacent. No doubt additional revenues are expected to be realised due to the scrapping of prohibition in Andhra area, But our needs are ever growing and unless we prefer to remain state, we have to explore fresh avenues of faxation to fulfil the commitents to the people. The Fifth Finance Commission recommended the reexamination of the scheme of levy of additional excise en Textiles. Sugar and Tobacco." అన్నారు. అంటే పొగాకు మీద వస్త్రాలమీద పంచదార మీద ఐదవ ఫైనాన్సు కమిషను వారు రికమెండు చేసిన ప్రకారం టాక్సు వేయడానికి ఆలోచిస్తున్న ధోరణి స్పష్టంగా కనిపిస్తున్నది. సామాన్య ప్రజానీకంపై ఇంకా టాక్సెస్ పడితే దుర్భరమైన బరువు అవుతుందితప్ప ఇంకేమీ కాదు. ఇటి పరిస్థితులలో ఇది ప్రజానీకానికి ఏ విధంగాను శ్రేయస్కరంకాదని చెప్పకతప్పదు. వ్యవసాయరంగం తీసుకుంటే ఉత్పత్తి పెరిగే బదులు తగ్గిపోతున్నది. 1964-65 లో 75.82 లక్షలటన్నులుంటే 1968-69 లో 55.68 లక్షల టన్నులకు దిగిపోయింది. ప్రకృతి మనకు అనుకూలంగా లేకపోయినా, మనం అనుసరించే పాలసీ వ్యవసాయదారునికి అనుగుణంగా లేకుండా ఉంది. పరిశ్రమల విషయంలో ఓకేషన్ పద్ధతి ఏదో చెప్పారు. ప్లాను విషయం తీసుకుంటే చాలా అన్‌సర్టెన్‌గా ఉందని చెప్పారు. ఇదంతా పూర్తిగా ప్రజానీకాన్ని మభ్యపెట్టేట్లా ఉందని చెప్పకతప్పదు. ప్రతి దినం ప్రజానీకం అవసరాలు పెరుగుతుంటే బడ్జెటు తగ్గిపోతోంది. 1969-70 లో రు. 87.50 కోట్లు ఉంటే 1970-71 కి 77.39 కోట్లు మాత్రమే చూపించారు ప్రజానీకం అవసరాలు పెరిగిపోతుంటే ప్లాను తగ్గిపోతున్నది. పేజి 14 లో ఏమి చెప్పారంటే ప్లానింగ్ కమిషను 56 కోట్లు మాత్రమే సూచించారని అందులో రాష్ట్రం వాటా 13 కోట్లు అని కేంద్ర సహాయం 43 కోట్లు అని అన్నారు. ఇది ఎక్కడ నుంచి తెస్తారో తెలియదు. రాయలసీమ, తెలంగాణాలకు 15 కోట్లు చొప్పున ఇస్తామన్నారు. లెక్కలు చూచుకుంటే రు. 92.39 కోట్లు బడెటు స్వరూపంలో ఉంది. ప్లానింగు కమిషను వారి సూచ్నకు దీనికి తేడా రు. 36 కోట్లు వరకు ఉంది. దీనికి ఎట్లా మీట్ కాదలచుకున్నారో చెప్పలేదు. ఒక వైపు వనరులు 56 కోట్లు అని చెబుతూ బడ్జెటు మాత్రం రు. 77.39 కోట్లు, దీనికి అదనంగా 15 కోట్లు చూపించారు. దీనికి చెప్పేది ఏమిటంటే కేంద్రం మీద ఆధారపడి ఉన్నామని అన్నారు. ఈ విషయంలో గత సంవత్సరం మన అనుభవం ఏమిటో కూడా చూస్తే బాగుంటుంది. 1969-70 లో కేంద్ర సహాయం రు. 66.87 కోట్లు ఉండగలదని ఆశించాము. కాని గత సంవత్సరం వచ్చిన సహాయం 45 కోట్లు మాత్రమే. అటువంటప్పుడు ఈ సంవత్సరం మాత్రం కేంద్రం నుంచి అనుకున్నంత సహాయం వస్తుందని దానిని ఆధారంగా చేసుకుని బడ్జెటు వేసారంటే మభ్యపెట్టడం తప్ప మరేమీ కాదు. ఇటువంటి పరిస్థితులలో ప్లాను ఏ విధంగా విజయవంతం కాగలదు? అదనంగా టాక్సెస్ వేయడానికి లేదని క్లియర్‌గా చెబుతూనే ఉన్నారు. ప్రజలకు కావలసిన ఉద్యోగాలను పెంచలేకపోతున్నాము. వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి కావాలనుకుంటూ వ్యవసాయదారునికి కావలసింది ఇవ్వలేకపోతున్నాం. వ్యవసాయం అనేసరికి ట్రాక్టర్లు కావాలి అంటున్నాము. 5-10 ఎకరాలున్న రైతులు ఎవరూ ట్రాక్టర్లు కోరరు. ప్రభుత్వ వ్యవసాయ విధానం ధనికులైన వ్యవసాయ

దారులను దృష్టిలో పెట్టుకుని నడుస్తున్నది కాని సామాన్య రైతులకు ప్రయోజనకారిగా లేదు. సామాన్య రైతు అదే అరక దున్నుకుంటూ పూర్వపు పద్ధతినే అవలంబిస్తున్నారు. సరియైన వ్యవసాయ పనిముట్లు ఎందుకు ప్రవేశపెట్టరు? సామాన్య రైతాంగానికి అనుగుణంగా మన వ్యవసాయ విధానం లేదని మరొకసారి తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం సామాన్య రైతులు లక్షలమంది తుపానుల కారణంగా సర్వనాశనం ఐపోయారు. ఇలాంటి పరిస్థితులలో క్రాప్ ఇన్స్యూరెన్సు పెడితే ఎంతో ఉపయోగంగా ఉంటుంది. కాకినాడ కాన్ఫరెన్సులో కాంగ్రెసు పార్టీ తీర్మానం కూడా చేసింది. కాని ఇంతవరకు అది రాలేదు. ఒకకోడె దూడ చనిపోతే రైతు వెయ్యి రూపాయిల వరకు నష్టపోతువ్వాడు. కేటిల్ ఇన్స్యూరెన్సు ఎందుకు తీసుకు రాకూడదు? క్రాప్ ఇన్స్యూరెన్సు, కేటిల్ ఇన్స్యూరెన్సు తీసుకురాకుండా రైతాంగానికి ఏదో చేస్తున్నామని చెప్పడం రైతాంగాన్ని మభ్యపెట్టడమే అని ఘంటాపథంగా చెప్పదలచుకున్నాను. తీవ్రమైన తుపానులవల్ల పంట నష్టపోయినప్పటికి ఈ సంవత్సరం రైతులకు శిస్తు రిమిషను ఇవ్వకుండా బ్రిటిషు ప్రభుత్వం పెట్టిన బూర్జువా పద్ధతినే అనుసరించారు. రివెన్యూ పాలసీ మారనంతవరకు రైతాంగానికి శ్రేయస్సు కలుగదని చెబుతున్నాను. అధికోత్పత్తి పేరుతో రైతాంగం బ్రహ్మాండంగా ఫర్టిలైజర్లు వేస్తున్నారు. రిమిషను పద్ధతిలో మాత్రం మార్పు లేదు. ఇరిగేషను విషయం. తెలంగాణాలోని ఖమ్మమెటు జిల్లాలోని పాలేరు వద్ద నాగార్జునసాగరు 15 అడుగులు ఎత్తు తగ్గించడంవల్ల లక్ష ఎకరాలకు నష్టం కలిగింది. ఈ పాలసీని మార్చుకోకపోతే ఖమ్మంమెటు జిల్లాలోని రైతులలో విప్లవం వచ్చేట్లు ఉందని మనవి చేస్తున్నాను. ఎలా కాంపెన్సేటు చేయాలని ఆలోచించవలసి ఉన్నది. పోచంపాడు గురించి ప్రతిపాదన 1956 లోనే ఉన్నప్పటికి 1964 లో మాత్రమే ప్రారంభం అయినది. నాగార్జునసాగర్‌ను దృష్టిలో ఉంచుకుని పోచంపాడు ప్రాజెక్టును తీసుకోలేదు. తెలంగాణాలో 20 లక్షల ఎకరాలు సస్యశ్యామలం కావాలంటే పోచంపాడు ప్రాజెక్టు అవసరం అని కె. ఎల్. రావుగారు చెప్పారు. దానిని 1956 లో ఎందుకు స్టార్టు చేయలేదు. 1964 లో స్టార్టు చేయడంవల్ల చాలా అభివృద్ధి కుంటుపడింది. రివర్ వాటర్ డిస్ప్యూట్ వచ్చిందని పోచంపాడు ప్రాజెక్టును వెనుకకు నెట్టడం జరిగింది. నాగార్జునసాగర్‌ను ముందు తీసుకుని పోచంపాడును 1964 లో తీసుకోవడంవల్ల తెలంగాణాలోని 9 జిల్లాలో 6 జిల్లాలలో 20 లక్షల ఎకరాలు సాగవడానికి బదులు కేవలం 5 లక్షలకు మాత్రమే ఆస్కారం వస్తుంది. రివర్ వాటర్ డిస్ప్యూట్ కమిషను ముందు ఆర్గ్యు చేసి తీసుకురాకపోవడం సవతి తల్లి ప్రేమను చూపించినట్లవుతుంది. ఎడ్యుకేషన్ పాలసీ ఆలోచించేటప్పుడు రిట్రెంచిమెంటు అంటున్నారు. ఎప్పటికీ జూనియరు కాలేజీలా పి. యూ. సీ నా అని రిసెర్చి చేస్తున్నారు కాని గ్రాడ్యుయేటు అయిన వాడికి కాని హెచ్. ఎస్. సీ పాసయిన వారికిగాని స్వయముగా వేయి రూపాయలతో కాటేజి యిండస్ట్రీ పెట్టి సంపాదించే శక్తి కలగడం లేదు. అందుకు అనుగుణంగా విద్యా విధానం మారనంతకాలం నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు. విప్లవం వస్తుంది. నక్సలైట్స్ అంటున్నారు. వారిలో యువకులు గ్రాడ్యుయేట్సు, హెచ్. ఎస్. సీ చదివినవారు ఉన్నారు. చాలా ప్రమాదం

రాబోతున్నది. కనుక విద్యా విధానం మారాలి. తెలంగాణా విషయంలో ఏమీ పరిష్కార మార్గం కనిపించలేదు. లాస్ట్ పేరాలో ఎకానమీ కావాలంటున్నారు. తెలంగాణా ప్రాబ్లెం సాల్వ్ చేస్తేనేగాని రాజకీయ పరిష్కార మార్గం కనిపెడితేనేగాని ఎకనమీ రాదు. కేవలం కోటి రూపాయలు జిల్లాకు ఖర్చు చేసినంత మాత్రాన ప్రయోజనం లేదు. సర్వీసెస్ సర్‌ప్లెసెస్ అంటే ప్రయోజనం లేదు. The are out-dated slogans, Sir. రాజకీయ పరిష్కార మార్గం చేయకుండా ఎకనామి రావాలంటే సాధ్యం కాదు. స్టేట్సు గురించి పునరాలోచన చేయాలి. కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ ఉండాలేమో ఆలోచన చేయాలి. జిల్లాలలో డ్యూవల్ సిస్టం పంచాయతీరాజ్, కలెక్టరు. రెండింటికి సమన్వయం చేయకుండా ఎకానమీ రాదు. ఆర్థికాభివృద్ధి కాదు, వాటిని ఆలోచించాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నారు.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— అధ్యక్షా, బడ్జెటుకు సంబంధించి యిందులో విషయాలన్నీ సమగ్రంగా ఆలోచించడానికి వ్యవధి ఎంతవరకు ఉంటుందో తెలియదు.

మిస్టర్ చైర్మన్ :—15 నిముషాలు తీసుకోండి.

శ్రీ జి. లచ్చన్న :— మెయిన్ అపోజిషన్ లీడరుకు యిచ్చిన టైములో సగం అయినా యివ్వాలి. లేకపోతే అన్ని విషయాలకు న్యాయం చేకూర్చలేరు. అలా యివ్వడానికి వీలు లేకపోతే కూర్చుంటాను. నా టైము కూడా మా పార్టీలో మరెవ్వరికైనా యివ్వండి.

మిస్టర్ చైర్మన్ :—20 నిముషాలలో పూర్తి చేయండి. చాలమంది మాట్లాడవలసిన వారున్నారు.

శ్రీ జి. లచ్చన్న :—ఇప్పుడే రెండు నిముషాలు గడచినవి. అందుచేత 25 నిముషాలు అవసరం అనుకుంటాను. అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు అదర్ బ్యాక్‌వార్డ్ క్లాసెస్ గురించి ఒక వాక్యం చెప్పారు. "The Commission set up to prepare the list of Backward Classes is at the final stages of its deliberations and its report is expected very shortly." అధ్యక్షా, తమకు జ్ఞాపకం ఉండాలి. గత మూడు సంవత్సరాల నుండి చెప్పబడుతున్న పాతపాటే తప్ప కొత్త ఏమీ లేదు. ఈ ఏడాదిలోనే తప్పకుండా బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు తగినటువంటి సౌకర్యం కల్పించడానికి 6 మాసాలలో రిపోర్టు పంపవలసినదిగా ఒక కమిషను అపాయింటు చేస్తున్నామని 1967 సంవత్సరంలో మొట్టమొదట చేసిన ప్రకటన అప్పటినుంచి ఈ కమిషను బ్రతికే ఉంది. రిపోర్టు మాత్రం రావడం లేదు. ఇప్పటికి మూడు సంవత్సరాలు పూర్తయినవి. నిజంగా ప్రభుత్వానికి బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కి సహాయం చేయాలని బుద్ధి పొరపాటున ఏ రాత్రిపూటయినా ఉంటే తప్పకుండా వచ్చే అకడమిక్ యియర్ నుంచి అమలు పెడతాం సౌకర్యాలని చెప్పగలరా? కమిషన్ను రిపోర్ట్సు వస్తాయి. వచ్చే అకడమిక్ యియర్ నుంచి 1970 జూన్ నుంచి బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు యివ్వవలసిన సౌకర్యం ఏవయితే యివ్వదలచుకున్నారో అవి అమలులో పెడతాం అనే మాట పాజిటివ్‌గా చెబితే ఏదయినా బ్యాక్‌వార్డ్ క్లాసెస్ మీద సానుభూతి ఉన్నదని చెప్పడానికి అవకాశం ఉంటుంది. కాని ఈ మాటలవల్ల మాత్రం కాదని మనవిచేస్తున్నాను.

మీకు తెలుసును. మామూలుగా బీదవారి గురించి యిది చేశాము, అది చేశాము అంటారు. తమకు తెలుసును. బీదవారిలో ఎక్కువ మంది బ్యాక్‌వార్డ్ క్లాసెస్, షెడ్యూల్డ్ కాస్ట్స్ హిల్ ట్రయిబ్స్. అదర్ బ్యాక్‌వార్డ్ క్లాసెస్ గవర్నమెంటుయొక్క పాత లెక్కల ప్రకారమే 57% ఉన్నారు. వారందరూ బీదలే. ఆ బీదలకు చదువు కొనడానికి అవకాశం లేదు. చదువుకున్న వారికి ఉద్యోగం లేదు. వృత్తి చేసుకుందా మంటే ఆస్కారం లేదు. అనేక స్కీమ్సు ప్లాన్సు ఉన్నాయి. కాటేజి యిండస్ట్రీస్ ఫర్ బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కోసం అనేక లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు అయినవి. కమ్మరి కో-ఆపరేటివ్ సొసైటీలో కమ్మరి ఉండడు. అధికారుల చుట్టూ తిరిగే పొడుగు చేతుల వారికే లోన్సు దొరుకుతున్నాయి. ఇదంతా ప్రత్యక్ష నిదర్శనం. నిజంగా లాండ్ రిఫారమ్సు గురించి చాలా మాటలు చెబుతారు. తప్పకుండా క్రాష్ ప్రోగ్రాం స్టార్టు చేశామంటున్నారు. ప్రోగ్రాము క్రాష్ అయిపోతున్నది తప్ప అతీ లేదు గతీ లేదు. చూసే దాత లేడు. హరిజనులకు యిండ్ల గురించి సైట్సు యిచ్చాము అన్నారు. ఇండ్లు కట్టడానికి అవకాశం ఉండదు. ఈ విధముగా సవతి తల్లి ప్రేమగా వ్యవహారం చేసే దానికంటె సవ్యంగా చేయాలి. హౌసింగ్ కాలనీస్ గురించి తమకు తెలియనిది కాదు. నగరాలలో చాలవరకు పెంచుతున్నారు. నగరాలలో లోయిన్కం గ్రూపు హౌసింగ్ కాలనీలో లోయిన్కం గ్రూపువారు ఎంతమందిఉన్నారో ఎంక్వయిరీ చేయించి పరిశీలన చేస్తే అందులో లోయిన్కంకి చెందినవారు ఒక్కడూ కనిపించడు. సిఫార్సుల మీద వచ్చినవాడికే దొరుకుతుందితప్ప మిగతావారికి దొరకదు. గ్రామాలలో హౌసింగ్‌గురించి అడిగేవాడు లేడు. గ్రామీణ ప్రాంతాలనుంచి వస్తున్న ఆదాయం ఎక్కువ అయినప్పటికి గ్రామాలలో పెట్టిన ఖర్చు కనిపించదు. చదువుకొనడానికి అవకాశం కల్పించాలి. చదువుకున్నవారికి తినడానికి తిండి దొరికే అవకాశం కల్పించే ఒక విధానం ప్రాక్టికల్‌గా ఆచరణలోకి రావాలి కాని ఉపన్యాసాలవల్ల ప్రయోజనం లేదు. మనకు స్వతంత్రం వచ్చి 23 సంవత్సరాలయినది. పాత పాటలే వింటున్నాం. ఫలితం దక్కడంలేదు. అందువల్ల షెడ్యూల్డు ట్రయిబ్స్ గురించి ఒకమాట చెప్పాలి. షెడ్యూల్డు ట్రయిబ్స్ గురించి నక్సలైట్ ఉద్యమం వచ్చింది. నక్సలైట్సు ఎక్కడెక్కడయితే అట్రాసిటీస్ జరిపినారో, హత్యలు చేసినారో తొందర తొందరగా అక్కడికి పరుగెత్తుతున్నారు. పట్టాలు పంచుతామంటున్నారు. పంచుతున్నారు. వారు ఏమంటున్నారంటే రెండు హత్యలు చేస్తేనే యింత తొందరగా పని జరిగింది, మరికొన్ని హత్యలు చేస్తే ఎంత తొందరగా జరుగుతుందో అంటున్నారు. నిజానికి వి. బి. రాజుగారు మంత్రిగారు ఉన్నప్పుడు శ్రీకాకుళంలో నక్సలైట్సు ఉన్న ప్రాంతం పర్యటన చేసినప్పుడు నన్నుకూడా రమ్మన్నారు. వెళ్లాను. గుమ్మ లక్ష్మీపురంలో పట్టాలు యిచ్చారు. కురుపాంలో మీటింగు జరిగింది. కొన్నివేల మంది హిల్ ట్రయిబ్‌వారు వచ్చారు. గుమ్మలక్ష్మీపురంలో పట్టాలు యిస్తున్నారు, పశువులను పంచుతున్నారు. ప్రక్కనే ఉన్న కురుపాంలో చేయరేం. ఇక్కడ హత్యలు చేయక పోయినందువల్లనే మమ్ములను చూడడం లేదా అని బహిరంగసభలో అడిగారు. ప్రభుత్వ పాలసీ ఎట్లా ఉన్నది. ఎవరైతే రాయి మొగం మీద వేస్తారో వారి సంగతే

ఆలోచిస్తున్నారు. కుయ్యో మొఱ్రో మీరే మాకు రక్షకులు అని చిరకాలం నుంచి నమ్ముకొని ఉన్నవారిని చూడరు. శ్రీకాకుళం జిల్లాలో నక్సలైటు ఉద్యమంతో సహకరించవలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలి. గత 23 సంవత్సరాలనుంచి వారిని కన్నెత్తి చూడకపోయినందువల్ల వచ్చిన పనిష్మెంటు ఇది. ఇప్పుడు చేస్తున్న వ్యవహారము కూడ ఆదరాబాదరాగా చేస్తున్నారు. పశువులను సంతలలో కొని పంచుతున్నారు. ఆ పశువులు దున్నడానికి పెడుతున్నవా లేదా అని చూసే అతీ గతీ లేదు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో వుండే మనకు పౌర రక్షణావకాశాలు వుంటాయి, సౌకర్యాలు వుంటాయి అని మానసికముగా విశ్వాసము కల్గించే విధానము లేదు. దానివల్ల వారు చేసే పని అంతా దండుగ అవుతోంది. దానికి సరియైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. లాండ్ రిఫారమ్స్ గురించి మనవిచేయాలి. భూములు లేనివారికి పంచుతున్నాము అన్నారు. అన్ ఆక్యుపైడ్ లాండ్స్ ఎంతో కేటాయించాలని ఇక్కడనుంచి ఎన్నోపార్లు కోరివున్నాము. పట్టాలు యివ్వవలసిన భూమి 4 లక్షల ఎకరాలు వుంది, 10 లక్షల ఎకరాలు వుంది అని పాట పాడుతున్నాడు తప్ప ఆక్రమణలో లేకుండా నిజముగా యివ్వడానికి వీలైన భూములు ఎన్ని వున్నవో కేటాయించండి తాలూకా వారీగా అంటే దానిని గురించి తగిన చర్య తీసుకొనడము లేదు. గవర్నమెంటు స్వాధీనములో వుండి పోయినది తప్ప మిగిలినది నాకు తెలిసినంతవరకూ నూటికి 90 వంతులు ప్రక్కనవున్న బలవంతులైన మోతుబరులు ఆక్రమణ చేసుకొని దున్నుకొంటున్నారు. బి. మెమోలు ఎవరి పేరనో కట్టిస్తారు. బి. మెమో కట్టినవారి పేర పట్టా శాంక్షను అయిన మూడవ రోజే క్రియచీటీ వ్రాయించుకొంటారు. బి. మెమో ఒక అనాథుని పేరన వుంటుంది. కాని పట్టా ఈ నాథునికే క్రియచీటీ అవుతుంది. ఇది వాస్తవ పరిస్థితి. ఇది రెవెన్యూ మినిష్టరుగారికి బాగా తెలుసు. ఆర్థిక మంత్రిగారికి బాగా తెలుసు. భూములులేని పేదలకు అవి చేస్తున్నాము, ఇవి చేస్తున్నాము అని ఆశ పెడితే, వారి తాలూకు సహకారము వస్తుందని ఆతృతతో మాట్లాడితే అది నిరుపయోగము. ఈ రోజున ఎంత భూమివుంది? ఎంతమందికి యివ్వగలరు? భూములు లేనివారు ఎక్కువగా వున్నారు. భూములు లేని పేదవారికి భూములు పంచిపెడితే మనిషికి ఒక అంగుళము వస్తుందా? ఎంతమందికి యివ్వగలుగుతాము? మిగిలిన తిండిలేని పేదలకు మార్గము ఏమిటి? కాటేజి ఇండస్ట్రీస్ని గ్రామీణ ప్రాంతాలలో డెవలప్‌చేసే అవకాశం వున్నదా? కుటీర పరిశ్రమలు డెవలప్ చేయడానికి అనేక సంస్థలు పెట్టారు. అనేక కార్పొరేషన్సు పెట్టారు. గ్రామాలలో వుండి చేతి పరిశ్రమలపైన ఆధారపడి బ్రతుకుతున్నవారికి ఎంతమందికి ఉపాధి కల్పించగలిగాము అనేది సర్వే చేయగలరా ఆ లెక్కలు యివ్వగలరా? మీరు ఖర్చు పెడుతున్న ప్రజల సొమ్ము వారికి ఎంతవరకు దక్కుతున్నదనే ఆలోచన లేకుండా పోతున్నది. లాండ్ రిఫారమ్స్‌కి సంబంధించి గ్రామాలలో కమిటీలను వేశారు. క్రాష్ ప్రోగ్రామ్ స్టార్టు చేస్తామని గ్రామ సర్‌పంచ్, వి. యమ్, మెంబర్సుతో గ్రామ కమిటీలను వేశారు. తహశీల్దారు ఆ గ్రామ కమిటీతో సంప్రదించి భూములు పంచాలని అన్నారు. నాకు తెలిసినంతవరకు ఏ గ్రామములో కూడ గ్రామ కమిటీలు సమావేశాలు కాలేదు. దీనిని పిలిచే అధికారము ఎవరిదో తెలియదు. ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే పద్ధతిలాగ సాగిస్తున్నారు.

అది సవ్యమైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. భూములులేని పేదలు వస్తే సంజీవ రెడ్డిగారు కూడ మహజర్లు తీసుకొని ఆశీర్వదించి పంపినారు. వారు చేయగలిగిన పని ఏదో చెప్పమనండి. చెబుతున్న మాటలే చెపుతున్నందువల్ల లాభము లేదని మనవి చేస్తున్నాను. లాండ్ రెవెన్యూ ఆక్టు పైన గవర్నమెంటుకు గౌరవము లేనప్పుడు దానిని ప్రజలు గౌరవించవలసిన అవసరము ఏమి వున్నది ? శిస్తు వసూలు చేసే టప్పుడు డిమాండు నోటీసు యిచ్చి వసూలు చేయాలని మనము చట్టములో చేసు కొన్నాము. కాని డిమాండ్ నోటీసు యివ్వడము లేదు. వారము రోజుల క్రితము మా తహశీల్దారుతో మాట్లాడితే వారు ఈ డిమాండు నోటీసు యివ్వవలసిన బాధ్యత వారికి లేదని, నోటిఫై చేస్తే చాలునని వాదించారు. చట్టము తీసి చూపించండి అని అడిగాను. ఏ వ్యక్తి దగ్గర శిస్తు వసూలు చేయాలో వారికి నోటీసు అందాలని స్పష్టముగా వున్నది. తొందరలో చట్టము తీసుకుని రావడము మరచిపోయాను. జప్తు విషయములో కూడ దిక్కూ మొక్కూ లేదు. అరాచకము నడిచిపోతున్నది. రెవెన్యూ మినిష్టరు గారు ఎక్కడ మాట్లాడిన రైతులగురించి మాట్లాడతారు. వారికి రాత్రి పగలు రైతులు వారి యోగక్షేమాలు తప్ప మరొకరు కన్పించరు. ఆయన మంత్రిగా వుండి రైతుల గురించి బాధ పడుతూ వుంటారు. రైతులందరూ ఎప్పుడూ వారిని జ్ఞాపకము పెట్టు కొనాలని మాట్లాడుతూ వుంటారు. అన్యాయాలు చేసేది ఎవరు ? గవర్నమెంటుకాదా ? ఆయన గవర్నమెంటులో భాగస్థుడు కాదా ? ఈ రోజున ఆయన రెవిన్యూ మినిష్టరు కావచ్చును. ఏ మంత్రి అయినా కాని సమిష్టి బాధ్యత వున్నది కదా ? అక్రమము జరుగుతూవుంటే జరగడానికి వీలులేదని చెప్పే అధికారములో వుండి అన్యాయము జరుగుతున్నదని మాటలు చెప్పినందువల్ల ప్రయోజనమేమిటి ? వరుసగా 3, 4 సంవత్సరాలు పంటలు పోయినవి. డ్రౌట్ అని డిక్లేర్ చేసి శిస్తు మాఫీ చేస్తే ఇప్పుడు జబర్దస్తీగా వసూలు చేసి పాత సంవత్సరాలకు జమ కడు తున్నారు. ఇంతకన్న దుర్మార్గము, దోపిడీ, ద్రోహం ఏమైనా వుంటుందా ? నా దగ్గర కేసులు వున్నవి. మా తహశీల్దారుకు యిచ్చాను. పాలవలస మొదలైన గ్రామాల గురించి యిచ్చాను. డ్రాట్ వచ్చి 4 సంవత్సరాలు పంటలు పోతే ఈ సంవత్సరము మూర్పుడు కాకపూర్వమే పొలంమీదనే క్రాప్ ఎటాచ్‌మెంట్ ఎంత ఘోరమో చూడండి. కలెక్టరును అడిగితే బోర్డునుంచి ఆర్డర్సు వస్తున్నవి అంటు న్నారు. బోర్డు మెంబరును అడిగితే వారు ఆర్డర్సు యివ్వలేదని అంటారు. ఈ ప్లాను యొక్క రహస్యము ఎక్కడ వున్నదో నాకు తెలియదు. ఇటువంటి అరాచకపు పనులు చేయడం న్యాయము కాదని మనవి చేస్తున్నాను. నాగార్జునసాగర్ కెనాల్సు సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసు బెజవాడలో వున్నది. దాని బ్రాంచీలు నంది గామలో ఒకటి, జగ్గయ్యపేటలో ఒకటి వున్నట్లు వున్నవి. ఈ రెండు సబ్ డివిజన్స్ ఎత్తివేయాలని ఆర్డర్సు జారీ అయినవని వీటిని తెలంగాణా ప్రాంతానికి తరలిస్తారని, బెజవాడలో వున్న సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసు కూడ మూసివేయడానికి ఆర్డర్సు పడినవని, త్వరలోనే మూతపడుతుందని స్పష్టముగా తెలిసినది. దీనిలో వున్న చిదంబర రహస్యం ఏమిటి ? తెలంగాణాకు చేయవలసిన ద్రోహాన్ని చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకొనటానికి మీరు ఏమి ప్రాయశ్చితం చేసుకొన్నా నాకు అభ్యంతరం లేదు. కాని అమాయకులైన ఆంధ్రప్రజలను వస్తువడుకోబెట్టి ద్రోహం

చేస్తామంటే మాత్రం వారు సహించరని మనవి చేస్తున్నాను. అది చాలా దుర్మార్గం. తెలంగాణా నిధులు 28 కోట్లో. 48 కోట్లో, ఏవిధంగా ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పమంటే ఎందుకు చెప్పరు ? ఎవరు తిన్నారో చెప్పమంటే ఎందుకు చెప్పరు ? ఆంధ్ర ప్రజలు దోచుకున్నారని తెలంగాణాలో తెలంగాణా నాయకులు తెలిసీ తెలియక కేకలు వేస్తుంటే తెలంగాణా ప్రజలు నిజమని నమ్ముతున్నారు. నందిగామ తాలూకాలో కెనాల్ వర్క్ చేస్తున్న ఆఫీసులు ఎందుకు మూసివేయువలసి వచ్చింది ? అది నిజమే అయితే ద్రోహం చేయటం కాదా అని అడుగుతున్నాను. వంశధార గురించి చాలా చక్కని, తీయని మాట చెప్పారు. ఆక్కడ బడ్జెటులో ఎలాట్‌మెంటు లేదు. వంశధార ప్రాజక్టు అని నినాదం పుట్టిన 100 సంవత్సరాల తరువాత నాకు తెలిసినంత వరకు గత జనవరి 20 వ తేదీన గవర్నమెంటు ఫస్టుఫేజ్ ఎస్టిమేషను రిపోర్టు టెక్నికలు శాంక్షన్‌కు పంపించినట్లు తెలుస్తున్నది. అది టెక్నికల్ శాంక్షన్ కావాలి. బడ్జెటులో ఎలాట్‌మెంటు లేదు. బడ్జెటులో ఎలాట్‌మెంటు చూపకపోతే 4 వ ప్రణాళికలో చేర్చరు. అసలు 4 వ ప్రణాళిక మనం బ్రతికి వుండగా చూస్తామో లేదో. 4 వ ప్రణాళిక పీరియడ్‌లో 3 సంవత్సరాలయి 4 వ సంవత్సరంలో వున్నా అది చూస్తామో లేదో తెలియదు. బడ్జెటులో అన్నిటికి ఎలాట్‌మెంట్ చూపించి వంశధారకు ఎలాట్‌మెంటు చూపకుండా శాంతి శాంతి అంటే వంశధార ఎక్కడ్నుంచి పుడుతుంది ? ఢిల్లీ వెళ్ళినప్పుడు వారితో డిస్కస్ చేశాము. నాగపరెడ్డిగారితో వెళ్ళినప్పుడు కేంద్రమంత్రులతో చర్చిస్తే మీరు ఎలాట్‌మెంటు చూపించండి, తప్పకుండా ఇంక్లూడ్ చేస్తామనివారు నా ఎదుట చెప్పారు. కాని ఇక్కడ ఎలాట్‌మెంటు లేదు. విజయభాస్కరరెడ్డిగారు కోయంబత్తూరు సరుకుదాచి వుంచి చేయరేమో కాని పుస్తకాలలో మాత్రం కన్పించదు. వనసనందివాడ రిజర్వాయరు, నాగావళి రిజర్వాయరు కట్టిస్తాము అన్నిటికి పనికి వస్తుందని అంటున్నారు. వనసనందివాడ పనసగడ్డలో పడింది. వెనుకటి మంత్రులు పునాదిరాళ్ళు వేశారు. కొందరు స్వర్గస్థులయ్యారు. కొందరు బ్రతికి వున్నారు. పునాదిరాళ్ళు సమాధిరాళ్ళుగా మారాయి. నేడు రాజకీయాలు ముదురుపాకంలో పడ్డాయి. కాంగ్రెసు పార్టీ రెండు ముక్కలై ఒక ముక్క అపొజిషన్‌లోకి వస్తే అపొజిషన్‌లోని వారిని కాజేయటం దుర్మార్గం. ఇందిరాగాంధి అంతరాత్మ ప్రేరణతో ఎన్నికైనవారు మరో పార్టీలో చేరటం మహాపాపం, దుర్మార్గం అని అక్కడ కాకిగోల పెడుతుంటే ఇక్కడ వారి అంతరాత్మ భక్తులు చేస్తున్నది ఏమిటి ? దానిలో చేతులు పెట్టటం, దీనిలో చేతులు పెట్టటం. వెనుకటి చరిత్ర మరచిపోకండి. భూమి గుండ్రంగా వుంది. హిస్టరీ రిపీట్ అవుతుంది. నాకు పర్మిటుదార్లు కన్పించటం లేదని సంజీవరెడ్డిగారు గోలపెడుతున్నారు. పర్మిటుదార్లను చుట్టుపెట్టుకొని అధికారంలోకి వస్తే అధికారంలో వున్నవారి దగ్గరే వుంటారు. పొడుగు చేతులు కన్పించటం లేదని ఘోష పెడితే ఏమి లాభం ? మొన్నవారితో అన్నాను. మాకు నామం పెట్టటానికి మీరు మంత్రాలు వేశారు. ఇప్పుడు మీకే నామం పెట్టాం అని. నేను మనవి చేసేది స్థూలంగా వున్న ఈ ఫిజికల్ మెజారిటీ క్రింద ఇతర పార్టీలను చీలదీసి, ద్రోహం చేసి, ఆశపెట్టి, లాక్కొందాము అనే దుర్బుద్ధితో మీరు సాధించుకొంటే మీలో ఒక భాగమైన సంజీవరెడ్డిగారికి పట్టినగతే మీకూ తప్పక పడుతుంది. కనుక పొలిటికల్ డిబాచరీ కట్టి పెడితే మర్యాదగా

వుంటుంది. 1972 వరకు మర్యాదగా బ్రతకండి. జిల్లాలకు వచ్చి మీకు ఏదైనా కావాలంటే మాతో చెప్పండి, మావాడు మాతో కలవడు అని చెప్పటమేనా మీ కార్యక్రమం? ఇంతకంటె నీచమైన, క్షుద్రమైన పని మరొకటి వుందా? తెలంగాణా గురించి అనేకసార్లు మాట్లాడుకొన్నాము. ఇటీవల జరిగిన సంఘటన అందరకూ తెలుసు. ప్రొహిబిటరి ఆర్డరును ఎవరైనా ఉల్లంఘిస్తే ఎవరైనా సరే ఊరుకోమని వీరావేశం చూపించారు. హైదరాబాదులో ప్రజలను రెచ్చగొట్టారు సికింద్రాబాదులో 10, 15 నిముషాలముందు వరకు పునాదిరాయి వేయటానికి వీలులేదని పోలీసు బందోబస్తు పెట్టారు. 10 నిమిషాల ముందు విత్‌డ్రా చేశారు. పునాదిరాయి వేసుకోవచ్చు కాని ప్రొసెషన్ తీయకూడదని అన్నారు. పునాదిరాయి వేయటానికి వచ్చినవారు ఒక్కొక్కరే తిరిగి ఇంటికి వెళ్ళాలి కాని నలుగురు కలసితే వెళ్ళకూడదన్నారు, కాని వెళ్ళారు కాబట్టి లాఠీచార్జి చేశామన్నారు. ఏమి తెలవితేటలండీ?— చేసిన మంచిపనికి గౌరవం దక్కించుకొందామనే ఆలోచనైనా వుండవద్దా? పునాది రాయి వేయటానికి అవకాశం యిచ్చినప్పుడు ప్రొసెషన్‌కు యిస్తే మీ కొంప ఏమి మునిగింది? తిటేవారు వుండరని భయమా? 3 నెలలనుండి చెన్నారెడ్డిగారు ఎలా రెచ్చగొట్టాలా అని ప్రయత్నం చేసి విఫలులై విసిగిపోతూంటే వారికి మీరు చేయూతనిచ్చారు. కావాలని యిచ్చారేమో నాకు తెలియదు. ఒక తెలివితక్కువ పనిని దిద్దుకోటానికి యింకో తెలివితక్కువ పనిచేయటం ఏమిటి? ఒకచోట పునాదిరాయి వేయటానికి అవకాశం ఇచ్చి, యింకోచోట పునాదిరాయి వేసినవారిని జైల్లో పెట్టటం కన్నా తెలివితక్కువ పని యింకోటి వున్నదా? ఆంధ్రజాతి ఐక్యత, ఆంధ్రజాతి అభివృద్ధిగురించి మాట్లాడేవారు మేము ఎక్కువవారం. విడిపోవాలనేవారు నీచులు, స్వార్థపరులు అనుకొంటే అది సంకుచితమైన రాజకీయ కుతంత్ర వాదనతప్ప మరొకటి కాదు. ఒక భాష మాట్లాడేవారు రెండు రాష్ట్రాలుగా వుంటే ఆ భాషను అనైక్య పరచినట్లు, చీలదీసినట్లు అర్థాలు చెప్పటం కుయుక్తి వాదనతప్ప మరోటి కాదు. ఈరోజు జరిగిన సంఘటన 72 లో జరగదని హామీ యిస్తారా? ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయితీలకు, జిల్లాపరిషత్తులకు సాధారణ కార్యక్రమాలకు మామూలుగా మీరు చూపించే ఎలాట్‌మెంటును రిలీజ్ చేశామని ఆర్థికమంత్రిగారు చెప్పగలరా? వారిని పస్తులుంచి మీరు అధికారం నిలబెట్టుకోటానికి చూస్తున్నారా? ఎడిషినల్ చీఫ్ సెక్రటరీని ఎప్పాయింట్ చేసిన మీరు ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకోవడం ఆత్మవంచనకాదా? బెజవాడలోవి మనిషి కంభంలో బంట్రోతుపని చేయటానికి అవకాశం లేనిదానిని ఆంధ్రప్రదేశ్ అని చెబుతారా? ఎవరికోసం మీరు ఈ నాటకం ఆడుతున్నారు? తెలంగాణా వారికి ఒక బడ్జెటు, రాయలసీమవారికి ఒక బడ్జెటు, పనికిమాలిన మిగిలినవారందరూ ఏమి లేదు.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యసెట్టి (సింగనమాల) :—రాయలసీమకు బడ్జెటు లేదు.

శ్రీ జి. లచ్చన్న :—రాయలసీమ బడ్జెటు పేరులో వున్నా లేకపోయినా వచ్చేది అదే.

ఎవరిగురించి ఈ నాటకం? రేపు బడ్జెటుచూస్తే రాయలసీమకు ఒక బడెటు మిగతావారికి ఏమీలేదు. ఈ కుతంత్ర రాజకీయ యంత్రాలు ఎంతకాలం? ఆంధ్రప్రాంతానికి గత 13సంవత్సరాలలో పట్టమని 11జిల్లాల్లో డెవలప్‌మెంటు ఇంచేశామనిచెప్ప, ఎరా? విశాఖపట్టణం భౌగోళికంగాఉన్న ప్రాధాన్యతవలన దేశ రక్షణవలన ఉన్న ప్రాధాన్యత వలనకొంత విదేశ పెట్టుబడివలన కొంత డెవలప్ అయిందికాని ఆంధ్రప్రదేశ ప్రభుత్వం దయా దాక్షిణ్యాలవలన కాదు. మిగతా ప్రాంతాలలో చేప్పుకోతగ్గ అభివృద్ధి యీ 13 సంవత్సరాలలో జరిగిందని చెప్పగలరా? ఎంతకాలం సహించేది? యీ భార్గవకమిటీ రిపోర్టు చర్చకు పెట్టమంటే మాట్లాడరు. ఆ యిండియా గవర్నమెంటు యీ రాష్ట్ర గవర్నమెంటు పశుబలంతో ఉన్న మెజారిటీని ఆధారంగా చేసుకొని శాసనసభను తృణీకరించి ఉపేక్షించి అవమానంచేసి శాసనసభకు సంబంధించిన దైనందిన వ్యవహారాలలో శాసనసభ నిమిత్తం లేకుండా మీరు కమిటీ వేస్తారా? ఇంతకంటే అన్యాయం మరొకటి ఉందా? ఎందుకు ఈ శాసనసభ బ్రతికుండి? ఓగులలో శాసనసభకు నిమిత్తం లేదట. వీరు మాట్లాడడం వారు మాట్లాడకం అక్కడ లెక్కలు చెప్పడం దానికి మేము బైండింగ్. ఎందుకంటే చేతులెత్తమంటే ఒక చెయ్యి ఎత్తేవారు రెండు చేతులెత్తడం. శాసనసభ నిర్ణయించాలా లేక యిందిరమ్మను భార్గవానా ఎవరు వీరు? యీ గవర్నమెంటు జమాఖర్చులకు తుది నిర్ణయం చేసేది ఎవరు? ఇంతకంటే అవమానం మరొకటి లేదు. రాబోయే పరిస్థితులనుబట్టి బ్రహ్మానంద రెడ్డిగారికి వినయ పూర్వకంగా మనవిచేసేది భవిష్యత్తులో తన పదవిగురించి ఆంధ్రులను ఆంధ్రప్రాంతాన్ని అవమానంపాలుచేసి వారి రక్తాన్ని పిండి దిక్కులేనివారుగా చేశారనే దౌర్భాగ్యపరిస్థితి ఇప్పటికే వచ్చింది. ఇంకా పెంచుకోవద్దని చెబుతున్నాను. అధికారం కొంతకాలమే ఉంటుంది. కలకాలం ఉండదు. ఫలనావారి టైములో ఫలనా మంచి పని జరిగిందనే మంచిని సంపాదించి వ్యవహారం చేయాలిగాని యీ అధికారం కొరకు రెండు కోట్ల మంది ఆంధ్రులను అగచాట్లపాలు చేయవద్దని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి) :—అధ్యక్షా, ఆర్థికశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు బలపరుస్తూ ప్రస్తుతం పన్నులువేయనందుకు అభినందిస్తున్నాము. బడ్జెటులో సర్వసామాన్యుడికి ఆశకలిగించేది ఒకటి ఉంది. షెడ్యూల్డు కులాలవారికి వెనుకబడ్డ వర్గాలకు యిళ్ళ స్థలాలకు కోటి రూపాయలు కేటాయించారు. ఇది చాలకపోయినా షెడ్యూల్డు తరగతులు సమాజంలో కలిసిపోవడానికి ఇది నాందిగా భావించవచ్చు. పాలనారంగంలో తొందరగా మార్పులు చేయవలసిన అవసరం సోషలిస్టు సమాజ స్థాపన ఆచరణలో మనం ఆలోచించాలి. పంచాయితి అధ్యక్షుని ఎన్నికలో ఈ విషయం ఆలోచిద్దాం. గ్రామాలలో వయోజనులు అందరూ కలిసి వోటింగు విధానం ప్రవేశపెడితే బాగుంటుంది. అప్పుడే సామాన్య ప్రతినిధులు అధికారంలోకి రావడానికి అస్కారం ఏర్పడుతుంది. విద్యారంగంలో వెనుకబడినవారికి ఉన్నదానిలోనే మెరుగుపరచేది ఆలోచించాలి. మన పాఠశాలలు కళాశాలలు రాత్రివేళల హాస్టల్సుగా రీడింగురూమ్సుగా ఉపయోగించడానికి ప్రయత్నించవచ్చు. యీ సూచన కేంద్ర విద్యాశాఖ మంత్రిత్వ కార్యదర్శి నాయకుగారు చేశారు. మహారాష్ట్రలో ఇది కొంత ఆచరణలో పెట్టారు. కొన్ని ఫలితాలు వచ్చాయి. అయితే ఒకరిద్దరు టీచర్సు విద్యార్థులను అజమాయిషీ చేస్తే ఇంకా సత్ఫలితాలు వస్తాయని నమ్మకం ఉంది. ఇంటివద్ద

భోజనంచేసి రాత్రిళ్లు చదువుకొనడానికి ఈ స్కూల్సు కళాశాలలు ఏర్పాటుచేస్తే వారికి సౌకర్యంగా ఉంటుంది. ఇది నిర్మాణాత్మకమైన పథకం. ఇది ఆలోచించాలి, ఇక జూనియర్ కాలేజీల విషయం. వీటిలో పేరులో నూతనత్వమేగాని వాస్తవంగా కొత్త లేదు. యీ పేరు అమెరికానుండి అప్పుతెచ్చుకొన్నట్లు ఉంది. అక్కడ జూనియర్ కాలేజెస్ అంటే సమాజ అవసరాలదృష్ట్యా ఏర్పడిన కమ్యూనిటి కాలేజెస్. స్థానిక పరిస్థితులనుబట్టి సిలబసు రూపొందిస్తారుగాని ఏదో మన విశ్వవిద్యాలయాలపై ఒత్తిడి తగ్గించే కాలేజెస్‌గాని ఇక్కడమాదిరిగా ఏదో సెట్ సిలబస్ తప్ప అవసరాలకు తగట్లుగా లేని సిలబస్ కాదు. ఇక్కడ పాతచదువుకు కొత్త పేరు పెట్టారు. సిలబస్‌లోగాని చదువులోగాని నూతనత్వం లేదు. యీ పరిస్థితి పోతేగాని అనెంప్లాయిమెంట్ ప్రాబ్లెం పోదు. నా నియోజకవర్గంలో చేనేతవారున్నారు. వారి కడగండ్లు హెచ్చుగా ఉన్నాయి. చేనేత విలువలు ఎక్కువగా ఉన్నాయి, వాటిని విడుదల చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రంగులు, నూలు, రసాయినాల ధరలు విపరీతంగా పెరిగినందువలన చాల యిబ్బందులు పొలవుతున్నారు. హైడ్రాస్ అనే సబ్‌స్టెన్సు వీరికి దొరకక ఎక్కువ ధరలకు మార్కెటులో కొనవలసిరావడంవలన ఇబ్బందులు పాలవుతున్నారు. దానికి పబ్లిక్ రంగంలో ఒక ఫ్యాక్టరీ మన ఆంధ్ర ప్రదేశ రాష్ట్రంలో ఏర్పాటుచేస్తే చేనేత కార్మికులకు చేనేత వస్త్రాలకు ధర హెచ్చు వస్తుంది. ఎక్స్‌పోర్టుకు అవసరమయిన రకాలు తయారుచేయడానికి పూనుకుంటున్నారు. మంగళగిరి జరీచీరెలు అమెరికా వెళ్ళాయి. అవి అక్కడ బాగా ఖర్చు అయినాయట. యీ హాండ్‌లూమ్సును అక్కడ గ్లామరస్ గార్లండ్స అని ఫాసినేటింగ్‌వేస్ అని ఎక్సాటిక్ ఫాబ్రిక్స్ అని అంటున్నారు. ఇబ్బంది ఏమంటే మన వీవర్సుకు ఎగుమతులకు అవసరమయిన ఉత్పత్తికి అవసరం అయిన పెట్టుబడి లోపిస్తున్నది. అందులో from the date of production to the date of realisaton of the sale proceeds దాదాపు నెలనుంచి ఆరునెలలవరకు ఉంటుంది. యీ ఎక్స్‌పోర్టు విషయంలో ఏదయినా ఆ వస్త్రాలు తాయారు చేయాలంటె అప్పటివరకు యీ చేనేతవారు పెటుబడి పెట్టడం కష్టం. విదేశాలలో ఫారిన్ ఎక్స్‌చేంజి దృష్ట్యా వారికి పెట్టుబడి సమకూర్చితే చేనేత వస్త్రాల ఎక్స్‌పోర్టుకు వీలవుతుంది. ఇండస్ట్రియలుగా మన రాష్ట్రాన్ని పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే పర్‌కాపిటా ఇన్‌కం చాలతక్కువ. దానికి కారణం పారిశ్రామికంగా మనం వెనుకబడి ఉండడమే. Our complete Industrial backwardness is the root cause. In 1956 per capita income added by Industry in Andhra Pradesh is only 18 as against the All India average of Rs. 41 ఇది తొలగించడానికి చర్య తీసుకోవాలి. వ్యవసాయ సంపద మన రాష్ట్రంలో పెరుగుతోంది. దానివలన కొంత పెట్టుబడి మన అగ్రో ఇండస్ట్రిస్‌లోకి రావడానికి అవకాశం ఉంది. అయితే సెంట్రల్ సెక్టారులో కొన్నిటికి ఇండస్ట్రిస్ such as Scooters, tractors, iron and steel, petro-chemicals- అటువంటివి మన రాష్ట్రంలో లోకేట్ అయితేతప్ప ఏన్సలరీస్ దోహదం అవడానికి అవకాశం లేదు. అటువంటి కి ఇండస్ట్రిస్ మన రాష్ట్రంలో లొకేట్ అయితే తప్ప ఏన్సలరీస్ దోహదం అవడానికి అవకాశంలేదు. అటువంటి క ఇన్డస్ట్రిస్ మన రాష్ట్రం లొకేట్ చేయడానికి శ్రద్ధ తీసుకోవాలి. 1969 సంవత్సరంలో unfortunate గా కోస్తా ప్రాంతాలకు రెండు సార్లు తుపాను వచ్చింది. రబి, కరీఫ్ రెండు పంటలు కూడా దెబ్బ తిన్నాయి. అదే కాకుండా ఈ agitations వల్ల కూడా. మనకు ఇక్కడ industries locate కావలసినటువంటిది,

ఈ plight of capital సంభవించింది. మళ్ళీ ఇది ఒక normal లోకి రావడానికి మరి కొంత కాలము, బహుశా, 2 సంవత్సరాలైనా పట్టవచ్చునేమో, అటువంటి సందర్భంలో మనకు industrial development కావాలంటె, immediate location of some central sector projects would go a long way in helping the State to get out of this difficulty. Industrial backwardness ను మనము overcome చేయలేకపోతె మన State prosperity చాలా దెబ్బ తింటుంది. మరొక విషయము. Guntur channel scheme అనేది చాలా productive scheme దీనికి 1968–69 లో 24 లక్షలు పై చిల్లర ఖర్చు అయింది. 1969–70 లో దీనికి Budget లో 10 లక్షలు Government grant, తరువాత cyclone నష్టము గురించి ఇచ్చినటువంటి collector గారి grant 25 లక్షలు, అంటు దాదాపు 35 లక్షలు గత సంవత్సరం ఖర్చు కావస్తున్నది. ఈ సంవత్సరం 1970-71 Budget కేటాయింపు 14.14 లక్షలు మాత్రమే. ఈ మొత్తము ఏ మూలకు సరిపోదు. April 1970 నుంచి June 70 వరకు ఉన్నటువంటి programme చూస్తె 15 లక్షలు programme ఉన్నది. కాబట్టి ఇది అంతవరకే సరిపోతుంది గాని మిగతా programme కు సరిపోదు. కేటాయింపు ఎక్కువ చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కనుక Supplementary Budget లో నైనాగాని, ఏ విధంగానైనా గాని ఆ మొత్తము పూర్తిచేసి ఈ scheme ను అమలు పరచడానికి తగిన చర్యలు తీసుకోవాలి. May 1969 లో వచ్చినటువంటి తుపాను భీభత్సంవలన ఆ సంవత్సరం నీరు వదలిపెట్టవలసినటువంటి కార్యక్రమానికి అంతరాయము వచ్చింది. ఈ సంవత్సరం జూన్ 70 నాటికి 18 వ మైలువరకు పూర్తిచేసి 7736 ఎకరముల విస్తీర్ణమునకు నీరు అందజేయుటానికి programme చేసినారు. ఈ programme గనుక సక్రమంగా వెళ్ళితే చాలా ఊళ్లకు, ముఖ్యంగా, నంబూరు, పెద్ద కాకాని, చిన్నకాకాని, ఉప్పలవాడు, టక్కెలపాడు, ఇటువంటి ఊర్లన్నిటికి కూడా నీటి వసరులు extend చేయబడుతాయి. ఇప్పుడు March 1970, వరకు, దాదాపు 100 లక్షలు వరకు ఖర్చు చేశారు. Guntur Channel scheme మీద ఇంత ఖర్చు చేసిన తరువాత దాని ఫలితము తొందరలో పొందినట్లయితే చాలా contribute అవుతుంది. ఈ scheme కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి 1970-71 1971–72 లో తగిన నిధులు కేటాయింపు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నీటి సౌకర్యాలు అప్పుడు 27 వేల ఎకరాలకు అందుతాయి. ఇలా చేసినట్లయితే మనకు 50 లక్షల టన్నులు విలువగల ఆహార పదార్థాలు పండుతాయి. అంతే కాకుండా కొన్ని ఊర్లకు drinking water facilities కూడా ఏర్పడుతాయి. అందువల్ల ఈ ప్రాంతపు ప్రజలు ఈ channel నుంచి నీరు తీసుకోడానికి చాలా ఆతృత చెందుతున్నారు. ఈ ఆయకట్టు క్రింద ఉన్నటువంటివి చాలా level అయినటువంటి, fertile అయినటువంటి lands, అటువంటి సందర్భంలో ఈ scheme execution లో ఏ విధమైన అంతరాయాలు లేకుండా ఏమి జాప్యము లేకుండా తగిన డబ్బు కూడా ఇచ్చి పూర్తిచేస్తే చాలా శ్రేయస్కరము. It will be yielding quick and good dividends, కాబట్టి ఈ Guntur channel scheme ను త్వరగా పూర్తి చేయడనికి అవసరమైన నిధులను చేకూర్చాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

తరువాత upper reaches లో కొన్ని bottle necks ఉన్నట్లు ఉన్నది. ఈ excavation లోను వాటిలోను అది sort out చేసి ప్రభుత్వము త్వరగా orders పంపిస్తే programme ప్రకారం 70 జూన్‌కు 18 మైళ్ళవరకు వెళ్ళవచ్చు. కనుక దీని మీద ప్రత్యేక శ్రద్ధ చూపించవలసినదిగా కోరుతున్నాను. తరువాత విద్యుచ్ఛక్తి పద్దు కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. రాష్ట్రములో విద్యుచ్ఛక్తి అవసరం మాత్రం అధికంగా ఉన్నది. అంతేకాకుండా విద్యుచ్ఛక్తి లేనప్పుడు పరిశ్రమలు మొదలైనవి అభివృద్ధి చెందడం అసాధ్యము. అది కూడా గమనించ వలసి యున్నదని ప్రభుత్వానికి విన్నవించుకొంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. పాండురంగారెడ్డి (గిద్దలూరు) :—అధ్యక్షా, 1970–71 Budget పరిశీలించినప్పుడు, వెనకబడిన ప్రాంతాలవారికి నిరుత్సాహం కనబడుతుంది, ఎందుకంటె, ముఖ్యంగా famine ప్రాంతాలు అయిన రాయలసీమ, తెలంగాణా, యింకా ఇతర వెనుకబడిన ప్రాంతాలకు శాశ్వతంగా కరువు నివారణకు గాను ఎటువంటి పథకాలుగాని, నిధులుగాని ఈ Budgetలో కేటాయించడం జరగ లేదు. ఏదో ఆర్థికమంత్రి చెప్పారు - మేము 15 కోట్ల రూపాయలు ఈ వెనుక బడిన ప్రాంతాలన్నిటికి కేటాయించినామని. అయితే, యింత చిన్న మొత్తము ఆంధ్ర ప్రదేశ్ అంతటికి గూడా ఏ విధంగా సర్దుబాటు అవుతుందో నాకు అర్థం కావడం లేదు. మీకు తెలుసు, మొదటినుంచి కూడా రాయలసీమ చాలా వెనుకబడిన ప్రాంతము అని. ప్రతి 5 సంవత్సరములలోను 3, 4 సంవత్సరాలు కరువుతో బాధపడుతూ ఉంటుంది. ఇది మన ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఉన్నప్పుడు రాయలసీమ గురించి అప్పుడు British ప్రభుత్వంవారు చాలా ఎక్కువ chronic కరువు ప్రాంతముగా దీనిని నిర్ణయించారు. మనకు వెనుక బడిన ప్రాంతాలు ఎక్కువగా ఉండవచ్చు రాష్ట్రములో. అయితే మనము statistics చూచినట్లయితే శాశ్వతముగా కరువు కాటకాలతో ఎక్కువ బాధ పడుతున్నటువంటిది రాయలసీమ అని తెలుస్తుంది. అందువల్ల కొంత తారతమ్యం కూడా చూడాలి. వెనుకబడిన ప్రాంతాలలో. చాలామంది మిత్రులు, అన్ని జిల్లాలలో కూడా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. ఈ రాయలసీమకు ప్రత్యేకంగా ఎందుకు Development Board ఏర్పాటు చేశారు, ఈ అన్ని జిల్లాలలో కూడా ఇదే విధంగా వెనుకబడిన ప్రాంతాలకు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచనలు చేశారు. ఆ విషయంలో నేను వ్యక్తిగతంగా చెప్పు తున్నాను. అన్ని వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావలసిందే. ఈ వెనుక బడిన ప్రాంతాలన్నీ కూడా ఈ అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానత్వం పొందేవరకు వాటికి ప్రభుత్వము సహకారము యివ్వవలసిన బాధ్యత ఉన్నది, అయితే దీంట్లో వెనుక ముందు priorities కూడా ఆలోచించాలి. రాయలసీమ మొదటినుంచి కూడా 80 per cent to 90 per cent of the district is always affected by famine. ప్రతి 5 సంవత్సరాలకు, 2, 3 సంవత్సరాలు అక్కడ కరువు చూస్తూ ఉంటాము. కొదమా కృష్ణా, గోదావరి జిల్లాలలో ఏదో 2, 3,

తాలూకాలు వెనుకబడి ఉండవచ్చు. 80 per cent అక్కడ ఎప్పుడూ బాగుంటుంది. 20 per cent బాగలేకపోవచ్చును. అయితే రాయలసీమ ఆ విధంగా లేదు. అక్కడ 90 per cent గ్రామాలలో ఎప్పుడూ కరువు వస్తూ వుంటుంది. అందువల్ల దీనికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రభుత్వము ఇటీవలనే ఈ రాయలసీమకు Development Board ఏర్పాటు చేసినారు. అందుకు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. అయితే ఈ Budget చూచినప్పుడు ఈ Board ఎందుకు ఏర్పాటు చేశారని అనిపిస్తుంది. దానికి నిధులు ఏర్పాటు చేయలేదు. మొట్టమొదట Sub-Committees వేశారు, ఈ Master Plan అని నాలుగు జిల్లాలలో తిరిగి ఒక Plan తయారు చేశారు. అది చూచినట్లయితే plan మటుకు చాలా సంతోషంగా కనిపిస్తుంది. అయితే బడ్జెటులో డబ్బు చూస్తే ఎంతో నిరాశగా ఉన్నది. మన Planning శాఖ, ఆర్థిక మంత్రి విజయభాస్కరరెడ్డి ఈ రాయలసీమనుంచి వచ్చినప్పటికినీ, ఒక సామెత జ్ఞాపకము వస్తున్నది - ఇంటిలో అన్నీ ఉన్నాయి గాని అల్లుడి నోటిలో శని అన్నట్లు — మా ప్రాంతములో వారు Planning శాఖా మంత్రిగా ఉన్నప్పటికినీ దీనికి ఎక్కువ డబ్బు కేటాయించనందుకు నేను విచారిస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు కనీసం ఇతర మిగుల నిధులనుండి అయినా కొంత రాయలసీమ అభివృద్ధికి కేటాయించక పోతే రాయలసీమ ప్రాంతం దెబ్బతింటుంది. వారు ఇప్పటికైనా పునరాలోచించి రాయలసీమ అభివృద్ధికి ఎక్కువడబ్బు కేటాయించాలని కోరుతున్నాను. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో జీవనదులు లేనందువల్ల నీటివనరులులేనందువల్ల ఎక్కువగాకరువు సంభవిస్తున్నది. కాబట్టిఈ వెనుకబడినప్రాంతాలలో బావులకు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయటం చాలా అవసరము. ఒక ప్రాజెక్టుపై కోటి రు.లు ఖర్చుపెడితే ఒక పర్సెంట్, అర పర్సెంట్ రిటరన్ వచ్చినా, ఆ ప్రాజెక్టు కార్యక్రమం చేపడుతున్నారు. కాని అ డబ్బు సబ్సిడీ బావులకొరకు ఇస్తే ఒక సంవత్సరం లోపల ఒక్కొక్క రైతు ఒక బావిక్రింద ఐదారు ఎకరాల నీటి పారుదల చేసుకొనటానికి అవకాశం ఉంటుంది. దానివల్ల త్వరితంగా ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది. ఇపుడు సబ్సిడీ బావులకు 750 రు.లు ఇస్తున్నారు. 2,000 రు.లు రుణం, 2,000 సబ్సిడీ ఇస్తే వెనుకబడిన ప్రాంతాలలో బావుల ద్వారా వ్యవసాయం చేసుకొనటానికి అవకాశం ఉంటుంది. వర్షాలు లేనపుడు యీ బావులలో నీరు ఎండిపోతూ ఉంటుంది. గత రెండు మూడు సంవత్సరాలలో బావులకింద నీరు లేక పైర్లు ఎండిపోయాయి. చీనీతోటలు కోడూరు ప్రాంతంలో కొట్టి వేయడం జరిగింది. 6 అంగుళాలు, 12 అంగుళాలు పెద్ద రిగ్స్ సప్లయి చేసి వాటిద్వారా గొట్టపు బావులను ఇమర్సబుల్ పైప్స్, టర్బైన్ పైప్స్ వేసినట్లయితే వర్షం రాకపోయినప్పటికీ, కరవు వచ్చినప్పటికీ, రైతు దెబ్బతినకుండా వ్యవసాయం చేసుకొని బాగుపడటానికి అవకాశం ఉంది. గిద్దలూరులో గొట్టపుబావి వేసినపుడు ఆ కంపెనీవారు చెప్పినారు. మద్రాసు స్టేట్‌లో ప్రభుత్వం పెచ్చు గ్రామాలలో యీ ట్యూబ్‌వెల్స్ వేస్తున్నారని, ఇమర్సబుల్ పంప్స్, టర్బైన్ పంప్స్ — కొంత ఖరీదు అయినప్పటికీ - ప్రభుత్వమే సహాయం చేసి వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పినారు. అదే విధంగా మన

రాష్ట్రంలో కూడ ప్రభుత్వం యీ ట్యూబ్ వెల్స్ ఎక్కువగా త్రవ్వటానికి రిగ్స్ ఎందుకు ఏర్పాటు చేయకూడదని అడుగుతున్నాను. ఎలక్ట్రిసిటీ చెరువులకు బావులకు ఇచ్చే విషయంలో అభివృద్ధి చెందిన ప్రాంతాలలో వెనకబడిన ప్రాంతాలలో కూడ సమానంగా రిటరన్స్ రావాలని చెప్పటం సరైనది కాదు. వెనకబడిన ప్రాంతాలలో చాలా తక్కువ రిటరన్ వచ్చినప్పటికీ - ఆ చెరువు పనులు ప్రారంభించాలి; బావులకు ఎలక్ట్రిసిటీ ఇవ్వాలని కోరుతున్నాను. 2 పర్సెంట్, 3 పర్సెంట్ ఆదాయం రావాలని ఇతర ప్రాంతాలలో ఉన్న నిబంధన యీ వెనుకబడిన ప్రాంతాలలో కూడ ఉండాలనటం సరైనది కాదు. పన్నెండున్నర పర్సెంట్ రిటరన్ వస్తే తప్ప గ్రామానికి ఎలక్ట్రిసిటీ ఇవ్వటానికి వీలులేదు అంటున్నారు. రాయలసీమ డెవలప్ మెంట్ బోర్డులో దీనిని 8 పర్సెంట్ కు తగ్గించాలని కోరినాము. అడవి ప్రాంతాలలో కొండ ప్రాంతాలలో ఉన్న గ్రామాలకు ఎలక్ట్రిసిటీ తీసుకుపోవాలంటే దగ్గరలో గ్రామాలు లేనందువల్ల చాలా దూరం నుండి తీగెలు లాక్కుపోయి తీసుకురావాలి కాబట్టి చాలా ఖర్చవుతుందని చెప్పి, ఆ గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఇస్తే గిట్టుబాటు కాదనిచెప్పి, ఆ గ్రామాలు అభివృద్ధి చెందకుండా చేయటం సరైనది కాదు. ఆ గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని - అక్కడనుండి వర్సెంటేజ్ వచ్చేటట్లు చూడాలి. ఎలక్ట్రిసిటీ బోర్డుకు కొంత నష్టం వచ్చినప్పటికీ ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరించి ఆ వెనుకబడిన ప్రాంతంలో కొండ ప్రాంతంలో ఉన్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను. ఈ నాడు నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. కళాశాలలు, పాఠశాలలు ఎక్కువ ఏర్పాటు చేసుకొంటున్నాము. ప్రతి జిల్లాలో 200 హైస్కూల్సు ఉన్నవి. జూనియర్ కాలేజీలు ఏర్పడుతున్నవి. ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది విద్యార్థులు ఎస్. ఎస్. ఎల్. సి. పాసై, గ్రాడ్యుయేట్స్ అయి, ఇంజనీర్స్ గా, డాక్టర్సుగా తయారై యీ నాడు ఉద్యోగం లేకుండా బాధపడుతున్నారు. ఈ నాడు విద్యార్థులలో అశాంతికి కారణం — యీ నిరుద్యోగ సమస్యయే అని చెప్పక తప్పదు. ఈ వెనుకబడిన ప్రాంతాలలో ప్రతి జిల్లాలో ఒక పెద్ద పరిశ్రమ ఏర్పాటు చేసినట్లయితే వీరందరికి ఉద్యోగాలు చూపించటానికి అవకాశం ఉంటుంది. ఏ పరిశ్రమ వచ్చినా హైదరాబాద్ లో పెడుతున్నారు. పెద్ద పరిశ్రమలు వచ్చినప్పుడు ఎందుకుగను వాటిని యీ వెనుకబడిన జిల్లాలకు తరలించకూడదని అడుగుతున్నాను. ఆ విధంగా తరలించినట్లయితే వెనుకబడిన ప్రాంతాల్లో చదువుకొన్న వారికి ఉద్యోగాలు లభ్యమయ్యే అవకాశం ఉంటుంది. రేపు మనకు ఏ పెద్ద పరిశ్రమ వచ్చినా యీ వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. కొండ ప్రాంతాల్లో, అడవి ప్రాంతాల్లో మినరల్స్ హెచ్చుగా ఉన్నవి. ఆ మినరల్స్ ను అన్ టేప్డు రిసోర్సెస్ గురించి ఇప్పటికీ ప్రభుత్వం పరిశీలించలేదు. నిపుణులను వేసి అక్కడి ఖనిజ సంపదను, నేషనల్ వెల్తును ఇంప్రూవ్ చేయటానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాను. ఒంగోలుజిల్లా కొత్తగా ఏర్పడింది. గిద్దలూరు, మార్కాపురం తాలూకాలవారికి ఎంతో బాధగా ఉంది. అక్కడ పరిపాలన ఆఫీసులు ఇంకా ఏర్పాటు కాలేదు.

అక్కడ జవాబుదారో, ఏ విధంగా పరిపాలన జరగాలి అన్నది అర్థం కాకుండా ఉంది. ముఖ్యమంత్రిగారు వెంటనే శ్రద్ధ వహించి అక్కడ ఆఫీసులు ఏర్పాటు చేసి యీ పరిపాలన స్థంభించకుండా చేయాలని కోరుతున్నాను. తెలంగాణా విషయం మనం చూస్తున్నాను. తెలంగాణా ప్రజలలో నాయకులలో చాలా అలజడి కనపడుతున్నది. వారికి యీ ప్రభుత్వంపై అనుమానం ఎక్కువ అయింది. కేంద్రంవచ్చి యీ సమస్య పరిష్కారం చేయాలంటే సాధ్యం అయ్యేది కాదు. ముఖ్యమంత్రిగారు, తెలంగాణా నాయకులు కూర్చుని ఒక పరిష్కార మార్గానికి రావటం మంచిది. ఇపుడున్న పరిస్థితి కొన్ని సంవత్సరాలు జరిగినట్లయితే ఆంధ్ర ప్రజలకు, తెలంగాణా ప్రాంత ప్రజలకు చాలా అపకారం జరిగే పరిస్థితులు ఏర్పడుతాయి. ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేసి మన రాష్ట్రంలో శాంతియుత పరిస్థితి ఏర్పడటానికి దోహదం చేయాలని, అందుకు ముఖ్యమంత్రిగారు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేసి తెలంగాణా నాయకులతో చర్చించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను. లేకపోతే, అటు ఆంధ్ర ప్రజలకు, ఇటు తెలంగాణా ప్రజలకు ఎవరికి శాంతి ఉండదు. అటువంటి పరిస్థితి లేకుండా వెంటనే దీనికి పరిష్కారమార్గం చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు (నూజివీడు) :—అధ్యక్షా, నాగార్జునసాగర్ నీరు వచ్చే విషయంలో కృష్ణా జిల్లా రైతులలో చాలా ఆందోళన ఉన్నది. కృష్ణా జిల్లాలో మెరక ప్రాంతాలైన నూజివీడు తిరువూరు తాలూకాలకు, పశ్చిమ గోదావరి జిల్లాలోని చింతలపూడి తాలూకాకు నాగార్జునసాగర్ నీరు వచ్చే ఏర్పాటు–హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రం కలవకముందే 53 లోనే జరిగి ఉంది. ఇపుడు నందిగామ తాలూకాలో, బెజవాడలో కూడ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆఫీసులు ఉన్నవి నూజివీడు తాలూకాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసులు ఉన్నవి. ఈమధ్య — జగ్గయ్యపేటలో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆఫీసును ఖమ్మంమెట్టుకు, విజయవాడలో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆఫీసును ఖమ్మం జిల్లాకు మారుస్తారని నూజివీడులో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసును కూడ తీసివేయమని—ఒక అలజడి వచ్చినపుడు నేను చీఫ్ మినిస్టర్‌గారితో మాట్లాడాను. అప్పుడు వారు దీనిని పునరాలోచిస్తాము అన్నారు. నాగార్జునసాగర్ విషయంలో పాలసీ ఏమిటి ? అటువంటి రూమర్ ఎందుకు రావలసి వచ్చినది ? ఆ రూమర్ నిజం కాదని నేను అనుకుంటున్నాను. చీఫ్ మినిష్టర్‌గారు బడ్జెట్ స్పీచ్ రిప్లయిలో యిటువంటిది ఏమి లేదు, యిదివరకు ఎట్లా ఉన్నదో యిప్పుడు కూడ అట్లాగే ఉన్నదని చెప్పినట్లయితే ప్రజలలో ఉన్న అపోహలు పోతాయని మనవిచేస్తున్నాను. కృష్ణా జిల్లాలో మెరక ప్రాంతం అయినటువంటి నా నియోజకవర్గం మూడు సంవత్సరముల నుంచి డ్రాట్‌తో బాధ పడింది. నాలుగవ సంవత్సరంలో తుఫాను మూడుసార్లు వచ్చినది. డ్రాట్, తుఫాను వచ్చినటువంటి ప్రాంతం. పూర్తి తాలూకా కాకుండా 7, 8 ఊళ్లు తప్ప తక్కినవన్నీ ఎకరం కొలిచి అందులో పంట పండిందా లేదా అవి చూసి యిదంతా చేస్తాము అంటున్నారు. అట్లా కాకుండా కైకలూరు తాలుకా, దివి తాలూకా మాదిరిగా

సైక్లోన్ ఎఫెక్టెడ్, డ్రౌట్ ఎఫెక్టెడ్ క్రింద డిక్లేర్ చేస్తూ కంప్లీట్‌గా రెమిషన్ వచ్చేటట్లుగా ఏర్పాటు చేయవలసిందని నేను కోరుతున్నాను. కృష్ణా జిల్లాలో, పశ్చిమ గోదావరి జిల్లాలో తూర్పు గోదావరి జిల్లాలో మూడు తుఫానులు వచ్చిన సంగతి అందరికి తెలుసు. మూడు జిల్లాలు పెద్ద ఆఫీసర్స్, మన చీఫ్ మినిష్టర్‌గారు అందరు చూచారు. 300, 400 కోట్లు నష్టం వచ్చినదని చెప్పారు. కాని సైక్లోన్ రిలీఫ్ ఫండ్స్ మాత్రం చాల తేడా యున్నది. ఇందులో తూర్పు గోదావరి జిల్లాకు 671 లక్ష యిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 436 లక్షలు యిచ్చారు. కృష్ణా జిల్లాకు 227 లక్షలు యిచ్చారు. మిగతా వాటికన్న యింకా రెట్టింపు డబ్బు రావలసి యున్నది. అది కలెక్టరు దగ్గరనుంచి, రెవెన్యూబోర్డు దగ్గరనుంచి వారు రికమెండ్ చేసినట్లుగా తెలిసినది. కృష్ణా జిల్లాకు యివ్వవలసిన 200 లక్షలు వెంటనే శాంక్షన్ చేయాలి. రోడ్స్, టాంక్స్ చాల డామేజ్ అయినాయి. వాటిని రిపేర్ చేయడానికి డబ్బు లేక బాధపడుతున్నారు. కొన్ని కాంట్రాక్ట్స్ కూడ యిచ్చి ఉన్నారు. అవన్నీ పూర్తి చేయాలంటే వెంటనే యిది శాంక్షన్ చేయాలని కోరుతున్నాను. బంజరు భూముల విషయం ఉన్నది. నూజివీడు తాలుకాలో ఎక్కువగా బంజరు భూములు ఉన్నాయి. చీఫ్ మినిష్టర్‌గారు బంజరు భూములు పంచి పెట్టే ఏర్పాటు చేస్తాము అంటున్నారు. నూజివీడు తాలూకాలో బంజరు భూములు పంచి పెట్టడానికి చిన్న అభ్యంతరం వచ్చింది. ఇవి అడవుల క్రింద క్లాసిఫై అయినాయి. అడవుల క్రింద క్లాసిఫై అయి ఉన్నప్పటికి, చిన్నచిన్న తుప్పలుగా ఉండే అడవులే తప్ప అదిలాబాద్ జిల్లాలో వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి పెద్ద పెద్ద అడవులు, కలప వగైరాలకు ఉపయోగించే ఫారెస్ట్స్ కావు. వాటిని ఫారెస్ట్స్ క్రింద కాకుండా డి క్లాసిఫై చేసి వాటిని బీదలకు యిచ్చినట్లయితే దాదాపు 10 వేల ఎకరాలు నూజివీడు తాలూకాలోనే యివ్వడానికి వీలు ఉంటుంది కాబట్టి వెంటనే ఆ యాక్షన్ తీసుకోవలసిందని చీఫ్ మినిష్టర్‌గారితో యిదివరకు చెప్పాను. ఇప్పటికైనా ఆ యాక్షన్ వెంటనే తీసుకుంటే ఒక్క తాలూకాలో యిన్ని ఎకరాలు వచ్చేది ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేదని అనుకుంటాను. ఆ మాదిరిగా చేయవలసిందిగా కోరుతున్నాను. హైయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో ఒకటి, రెండు విషయాలు చెప్పాలి. ఆంధ్ర యూనివర్శిటికి ఈ సంవత్సరం సెనేట్‌లో మొన్న బడ్జెట్ సెషన్‌లో చూసినట్లయితే 55 లక్షలు డెఫిసిట్ యున్నది. అట్లాగే వెంకటేశ్వరా యూనివర్శిటి, ఉస్మానియా యూనివర్శిటికి కూడ డెఫిసిట్స్ ఎక్కువ ఉంటున్నాయి. ఈ డెఫిసిట్‌ను శాంక్షన్ చేయకపోయినట్లయితే వేరే మార్గం లేదు. గవర్నమెంటు అయితే డెఫిసిట్స్ ఉంటే టాక్స్ వేస్తారు. యూనివర్శిటి టాక్స్ వేయడానికిగాని, జీతాలు ఎక్కువ చేయడానికిగాని వీలులేదు. ఫీజ్ ఎక్కువ చేస్తే స్ట్రైక్స్ మొదలైన వాటితో చాల బాధపడవలసి వస్తుంది. యూనివర్శిటికి యిచ్చే దానిలో డెఫిసిట్ లేకుండా చూడాలి. ఇదే కాకుండా పర్మనెంట్ అరెంజ్‌మెంట్ చేయాలి. రిజర్వ్ ఫండ్ క్రియేట్ చేయాలి. అన్ని యూనివర్శిటీస్‌కు రిజర్వ్ ఫండ్ అనేది లేకపోతే ప్రతి సంవత్సరం గవర్నమెంటు మీద ఆధారపడి ఉండాలి అంటే గవర్నమెంటుకు ఒక్కొక్కసారి డబ్బు ఉండవచ్చు, ఒక్కొక్కసారి లేకపోవచ్చు. రిజర్వ్ ఫండ్ ఎలా చేయాలంటే 50 లక్షల రూపాయలు కేటాయించి నట్లయితే 10 సంవత్సరాలలో 5 కోట్లు అవుతుంది. అయితే 50 లక్షలు ఎక్కడ

నుంచి తెస్తాము అంటారు. 50 లక్షలు యిచ్చినట్లయితే యూనివర్శిటి వారు గవర్నమెంట్ బాండ్స్ కొంటారు. కాబట్టి బాండ్స్‌లో మళ్ళీ గవర్నమెంటు దగ్గరకే వస్తాయి. యూనివర్శిటీలో డిస్కస్ చేశాము. సిండికేట్‌లో, సెనేట్‌లో, ఫైనాన్స్ సెక్రటరిగారితో డిస్కస్ చేస్తే రిజర్వ్ ఫండ్ 50 లక్షలు ప్రతి సంవత్సరం కేటాయించినట్లయితే 10 సంవత్సరాలలో 5 కోట్లు అయితే దానికి 30 లక్షలో ఎంతో ఆదాయం పర్మనెంట్‌గా వస్తూ ఉంటే యింక గవర్నమెంటు మీద ఆధారపడకుండా యూనివర్శిటీస్ రన్ చేయడానికి బాగా ఉంటుంది. ప్రతి సంవత్సరం 50 లక్షలు, 40 లక్షలు యివ్వమంటే యివ్వకపోతే వాళ్ళకు జీతాలు యివ్వకుండా, క్రొత్త స్టాఫ్, లేబొరటరీస్, లేకుండా, బిల్డింగ్స్ లేకుండా బాధపడవలసి వస్తుంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ ఒకటి గుంటూరులో యున్నది. దానిని తొందరలో యూనివర్శిటి చేస్తే బాగా ఉంటుంది. చేయాలని చీఫ్ మినిష్టర్‌గారికి ఉన్నదని అనుకుంటాను. చేయాలని వారిని కోరుతున్నాను. పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్‌కు 9 డిపార్ట్‌మెంట్స్ పని చేస్తున్నాయి. ఈ 9 డిపార్ట్‌మెంట్స్‌ను అభివృద్ధి చేసి దీని యూనివర్శిటి చేసి ఒక కోటి రూపాయలు దానికి కేటాయించినట్లయితే పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ అభివృద్ధి అవుతుంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్‌ను యూనివర్శిటి చేస్తే యింకొక 5, 6 లక్షల కంటె ఎక్కువ ఖర్చు ఉండదు. పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ అయినా ఒకటే. యూనివర్శిటి అయినా ఒకటే. పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్‌ను తొందరగా నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయాలి. అనంతపురంలో కూడ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ పెట్టారు. అది కూడ యూనివర్శిటి చేయాలనే ప్రభుత్వం ఉద్దేశ్యం ఎందుకంటె కాలేజెస్ చాల ఎక్కువ అయిపోయినాయి. యూనివర్శిటి ఏరియాలో 20, 30 కాలేజెస్ ఉంటే యిప్పుడు 150, 200 కాలేజీలు ఉన్నాయి. ఈ రెండు పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్స్. ఇందులో ముందు గుంటూరు పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్‌ను, కృష్ణా గుంటూరు, నల్లగొండ, ఖమ్మం ఈ నాలుగు జిల్లాలతో కలిపి ఏర్పాటు చేసినట్లయితే అది యూనివర్శిటి ఎడ్యుకేషన్ ఎక్కువ ఉంటుంది. ఇప్పుడు మనకు అడ్మిషన్స్ కూడ దొరకడం లేదు. ఎవరికైనా పోస్ట్ గ్రాడ్యుయేట్ అడ్మిషన్స్ కావాలంటే, సైన్సెస్‌లోగాని, ఆర్ట్స్‌లోగాని బెనారెస్, ఢిల్లీ, నాగపూర్ యివన్నీ వెళ్ళాల్సి వస్తుంది. అక్కడికి వెళ్ళి డిగ్రి తెచ్చుకోవాలి. కాలేజెస్‌లో అప్పాయింట్ చేయాలంటే, అక్కడ నుంచి వచ్చినవారిని అప్పాయింట్ చేయవలసి వస్తున్నది. ఎందుకంటే పోస్ట్ గ్రాడ్యుయేట్ క్లాసెస్‌లో 20, 15 మంది కంటె ఎక్కువ తీసుకోడానికి వీలు ఉండదు. ఒక గ్రాడ్యుయేట్ సెంటర్ గుంటూరులో యూనివర్శిటిలో రెండు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్స్ ఉండే చాలవు. మద్రాసు సిటిలో నాలుగు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్స్ ఉన్నాయి. లైలా కాలేజి, ప్రెసిడెన్సీ కాలేజి, క్రిస్టియన్ కాలేజి, యివన్నీ మొత్తం 4, 5 పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్స్ ఒక ఊళ్లోనే ఉన్నాయి. మనకు యిన్ని తాలుకాలకు కలిపి ఆంధ్ర యూనివర్శిటిలో వాల్తేరు, గుంటూరులో ఉంటే సరిపోతుంది. గుంటూరులో విశ్వవిద్యాలయం క్రియేట్ చేసి, గవర్నమెంటు కాలేజిలలో కూడ పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్స్ పెట్టినట్లయితే బాగా ఉంటుంది. అఫిలియేటెడ్ కాలేజెస్‌కు గవర్నమెంటు గ్రాంట్ యిస్తున్నారు. వారి డెఫిసిట్ అంతా గవర్నమెంటు మీట్ అవుతున్నారు. అయితే

సంవత్సరం ఆఖరికి యిస్తున్నారు. కాలేజి మేనేజిమెంట్ ప్రతి నెల యివ్వవలసి వస్తుంది. ఈ డిస్పారిటీవల్ల ప్రతి నెల యివ్వడానికి యిబ్బంది కలుగుతున్నది. ప్రతి కాలేజికి నెలకు 50 వేల రూపాయలవరకు జీతాలు యివ్వవలసి ఉంటుంది. 6 నెలలకు ఒకసారి మూడు లక్షలు, నాలుగు లక్షలు ఫైనాన్స్ చేస్తే తప్ప వీళ్లు రెగ్యులర్‌గా శాలరీస్ యివ్వడానికి వీలులేదు. రెగ్యులర్‌గా జీతాలు యివ్వకపోతే చాల పరిణామాలు, స్ట్రైక్స్ అల్లరులు యివన్నీ వస్తున్నాయి. అందుచేత ప్రతి నెల గవర్నమెంటు కాలేజి టీచర్స్ మాదిరిగా అఫిలియేటెడ్ కాలేజెస్ టీచర్సుకు కూడ ఏర్పాటు చేయాలి. ఎట్లా అయినా యిస్తున్నారు. సంవత్సరం ఆఖరుకు యిచ్చే బదులు ప్రతి నెల యిచ్చేటట్లుగా ఏర్పాటు చేయవలసిందని ఫైనాన్స్ మినిష్టరుగారిని కోరుతున్నాను. పెన్షన్ అండ్ గ్రాట్యుయిటీ స్కీమ్ యున్నది. అది గవర్నమెంటు కాలేజీలలో యిస్తున్నారు. గవర్నమెంటులో పెన్షన్ యిచ్చినట్లుగానే గవర్నమెంటు కాలేజీలలో యిస్తున్నారు. ఎలిమెంటరీ స్కూల్సులో యిస్తున్నారు. హైస్కూలులో యిస్తున్నారు. ప్రైవేట్ కాలేజీలలో ఉన్న టీచర్సుకు మాత్రం పెన్షన్ యివ్వడం లేదు. గ్రాట్యుయిటీ యివ్వడం లేదు. ఇవి అలా వదలి పెట్టడం చాల అన్యాయం. గ్రాట్యుయిటీ అండ్ పెన్షను ప్రైవేటు కాలేజీలలో ఉన్న టీచర్సుకు కూడ ఎక్స్టెండు చేయవలసిందని చాల ఆందోళన జరుగుతున్నది. ఇవి వదలిపెట్టాలని గవర్నమెంటు ఉద్దేశ్యం కాదనుకుంటాను. గ్రాట్యుయిటీ అండ్ పెన్షను స్కీము ప్రైవేటు కాలేజీలలో టీచర్సుకు కూడ ఎక్స్టెండు చేయవలసిందని నేను కోరుతున్నాను. బిల్డింగ్సుకు యు. జి. సి. 50 పర్సంటు గ్రాంటు యిస్తున్నారు. 50 పర్సంటు మన స్టేటు గవర్నమెంటు యివ్వాలి. వీళ్ళు యిస్తే తప్ప ఆ 50 పర్సంటు యివ్వరు. మేము అడిగాము. స్టేటు గవర్నమెంటు యివ్వలేకపోతే పోయారు మీరు యిచ్చేది యివ్వండి అంటె అట్లా యివ్వను అంటారు. స్టేటు గవర్నమెంటు యిస్తే తప్ప 50 పర్సంటు యివ్వము అంటున్నారు. స్టేటు గవర్నమెంటు బడ్జెటులో అది లేదు అనుకుంటాను. అది కూడ ప్రొవైడ్ చేయవలసిందని కోరుతూ బడ్జెటును బలపరుస్తూ యింతటితో శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. నారాయణమూర్తి (పెద్దాపురం):—అధ్యక్షా, ఈ బడ్జెటు ఆశయాలకుగాని, ప్రజల అభిప్రాయాలకుగాని అనుగుణంగా లేదు. ఈ రోజు దేశంలో ఉన్న ధరల పెరుగుదలను అరికట్టడానికి గాని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి గాని ఈ బడ్జెటులో ఏ మాత్రం సూచనలు లేవు. కొన్ని ముఖ్యమైన కేటాయింపుల విషయంలో చూసినట్లయితే గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం కేటాయింపులు చాల తక్కువ ఉన్నాయి. 1967-68 సంవత్సరంలో మన రాష్ట్ర ఆదాయం పెరిగింది. 67 కోట్ల 32 లక్షలు ఉన్నది. ఈ రోజు మన బడ్జెటులో ఉన్న ప్రధాన ఆదాయం 67 కోట్ల 32 లక్షల రూపాయలు కేవలం బాకీ తీర్మానాలకు మాత్రం కేటాయించబడింది. అంటే ఈ నాడు అప్పుల భారం పెరుగుతున్నది. బడ్జెటులో ఉన్నటువంటి యింత పెద్ద మొత్తం అప్పులకోసం కేటాయించినప్పుడు

రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేటట్లుగా లేవి ఈ నాటి బడ్జెట్‌ను సమర్థించేదానికి అవకాశం లేకుండా పోతున్నది. ధరలను అరికట్టడానికి ప్రయత్నం చేయకపోవడంవలన, ప్రజలతోబాటుగా, ప్రభుత్వంకూడా యీ విషచక్రంలో యిరుక్కోక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇవాళ దేశంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా వున్నది. చదువుకున్న వారిలో, గ్రామాలలోని చదువులేనివారిలో నిరుద్యోగ సమస్య వున్నది. ఇవాళ విద్యకొరకు యాభై, అరవై కోట్ల రూపాయిలవరకు ఖర్చు పెడుతున్నారు. కాని, ప్రతి సంవత్సరం స్కూలునుంచి, కాలేజీలనుంచి వచ్చే యువకులకు ఉద్యోగవసతి కల్పించడానికి మాత్రం ఏవిధమైన పావకాశమూ ప్రభుత్వం చూపించలేకపోతున్నది. ఈ పరిస్థితి వలననే దేశంలో ఈనాడు అనేక ఆందోళనలు రావడానికి కారణమవుతున్నది. ఏ అభివృద్ధి, ఏ రంగానికి సంబంధించి, జరగాలన్నప్పటికి, యీనాడు యీ బడ్జెటులో అవకాశమే లేదు. మునిసిపాలిటీలకు, మోటార్ వాహనాల పన్ను. కాంపెన్సేషన్ క్రింద 26 లక్షల రూపాయలు కేటాయించామన్నారు. న్యాయంగా చూస్తే యిది ఏ మాత్రం కూడా సరిపోదు. చాలా స్వల్ప మొత్తం. ఇది పూర్వం 1939 లో సృష్టింపబడినటువంటిది, ఈ కాంపెన్సేషను పద్ధతి. 57-58 లో రెండు కోట్ల ముప్పయ్ నాలుగు లక్షలు వున్నది యీనాడు పదిహేను కోట్లకు దాటిపోయింది. దానికి అనుగుణంగా కాంపెన్సేషన్ యివ్వడంలో ప్రభుత్వం యింతవరకూ సరిగా ఆలోచించడం లేదు. అయితే యిప్పుడు ఆలోచనలోకి తీసుకున్నామన్నారు - 26 లక్షల రూపాయలు కేటాయించామన్నారు కాంపెన్సేషన్ క్రింద. దానికి కూడా ఒక పరిమితిని ఏర్పాటు చేశారు. మురికివాడల నిర్మూలనంకొరకు పథకాలు చేబడితే డబ్బు యిస్తామని. రాష్ట్రంలో 82 మునిసిపాలిటీలు వున్నాయి. 26 లక్షల రూపాయలు ఈ 82 మునిసిపాలిటీలకు అని అంటే, ఒక్కొక్క మునిసిపాలిటీకి ఎంత పంచగలరు? ఏ మునిసిపాలిటీ మురికిపేటల పూర్తి నిర్మూలనకు ఎంత ఖర్చుపెట్టగలదు? అందుకు ఎంత కావలసి వస్తుంది? ఇది ఏ రకంగా సరిపోతుంది? ఇది సరియైన కేటాయింపుకాదు. ఇవాళ రాష్ట్రంలో షుగరికేన్ సెస్ వసూలు చేస్తున్నారు. మొదట, యీ షుగరికేన్ ఫ్యాక్టరీ ఏరియాలోని రోడ్లయొక్క అభివృద్ధి కొరకు దీనిని ఏర్పాటుచేశారు. కాని, యీనాడు ప్రభుత్వం దానిని తన రెవిన్యూ ఆదాయంలో కలిపేసుకున్నది. ఆ ఫ్యాక్టరీ ఏరియా ఏ మునిసిపాలిటి క్రింద వున్నదో, ఆ మునిసిపాలిటీకి యీ రోడ్ల అభివృద్ధి నిమిత్తం ఒక్క దమ్మిడీ కూడా కేటాయించడం లేదు.

అలాగే విద్యుచ్ఛక్తి విషయమున్నది. 69-70 నాటికి 5,757 గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వడం పూర్తవుతుందన్నారు. ఇవాళ రాష్ట్రంలో పదిహేనువేలకు పైగా పంచాయితీలు వున్నాయి. అందులో మూడవవంతుకు కూడా విద్యుచ్ఛక్తి యివ్వలేని పరిస్థితిలో వున్నామంటే, యింక యీ ప్రకారంగా పెడితే యీ విద్యుచ్ఛక్తిలేని అంధకారంలో వుంటున్న యిన్నివేల గ్రామాలకు ఎప్పటికి మనం విద్యుచ్ఛక్తి యివ్వగలం? ఈ ప్రకారంగా పెడితే మనం రాష్ట్రంలో చేయగల అభివృద్ధి ఏమీ వుండదు.

ఇంక, విద్యకు సంబంధించి యిచ్చే గ్రాంట్లవిషయమున్నది. అవి పంచాయితీ సమితులకు ఒకరకంగాను, మునిసిపాలిటీలకు ఒకరకంగాను యిస్తున్నారు. పంచాయితీ సమితుల క్రిందవున్న ప్రాథమిక పాఠశాలలకు అన్నింటికీ పూర్తి గ్రాంట్లుయిస్తున్నారు. మునిసిపల్ ఏరియాలో వున్న స్కూల్సుకు సంబంధించి—పూర్వం డిస్ట్రిక్టుబోర్డు యాజమాన్యం క్రింద వుండేవి—వారు విద్యాపన్ను క్రింద వసూలు చేసిన దానిలో సగం మాత్రం ప్రభుత్వం యిస్తున్నది. ఈ విధమైన విచక్షణ ఎందుకు చూపుతున్నారో అర్థం కావడం లేదు. మునిసిపాలిటీల విషయంలో ఒక విధానం, పంచాయితీ సమితుల విషయంలో మరొక విధానమూ అవలంబిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. అదేగాక, మునిసిపాలిటీలకు యిచ్చే యీ విద్యాగ్రాంట్లకు సంబంధించి ప్రభుత్వం ఎంతో బకాయీలు పెట్టేస్తున్నది. సంవత్సరాలతరబడి ఆ బకాయీలు యివ్వకుండా వుంచేస్తున్నది ప్రభుత్వం. ప్రభుత్వం సకాలంలో గ్రాంట్లను రిలీజ్ చేయకపోవడంవలన, బకాయీలను చెల్లించకపోవడం వలన అక్కడ ఆ మునిసిపాలిటీలు ఉపాధ్యాయులకు జీతాలుకూడా యివ్వలేని పరిస్థితిలో వుంటున్నవి. సామర్లకోట మునిసిపాలిటీకి యీ గ్రాంట్ల బకాయీ లక్ష పదివేల రూపాయలు వున్నది. ఇంతవరకు ప్రభుత్వం ఆ విషయాన్ని చూడడంలేదు. రెండు మూడు నెలలనుండి అక్కడ ఉపాధ్యాయులకు జీతాలు రాక బాధపడుతున్నారు. ప్రభుత్వం యీ విధంగా చేయడం చాలా శోచనీయం. అందువలన, మునిసిపాలిటీలు, సమితులు యీ రెంటిమధ్య విద్యాగ్రాంట్లకు సంబంధించి విచక్షణచూపవద్దని, బకాయిలు వుంచవద్దని, వెంటనే ఆ మొత్తాలను పంపించమని మనవిజేస్తున్నాను.

ఇంక, భూసంస్కరణల శాసనమున్నది భూసంస్కరణలు యిదివరకే చేసేశామని కొంతమంది మంత్రులు ఉపన్యాసాలు చేసేస్తున్నారు. మిగులు భూములను తీసుకోవడం కొరకు 50 లక్షలు కేటాయిస్తున్నామన్నారు. ఈ మిగులు భూములు ఎక్కడ వున్నాయో, యీ యాభై లక్షలు ఎన్ని ఎకరాలకు సరిపోతుందో, ఆ భూమిని ఎప్పుడు తీసుకుంటారో, ఎప్పుడు భూమి లేనివారికి పంచిపెడతారో ఆ విషయాలేవీ తెలియడంలేదు. ఇవాళ వున్న యీ భూసంస్కరణల శాసనాన్ని. భూ పరిమితిని కూడా మార్పు చేయవలసిన అవసరమున్నది. 30 స్టాండర్డు ఎకరాలనుండి 15 ఎకరాలకు తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. అట్లాగే యిక్కడ కూడా ఆ పరిమితి మేరకు శాసనాన్ని సవరించవలసివున్నది. ఆ సంస్కరణకు పూనుకుంటారని ఆశిస్తున్నాను. ఆ పరిమితిని 15 ఎకరాలకు చేయవలసిన అవసరమున్నదని నేను మీద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. అప్పుడే యీ వ్యత్యాసాలను తగ్గించడానికి రాష్ట్రంలో అవకాశం ఏర్పడుతుంది. అదేవిధంగా కౌలుదారీ శాసనమున్నది. ఇది ఆంధ్రప్రాంతంలో ఒక విధంగాను, తెలంగాణా ప్రాంతంలో ఒక విధంగాను వున్నది. కొన్ని సౌకర్యాలు ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంతవరకు వున్నదానిలో లేవు. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో అమలులోవున్న కౌలుదారీ శాసనం ఆంధ్రప్రాంతంలో కూడా అమలు జరపవలసిన అవసరమున్నది. అందుకుగాను ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసివున్నది. ఇంక, బంజరుభూముల పంపకానికి సంబంధించి గ్రామ కమిటీలను వేశారు ఈ గ్రామ కమిటీల సమావేశాలు జరగడంలేదు. కొన్ని లక్షల ఎకరాలు

యింతవరకు పంచామని చెబుతున్నారు. ఏ విధంగా పంచారో ప్రభుత్వం విశదం చేయాలి ఇదంతా ఒట్టి బూటకంగా కనబడుతున్నది. తూర్పు గోదావరిజిల్లాలోవున్న పనికిరాని చెరువులక్రింద, కాల్వలక్రింద, నీరునిలవని ప్రాంతాలలోవున్న భూములను, పేద ప్రజలకు పంపకం చేయవలసిన అవసరమున్నది. అదేవిధంగా, గ్రామ పట్టణ ప్రాంతాలలో వున్న ప్రభుత్వ పోరంబోకు భూములను పేదలకు ఇళ్లు కట్టుకోవడానికి గాను పట్టాలు యివ్వవలసివున్నది. ఈ సూచనలను దృష్టిలోకి తీసుకుని, ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవడానికి పూనుకుంటుందని ఆశిస్తూ, సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య :— అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జటును నేను పూర్తిగా బలపరుస్తూ రెండు విషయాలు మనవిచేస్తున్నాను. మొత్తం మన దేశాన్ని మహాత్మాగాంధీగారు కష్టపడి సంపాదించి మన చేతులలో పెట్టిపోయారు. మహాత్మాగాంధీగారు ఏ కోవకు చెందినవారో నేను తమకు చెప్పవలసిన అవసరం లేదు. పొట్టి శ్రీరాములుగారు వారి ఆత్మ ఆహుతిచేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సంపాదించారు. ఆయన ఎవరో, ఏ కోవకు చెందినవారో కూడ తమకు తెలుసు. అటువంటి వారికి యీనాడు యీ అసెంబ్లీలో స్థానంలేదు. ఇది చాలా విచారకరమైన విషయం.

రాయలసీమ కరువు కాటకాలకు గురై ఎన్నో సంవత్సరాలుగా అక్కడి ప్రజలు నానా బాధలు పడుతున్న విషయం ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ఇప్పుడు రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు అని ఒకటి వేశారు. కాని, అది బ్లాక్ బోర్డు అయిపోయింది, చాక్‌పీస్ లేదు, మాస్టరు లేరు. దాని ఫలితం ఏమిటో మనకు తెలుసు. తెలంగాణాకు వలెనే—రాయలసీమకుకూడా సెపరేట్ బడ్జటు కేటాయించి కరువుకాటకాలనుంచి శాశ్వత నివారణచేయడానికి తొందరలోనే తగుపథకాన్ని ఏర్పాటు చేయాలని ఆర్థికమంత్రిగారికి నేను స్వయంగా మనఃపూర్వకంగా విన్నవించుకొంటు న్నాను. తుంగభద్ర ఎగువకాలవ వున్నది. మాకు వుండే ప్రాజెక్టులలో మిడ్ పెన్నార్ ప్రాజెక్టు ప్రధానమైనది. దానివల్ల రైతులకు సదుపాయాలు కలగడానికి అవకాశమున్నది. దాని సెకండు స్టేజి గుంటకల్లునుంచి గుత్తివరకూ వచ్చే కెనాలుకు—యిప్పటికి మూడు సంవత్సరాలు జరిగి నాలుగవ సంవత్సరం వస్తోంది కాని పని మాత్రం ఏమీ కాలేదు. బడ్జటు మాత్రం కేటాయిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా రెండు కోట్లు కేటాయించారు. ఇదంతా ఎక్కడకు పోతున్నదో అర్థం కావడంలేదు. అసలు ఆ కెనాలు వస్తుందా రాదా, మేము బాగుపడే అవకాశాలున్నాయా లేదా అని ఆశలు పెట్టుకోవాలా లేక వదులుకోవాలా అని బాధపడుతూ ఆందోళనతో ఉన్నారు, ప్రజలంతా. మంత్రిగారు తక్షణచర్య తీసుకొని యీ సెకెండు స్టేజి-గుంటకల్లు నుండి గుత్తివరకూ వచ్చే యీ కెనాలు పని వెంటనే ప్రారంభిస్తే బీద ప్రజానీకం కష్టాలు నివారణ చేయడానికి అవకాశం కలుగుతుందని మనవిచేస్తున్నాను.

మా జిల్లాలో నల్ల చెరువు అనే గ్రామంలో సాయంకాలమప్పుడు ఒక ఘోరమైన దోపిడి జరిగింది. అది ప్రభుత్వానికికూడా తెలుసు. కమ్యూనిస్టుల కేంద్రమైన మా ప్రాంతంలో కొన్ని పోలీసు స్టేషనులు ఓపెన్ చేయాలని, లేకపోతే ప్రజలు బాధ

లకు గుంపుతున్నారని ఎన్నోసార్లు నేను హోంమంత్రిగారికి మనవిచేశాను; ఇంత వరకూ ఆ పని జరగలేదు. తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఎడల్ట్రేషను యాక్టుకు సంబంధించి యీ సభలో అనేకసార్లు వచ్చింది. నేనూ డాక్టర్ చలపతి రావు గారూ ఒక కాల్ అటెన్షన్ మోషన్ యిచ్చాము. ఒక వ్యాపారస్థుడు ఒక వేయి రూపాయలతో చిన్న కొట్టు పెట్టుకొని వ్యాపారం చేస్తాడు. పంజాబులో తయారైన బెంగాల్ గ్రాం పైన పడగానే ఎడల్ట్రేషను యాక్టు క్రింద అతని మీద కేసు బుక్ చేస్తారు. అతను ఆ సరుకంతా అమ్మినా వేయి రూపాయలు రాదు. వేయి రూపాయల జుల్మానా, 6 నెలల శిక్ష వేస్తారు. ఆ యాక్టు ఏమిటో, ఆ పరిస్థితి ఏమిటో అర్థం కాదు. అది సెంట్రలుగవర్నమెంటు యాక్టు అంటారు. అది మన రాష్ట్రంలో అమలులో లేకుండా చేయడానికి మన ప్రభుత్వం యోచనచేసి యీ బీద వ్యాపారస్థులను కాపాడకపోతే వీరు నిజంగా ఆహుతి అయిపోతారు. దీనిపైనకూడా ప్రభుత్వం తక్షణ చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

సేల్సుటాక్సు విషయమున్నది. ఆంధ్ర రాష్ట్రములో పామిడి గ్రామంలో దాదాపు 2 వేల కుట్టుమిషనులున్నాయి. వారు తయారుచేసే బట్టలను నేను అసెంబ్లీలో చూపించాను. శాసనసభ్యులంతా చూచారు. మూడు అంగుళాం ముక్కలనుంచి తొమ్మిదంగుళాల ముక్కలవరకూ—మామూలుగా పనికిరావని తీసేసిన ముక్కలను తీసి వాటితో చాలా తక్కువ ధరకు బీదప్రజానీకానికి గౌనులు, చొక్కాలు, లాగులు వారు కట్టడం జరుగుతున్నది. మనం ఒక చోళీ కుట్టడానికి రెండు రూపాయల కూలి యిస్తున్నాము. ఇంత చౌకగా కుట్టి సప్లయి చేసేవారిపైనకూడా సేల్సుటాక్సు వేశారు. వారు ఏ విధంగా లెక్క చూపెట్టగలుగుతారు. ఏవిధంగా పన్నులు కట్టగలుగుతారు? వారిని సేల్సుటాక్సునుంచి తప్పించమని ప్రభుత్వదృష్టికి యిదివరకు తెచ్చాను. కాని యింతవరకూ వారు చర్య తీసుకోలేదు. సేల్సుటాక్సు ఆఫీసరు వస్తే అంగళ్లు మూసిపోవడమో, లేకపోతే వారికి అంతో యింతో యిచ్చుకొనే పరిస్థితులు మనమే కల్పించకుండా వారికి తగిన సౌకర్యము కలిగించాలని కోరుతున్నాను.

పంచాయతీలు, సమితులు, జిల్లాపరిషత్తులు ఉన్నాయి. అవి ఏవిధంగా పని చేస్తున్నాయో ప్రభుత్వానికి తెలుసు. మేము ప్రభుత్వంతో పోరాడి మా ప్రాంతానికి యిది కావాలి, అది కావాలి అని కేటాయించేటట్లు చేసుకుంటే అక్కడ అది సద్వినియోగం కావడం లేదు, దుర్వినియోగం అయిపోతున్నది. నా అభిప్రాయం ఏమంటే ఈ సమితులను పూర్తిగా తొలగిస్తేనే బాగుంటుందని, అప్పుడే మన రాష్ట్రంగాని దేశంగాని బాగుపడుతుందని. లేకపోతే వాటిలో ఎం. ఎల్. ఏ లకూ, ఎమ్. ఎల్. సి. లకూ కూడా పాల్గొనే అవకాశం యిస్తే అక్కడకూడా ప్రజలకు సేవచేయడానికి, తోడ్పడడానికి ఉపయోగపడుతుందని మీద్వారా మనవి చేస్తున్నాను.

జూనియరు కళాశాలల విషయం ఉన్నది. రాయలసీమ వెనుకబడిన ప్రాంతం. వారు 50 వేల రూపాయలు కట్టలేరని తెలుసు. 50 వేల రూపాయలు, 12 ఎకరాల భూమి యివ్వాలంటే ఎక్కడనుంచి తెస్తాము? కాబట్టి ప్రభుత్వమే వెనుకబడిన రాయల

సీమ ప్రాంతములో జూనియరు కళాశాలల స్థాపన విషయంలో సరైన ఆర్డరులు యివ్వాలని మనవిచేస్తూ, యీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) - ہمارے سامنے جو بجٹ پیش کیا گیا ہے اور اسپر فینانس منسٹر صاحب کی جو تقریر پڑھی گئی ہے اوسپر میں یہ کہنا چاہتا ہوں کہ ہمارا یہ احساس تھا کہ آج کے حالات کا لحاظ کرتے ہوئے انقلابی اقدامات کئے جائینگے اور بجٹ میں ان تمام چیزوں کے بارے میں رہنمائی ہوگی - روز نئے نئے مسائل پیدا ہورہے ہیں اور اصل مسئلہ عوام کی بیروزگاری اور ناانصافی کا کا ہے - لیکن افسوس کی بات ہے کہ جو تقریر ہوئی اور جو بجٹ پیش کیا گیا ہے اوس سے کوئی رہنمائی اور روشنی ان مسائل پر نہیں پڑتی اور نہ حکومت کا کوئی واضح مقصد ہمارے سامنے آتا ہے - ہمارے سامنے صرف کمیٹی رپورٹس آتی ہیں کہ تلنگانہ کے ۲۸ کروڑ ہیں یا ۴۵ کروڑ - بہر حال تلنگانہ کی بیروزگاری کو دور کرنے کیلئے کوئی منصوبہ تو بنانا چاہئیے - لیکن یہاں تو کچھ بھی نہیں ہے - گورنمنٹ کی ساری توانائی جوڑ توڑ میں صرف ہوتی ہے - یہ نہیں بتائے کہ آخر منصوبہ کیا ہے - ہمارے پاس تو کئی مسائل ہیں - بیروزگاری کا مسئلہ ہے - اردو کا مسئلہ ہے - طلباء بھوک ہڑتال کئے ہوئے ہیں - لیکن ان مسائل پر کوئی توجہ دینے کیلئے فتیار نہیں ہے - حکومت کا مزاج ایسا ہے کہ جبتک کوئی ہنگامہ نہ ہو - لاٹھی چارج نہ ہو - گولی نہ چلے - فائرنگ نہ ہو کوئی مسئلہ حل نہیں کرتے - یہ کانگریس حکومت کی تیئیس برس کی پالیسی بنگئی ہے ابتداء میں کسی مسئلہ کو حل کرنا نہیں چاہتے بلکہ جب تشدد ہو تو اس مسئلہ کو حل کیا جاتا ہے -

آج یہ حالات ہوگئے ہیں کہ لوگ رکشا چلاتے ہیں - پہلے نظام کے دور میں یہ کام جانور کیا کرتے تھے - اور آج کی ڈیموکرسی کے دور میں یہ کام انسان کررہا ہے - اس سے بڑھکر شرم کی بات کیا ہوسکتی ہے - کل گھوڑا کھینچتا تھا اور آج انسان دو آدمیوں کو بٹھا کر کھینچتا ہے - آج ٹیکس کی معافی کا اعلان ہوتا ہے تو وہ بھی بارہ پیسے کا - کیا آج ایک رکشا چلانے والا بارہ پیسے نہیں دے سکتا بہت ہوا تو تھوڑا بہت کردیتے ہیں - یہ پالیسی ہے - کیوں نہیں آپ مالک رکشا چلانے والوں کو ٹیکس معاف کردیتے جبکہ اسی لاکھ کی آمدنی سالانہ کارپوریشن کو ہورہی ہے - جو بیچارے رکشا چلانے والے ہیں وہ آخر میں خون تھوک کر مرتے ہیں - تو پھر آج کی یہ جمہوریت کیا معنے رکھتی ہے - جو کام جانور کرتے تھے - وہ انسان کررہے ہیں - پھر سوشلیزم کا نعرہ کیا معنے رکھتا ہے - بجٹ کو جو سوشلسٹ بجٹ کہا جاتا ہے - اس کے کیا معنے ہیں - یہ تو سوشلیزم کا مذاق ہے - جو سب سے کمزور ہے - وہ سود پر رقم لیکر موز کی بنڈی چلاتا ہے - سردار جی آتے ہیں انکو سود دیتا

ہے۔ اسطیرح جیسے کہ میں نے ابھی کہا رکشا والوں کیلئے کیا ہے۔ پھر سوشلیزم کہاں ہے۔ سوشلیزم نظر آتا ہے۔ اخباروں میں نظر آتا ہے۔ لیڈروں کی تقریروں میں نظر آتا ہے۔ عمل کے میدان میں بتلائیے کہاں آپ نے سوشلیزم کو نافذ کیا ہے۔ اسیطریقہ سے سرکاری ملازمین کے ساتھ کتنی ناانصافیاں کیجاتی ہیں۔ اس میں بھی اگر کوئی اقلیتی طبقہ کا مسلم ہے تو اسکے خلاف درخواست دیجاتی ہے اور دوسروں کی ترقی ہوجاتی ہے۔ آج تلنگانہ میں جو گڑبڑ ہے خواہ اسکو کوئی بھی نام دیجئے۔ لیکن بنیادی طور پر اسکی وجہ ناانصافی ہے۔ ہم چاہتے ہیں کہ ہر مسئلہ پر باقاعدہ ایک منصوبہ کے تحت کام ہو۔ اور مسائل تو کئی ہیں۔ آج رکشا والوں کا مسئلہ ہے۔ اردو کا مسئلہ ہے۔ طلباء کا مسئلہ ہے۔ یہ کہا گیا ہے کہ اسی طلباء ہوں تو کالجس کھولے جائینگے۔ جب آپ نے یہ مان لیا ہے کہ یہ ایک لسانی اور تہذیبی اقلیت کا مسئلہ ہے۔ تو پھر اس پر اسی کی شرط کیسے لگاسکتے ہیں۔ اگر یہ شرط لگائی جائے تو ایک ایک ضلع میں اسی کی تعداد کیسے ملے گی۔ آج ایجیٹیشن ہورہا ہے۔ بھینسہ سے خطوط آرہے ہیں اور اضلاع سے تار آرہے ہیں کہ ہم نے ہڑتال شروع کی ہے۔ ان تمام مسائل کو حل کیجئے۔

پبلک سرویس کمیشن کے بارےمیں یہ ہیکہ آپ اقلیتیوں کی تو بات کرتے ہیں۔ لیکن یہ ایسا ہے جیسے کہ ہم اس هاوز میں تعزیت کی قرارداد پاس کرتے ہیں حالانکہ واقعہ یہ ہے کہ انکے بیوی بچے بھوکے مرتے رہتے ہیں تو اس گفتگو سے کیافائدہ۔ پبلک سرویس کمیشن پر ایک مسلمان نہیں ہے هاوزنگ بورڈ پر ایک مسلمان نہیں ہے۔ اگر ہے تو آپ حقائق کے طور پر بتلا دیجئے۔ سکریٹریٹ میں دوسرے بڑے عہدوں سے ان لوگوں کو ہٹایا گیا۔ اسلئے میں نہیں سمجھتا کہ انحالات میں کوئی آپ سے مطمئن ہوگا۔ اگر کسی کے ساتھ ظلم ہو تو یقینا وہ لڑنے کیلئے تیار ہوجائیگا اور یہ نہیں دیکھے گا کہ اسکے نتائج کیا ہونگے۔ اسلئے اگر مسائل کو حل کیاجائے تو ہم سب اس میں کوپریٹ کرنے کیلئے تیار ہیں۔

میں آپکا مشکور ہوں کہ آپ نے مجھے وقت دیا۔

శ్రీ బి. పాపిరెడ్డి (ఆలూరు) :—అధ్యక్షా, మన ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన అంకెల గారడీగాఉన్న ఈ బడ్జెటును నేను అభినందించలేకపోతున్నాను. చాలావరకు మనం సాధించాలి అనుకున్న విజయాలు కరువుకాటకాలవల్ల తుపానువల్ల కొట్టుకు పోయాయని చెప్పారు. పాతకాలంలో కలరావంటివి వస్తే పోలేరమ్మ జాతరవంటివి చేసేవారు. ఇప్పుడు రిఫైన్డ్‌గా వేంకటేశ్వరస్వాములు, శ్రీరామలింగేశ్వర స్వాములు ఉన్నారు కాబట్టి లంచం రూపంలో కాకపోయినా గ్రాంటురూపంలోనైనా కొంత వారికి కేటాయిస్తే బాగుంటుంది. మనం ప్రస్తుతం ఉండేది భాగ్యనగరం. తెలంగాణా

కవులు అందరూ పాడినారు. భాగ్యనగరం మూడుకోట్ల ఆంధ్రులకు ముఖ్యపట్నం అంటూ. సంతోషించాము. దానిమీద ఇప్పుడు ప్రమాదమైన పరిస్థితులు చూస్తున్నాము. నిన్న మొన్న జరిగిన ఫౌండేషను స్టోను లేయింగులో ఒక క్రొత్త పద్ధతి సృష్టించారు. మామూలుగా ఫౌండేషను అంటే నలుగురు రావడం, రాయి రావడం, పోవడం జరుగుతూ ఉంటుంది. ఇక్కడ ప్రత్యేకత ఏమిటంటే రాయి వేయకముందు పోలీసువారి మీద రాళ్ళు వేసి రిహార్సలు చేయడం దానివల్ల గందరగోళం కావడం. తెలంగాణా సోదర సభ్యులు ఎంతసేపటికి పోలీసువారినే అంటారు. పోలీసువారు రాష్ట్రీయమైత్రంగా ఉన్నారనుకోండి. వారిని ఏదైనా అంటేనే వారు అంటారని నా దృఢ నమ్మకం. గమ్మున పోయేవారిని ముట్టుకోరు. తెలంగాణా విషయంలో ఒపీనియన్ పోల్ అంటున్నారు. ఎవరిదగ్గర తీసుకోవాలి? ఆంధ్రులందరూ ఒకటిగా ఉండాలంటే ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఇప్పుడు ఎఫ్‌క్టెడ్ పర్సన్స్‌తోనే ఒపీనియన్‌పోల్ తీసుకోవాలనే ఆర్గ్యుమెంటు తీసుకువచ్చారు. ప్రతిదానికి ఎఫెక్టెడ్ పర్సన్స్‌నుండే తీసుకుంటె బాగానే ఉంటుంది, వెల్త్ టాక్సు ఉందనుకోండి. అది ఉండాలా, అక్కరలేదా అనేది వెల్త్ టాక్సు కట్టేవారినుంచే పోలు తీసుకుంటే ఎట్లా ఉంటుంది? డా. సి. ఆర్. రెడ్డిగారు వెనుకటికి ఒకసారి disappointment starts when appointments are made అని అన్నారు. తెలంగాణాలోనే కాదు. ప్రతిచోటా డిస్‌గ్రంటిల్డ్ ఎలిమెంట్స్ ఉంటూంటాయి. ఇప్పుడున్న 28 మంత్రులను జాస్తీ చేస్తేమాత్రం అసహ్యంగా ఉంటుంది, ప్రజలందరు ఎగతాళి చేస్తారు. మనకు బోర్డులంటూ ఉన్నాయి—బెల్లం బోర్డు అని అల్లం బోర్డు అని, తోళ్ళ బోర్డు అనికూడా ఉంది. దానిని రెండు మూడు చేయవచ్చు సాధుజంతువులకు. క్రూరజంతువులకు వీటివల్ల అన్‌ఎంప్లాయిడ్ పొలిటీషియన్లకు ఉద్యోగం దొరికి గలభా తగ్గడానికి అవకాశం ఉంటుంది. మన బడ్జెటులో మ్యారేజి అలవెన్సు యిస్తామని చెప్పారు. చాలా సంతోషం. మన జనరల్ పాలసీ ఫ్యామిలీ ప్లానింగుకు అడ్డం లేకుండా యిచ్చే లోనుతోపాటు బోనసుగా విరోధ సాధనాలిచ్చి, పది సంవత్సరాలవరకు పిల్లకాయలు లేకుండా ఉంటే లోను రైటాఫ్ చేయాలి, పిల్లకాయలంటే ఇంటిలోనేఅనుకోండి, బయటి సంగతి గవర్నమెంటు ఏమీ చేయలేదు. హెల్తు విషయంగా చాలా సంగతులు చెప్పారు. కార్డియాలజీ యూనిట్సు రెండు ఓపెన్ చేశామన్నారు. ఏ ప్రాతిపదికమీద ఓపెన్ చేశారో అర్థం కాలేదు. ఎప్పటినుంచో ఉన్న కె. జి. హాస్పిటలుకు కార్డియాలజి యూనిటు పెట్టలేదు. గుంటూరులో, సికిందరాబాదులో పెట్టారు. ఓల్డెస్టు హాస్పిటలులో కింగ్ జార్జి హాస్పిటల్‌లో లేకపోవడం శోచనీయం. అది ప్రభుత్వం గమనించాలని మనవి చేస్తున్నాను. ఎడం చెన్నయ్యగారు హాస్పిటలు గురించి చాలా చెప్పారు. రాను రాను హాస్పిటల్సు మెడికల్ సర్వీసెస్‌కాకుండా వెటర్నరీ సర్వీసెస్‌గా తయారవుతున్నాయి. కాకాని వెంకటరత్నంగారి తోడ్పాటు కావాలనిపిస్తున్నది. పెద్ద కార్యము చేశాము, ప్రైవేటు ప్రాక్టీసుమీద బాన్ చేశాము అని గట్టిగా చెప్పుకుంటూవచ్చారు. ప్రయివేటు ప్రాక్టీసును బాన్ చేసినందువల్ల వచ్చిన అనర్థకాలు సంవత్సరం రోజులు చూశాము. ముఖ్యంగా హోల్‌సేల్‌గా ప్రాక్టీసు లేనివారికి 50% రైస్ వచ్చింది. హెల్తు సర్వీసులో ఉన్నవారికి ప్రాక్టీసు ప్రశ్నే లేదు. వాడికి 50% ఎన్‌హాన్స్‌మెంటు వచ్చింది. టీచింగ్ లైనులో ఉన్నవారు 20% ఉంటారు. వారికికూడా 50% పెరుగుదల వచ్చింది. కోటి రూపాయలు

ఖర్చు టాక్సు పేయర్సు డబ్బు ఖర్చవుతుంది. పేయింగ్ క్లినిక్స్‌వల్ల 75 లక్షల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉంటున్నారు. అందువల్ల అఫ్‌సెట్ అయిపోతుంది నష్టం ఉండదన్నారు. పేయింగ్ క్లినిక్సు పరిస్థితి ఎట్లా ఉందంటే ఎల్లుండి జబ్బు వస్తుందని ఈరోజు తెలియాలి. ఈరోజు రిజిష్టరు చేసుకుంటే ఎల్లుండి చేర్చుకుంటాడు. దీనివల్ల జరిగింది ఏమిటి? పేయింగ్ క్లినిక్స్‌వల్ల వచ్చేది లెక్కలు చూస్తే ఈ సంవత్సరం రెండు లక్షల రూపాయలు వచ్చిందని చెబుతున్నారు. దీనిలో చూస్తే దొంగ మెడికల్ సర్టిఫికేట్సు యిచ్చిన బాపతు ఉంది. పేయింగ్ క్లినిక్‌లో ఎక్స్‌పర్ట్సుకు మిగిలేది మూడు రూపాయలు మాత్రమే. ఈ దినాలలో మూడు రూపాయలకు ఒక బాటిల్ బీర్ అయినా రాదు. అతడు ఏమి చేస్తాడో ఆలోచించండి. రూరల్ హాస్పిటల్స్ విషయంలో ప్రయిమరీ హెల్త్ సెంటరు ఒకటి ఉంది. దానికి సంవత్సరానికి సిబ్బంది ఖర్చు 15 వేలు, మందుల ఖర్చు 2 వేలు ఇచ్చారు. అందులో 500 రూపాయలు దూదికి అవుతుంది. 500 రూపాయలు కత్తులు కటారులకు పోతుంది. వేయి రూపాయలు మంచినీటికి పోతుంది. మందులు ఏమిటి ఇస్తారో తెలియదు. సిబ్బంది ఖర్చు తగ్గించనైనా తగ్గించండి. మందుల ఖర్చు పెంచడానికయినా ఆలోచించండి. ఈ నడుమ జరిగిన వాగ్వాదాలలో ఫస్టు సిటిజన్‌ను అమర్యాదపరచారని అన్నారు. అది ప్రభుత్వంమీద చార్జి అనుకుంటా. నా చార్జ్ ఏమిటంటే ఫస్టు సిటిజన్ ఆఫ్ ది స్టేట్ శ్రీ ఖండూబాయ్ దేశాయిగారు లేబర్ లీడరుగా పేరు పొందినవారు ఫస్టు సిటిజన్ ఆఫ్ ది స్టేట్ ఆయన ఇక్కడ అడ్రెస్ చేస్తూంటే ఆయనకు జరిగిన అగౌరవానికి ఎవరు బాధ్యత వహిస్తారు? నేను కోరేది ఏమిటంటే ప్రభుత్వ పక్షాన ఏదయినా అపాలజీని వ్యక్తపరుస్తూ తీర్మానం పాసు చేసి పంపిస్తే మంచిదని చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :—అధ్యక్షా, 1970-71వ సంవత్సరానికి గాను ఫైనాన్సు మినిష్టరుగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను బలపరుస్తూ కొన్ని విశేషాలు తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఎంతో కాలంనుంచి ఒంగోలుజిల్లా ఏర్పాటు కావాలని ప్రజలలో కోరిక ఉండినది. దానిని మన్నించి ప్రభుత్వం ఇప్పుడు ఒంగోలు జిల్లా ఏర్పాటు చేసినందుకు మొదట ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. అయితే ఒంగోలు జిల్లా ఏర్పడినంతమాత్రాన ఆ ప్రాంతానికి సౌకర్యం జరగకపోతే ప్రజలు నిరుత్సాహపడతారు. అయితే ఎంతవరకు ప్రభుత్వం ఆ ప్రాంతాలను సరియైన దృష్టితో చూసి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తారో ముందు చూడవలసిఉన్నది. ముఖ్యంగా ఒంగోలుజిల్లాలో కలుపబడిన నెల్లూరుప్రాంతం అన్ని ప్రాంతాల కంటె వెనుకబడిన ప్రాంతమని చెప్పడానికి చాలా ఆధారాలున్నాయి. దానిని గురించి ఎవరూ కూడా అనుమానించవలసిన పనిలేదు. ఈ జిల్లాలోనే రాయలసీమకు చెందిన గిద్దలూరు, మార్కాపురం భాగాలను కలపడం జరిగింది. రాయలసీమ బోర్డుక్రింద వారికి కలగవలసిన లాభాలు తగ్గిపోతాయనే నిస్పృహ కలుగుతున్నది. అటువంటి యిబ్బంది లేకుండా రాయలసీమ బోర్డుక్రింద ఆ ప్రాంతంలో ఉండే మిగతా ప్రాంతాలకు ఏవైతే ప్రభుత్వం చేయాలని అనుకుంటున్నదో ఆ సహాయాలను ఈ రెండు తాలూకాలకు, వాటికంటె వెనుకబడినటువంటి నెల్లూరుజిల్లా ప్రాంతానికికూడా కలిగించాలని

కోరుతున్నాను. ఈ ప్రాంతంలో నీటి వనరుల గురించి ఏలాంటి పెద్ద ప్రాజెక్టులు లేవు. చిన్న నీటి వనరులుకూడా మూడవ ప్రణాళిక అయిపోయిన తరువాత ధనాభావం చేత చాలా ప్రాజెక్టులు శాంక్షను అయినవి మొదలు పెట్టకుండా 4 లక్షలు ఖర్చుపెట్టిన తరువాతకూడా పూర్తికాని దశలో నిలచిపోవడం జరిగింది. మా తాలూకాలో ఇప్పటికి 4 స్కీమ్సుపైన దాదాపు 15-16 లక్షలు ఖర్చుపెట్టి ఇంకొక నాలుగైదు లక్షలతో పూర్తిచేయడానికి మూడు ఎకరాలు సాగు అవడానికి అవకాశం ఉండికూడా డబ్బులేని కారణంచేత సంవత్సరం నుంచి నిలిపివేశారు. 5 లక్షలు ఖర్చుపెట్టి ఒక చెరువు పూర్తి చేస్తే 1967లో వచ్చిన పెద్ద వర్షాలకు పూర్తయిన వెంటనే తెగిపోవడం జరిగింది. మూడు సంవత్సరాలు అయినాకూడా ఆ చెరువును తిరిగి ప్రారంభించడానికి డబ్బులేదనే కారణంచేత నిలిపివేయడం జరిగింది. అట్లాంటి పరిస్థితిలో వెనుకబడిన ప్రాంతాలతో ఒక జిల్లా ఏర్పాటు చేసినప్పటికి ప్రత్యేకంగా నిధులను కేటాయించి అవసరాలను వెంటవెంటనే తీర్చలేకపోతే ప్రజలు జిల్లా వచ్చిన సంతోషాన్ని వెలిబుచ్చలేకపోవచ్చు. ముఖ్యంగా ఈ ప్రాంతాలలో నీటి వనరులు లేకపోవడమే కాకుండా మోటబావులపైన ఆధారపడి ఉంది. మోటబావులతో వ్యవసాయం చేయడం చాలా కష్టమైన విషయం. అందువల్ల ఎలక్ట్రిసిటీ గురించి ఎన్ని దఫాలుగానో ప్రతి సమావేశంలోను ఎలక్ట్రిసిటీని ఆ ప్రాంతానికి విస్తరింపు చేయవలసినదని కోరుతున్నప్పటికి అది అనుకున్నంత తొందరగా జరగకుండా పోతున్నది. ప్రతిదానికి ధనాభావమే కారణం. అందువల్ల ఆ ప్రాంతంలో రెమ్యూనరేటివ్‌తో సంబంధంలేకుండా, గ్రామాల మధ్య ఎక్కువదూరం ఉన్నది కాబట్టి లైను వేయడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది కాబట్టి రెమ్యూనరేటివ్ గాదని ఎలక్ట్రిసిటీ రావడానికి వీలులేదని నిలిపివేయడం జరుగుతున్నది. ఈ రోజున గవర్నమెంటు పెట్టే పాలసీల కోసము గ్రామ గ్రామాలు దగ్గరకు రావాలన్నా వీలు కాదు. నీరు లేనిచోట నీరు వచ్చేదానికి మన పాలసీ వర్తించదు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సహాయము జరిగే విధంగా చూడాలి. అన్ని వసతులు ఉన్నవారికి ప్రభుత్వము చేయడము కాదు. ఎక్కడ ఇబ్బంది ఉన్నదో చూసి అక్కడున్న పద్ధతుల ప్రకారము చేయడానికి వీలులేకపోతే అక్కడి పరిస్థితులకు అనుకూలముగా పాలసీలను మార్చి ప్రజలకు సహాయముచేసే విధంగా వుండాలి కాని బాగుపడిన వారికి, బాగుపడనివారికి ఒక్కటే పాలసీ అంటే బాగుపడనివారి పరిస్థితి ఎన్ని సంవత్సరాలు గడచినా అట్లాగే ఉంటుంది. స్వరాజ్యము వచ్చి 22 సంవత్సరాలైనా కూడ కొన్ని ప్రదేశాలలో త్రాగడానికి మంచినీరు లేదు. మా ప్రాంతములో నీటిలో ఫ్లోరిన్ వుండడమువల్ల ఆ నీరు త్రాగితే జబ్బు వస్తుంది. ఆ జబ్బుకు మందులేదని డాక్టర్లు చెబుతారు. ఎంత ఖర్చు అయినా కాని ఆ ప్రాంతానికి మంచినీటి సదుపాయాన్ని కలుగచేయడము అవసరము. ఫ్లోరిన్ లేని నీరు ఎక్కడనుంచో తీసుకొనిరావడానికి ఎక్కువ ఖర్చుతో కూడిన వ్యవహారము అవుతుంది. నాగార్జునసాగర్ నీటిని మొదటి స్టేజిలో దర్శి మూసివరకు యిస్తామని చెబుతున్నారు. నాగార్జునసాగర్ నీటిని ఆ ప్రాంతములో పారించగలిగితే నీటిలోఉన్న ఫ్లోరిన్ కంటెంట్ పోవడానికి వీలువుందని చాలమంది చెప్పడము జరుగుతున్నది. ఆ ఉద్దేశ్యముతో అయినా ప్రభుత్వమాలోచించి పెన్నా నదివరకు మొదట స్కీము వున్నప్పటికి నెల్లూరుజిల్లా నుంచి ఒంగోలుజిల్లాకు కలిపిన [illegible] తాలూకాలకు కనీసము మన్నేరువరకు నాగార్జునసాగర్ రైట్ కెనాలును

పొడిగించి నీరు అందిస్తే ఆ నీరు వస్తుందనే ఆశతో అయినా ప్రజలు బ్రతకడానికి వీలువుంటుంది. వేరేచోటనుంచి మంచినీరు తీసుకురావడానికి ఖర్చుపెట్టేదానికన్న ఆ లక్షలు దీనిపైన ఖర్చుపెడితే మంచినీటి సదుపాయము కలుగుతుంది. వ్యవసాయానికి ఎంతయో ఉపయోగకరముగా ఉంటుంది. మా ప్రాంతములో ఎటువంటి పరిశ్రమలు లేవు. ముందుకూడ ఎటువంటి పరిశ్రమలు వచ్చే అవకాశము కన్పించడములేదు. మా ప్రాంతానికి నాగార్జునసాగర్ కెనాలను పొడిగించి మంచినీటి బాధను తొలగించాలని, ఆ ప్రాంతములో 2, 3 లక్షల ఎకరాల సాగుకు అవకాశము కలుగచేయాలని కోరుతున్నాను. ఆ ప్రాంతములోని ప్రజలకు ఎంతో మేలు చేసినవారు అవుతారు. రైతులకు ఎక్కువగా సహాయము చేస్తామని చెబుతున్నారు. కాని మిగతా జనముతో పోల్చి చూసుకొన్నప్పుడు రైతులకు ఎక్కువ సహాయము జరగడములేదని అనుకోవలసి వుంటుంది. వ్యవసాయము అంతా ప్రకృతిపైన ఆధారపడి వుంటుంది. తుఫానులు వస్తున్నవి. అధిక వర్షములు వస్తున్నవి, వర్షాలు లేకుండా పోతున్నవి. ప్రకృతిపైన ఆధారపడి వుండడమువల్ల రైతుకు ఎంతో నష్టము కలుగుతున్నది. రైతాంగము ఎంత నష్టపడినా ప్రభుత్వము నుంచి అందే సహాయము వెయ్యోవంతు కూడ వుండడము లేదు. ఈ సంవత్సరము వర్షాలు ఎక్కువగా పడినవి కాబట్టి పంటలు బాగానే పండినవి అని అనుకొంటున్నారు. అధిక వర్షాలవల్ల మా ప్రాంతములో ఏ పంట కూడ పదోవంతు కూడ పండలేదని చెప్పవచ్చును. శిస్తులు, అప్పులు వసూళ్లు కొంతకాలము నిలుపుదల చేయాలని కాల్ అటెన్షన్ మోషను యిస్తే రెవెన్యూ డిమాండుపైన మాట్లాడినప్పుడు చెప్పవచ్చునని స్పీకరుగారు దానిని డిస్అలౌ చేశారు. శిస్తు వసూలుకు తొందర చేయవద్దని ఆదేశాలు యివ్వాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, 30, 40 సం. ల జాతీయోద్యమము తరువాత ఇప్పటికి 20 సం. లు స్వాతంత్ర్యాన్ని అనుభవించాము. జాతీయోద్యమములో ఐక్యత కావాలని. ప్రజలు క్షేమము కావాలని కోరిన మనము స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ఐక్యత బదులు విచ్ఛిన్నము, సేవ బదులు ద్రోహం త్యాగం బదులు స్వార్థము వినమ్రత బదులు అహంకారం దేశము నాలుగువైపులా పెచ్చరిల్లి పోతున్నది. ఇది ప్రపంచము మొత్తముగా వస్తున్న విధానము. ఎవరికైనా శని పడితే శని మంత్రము పఠిస్తే పోతుంది అన్నట్లు స్వతంత్ర పార్టీవారు, జనసంఘము పార్టీ, ఇండికేటు, సిండికేటు అన్ని పార్టీలు సోషలిజం, సోషలిజం అని అంటున్నారు. దానితో సోషలిజం కాస్త చచ్చిపోయింది. అసలు సోషలిజం ఏ పరిస్థితిలో వుందో అయోమయ పరిస్థితి వచ్చి స్వార్థపూరిత జీవితములో లంచగొండితనము విజృంభించినది. పొట్టి శ్రీరాములుగారి త్యాగమువల్ల ఆంధ్రప్రదేశ్ భారతదేశములో అగ్రస్థానములో వుంది అనుకొంటే ఈనాడు తెలుగువాడుగా తల ఎత్తుకొని తిరిగే యోగ్యత లేని అయోమయ పరిస్థితిలో పడవలసి వచ్చింది. ఇది ఒక్క తెలుగు వారికే కాదు. ఇతర భాషల అన్నింటికి వచ్చినది. ఎప్పుడయితే జాతీయ స్వభావము కల్గిన భాషా స్వాతంత్ర్యము, భాషా ఉద్యమము పోయినదో అప్పుడు వికృత రూపములో మతతత్వము, కులతత్వముగా మూర్తీభవించి రాజకీయాలలో.

ఎన్నికలలో పరిపాలనలో అన్నింటిలో వచ్చి మైనారిటీస్ అంటే కోపము వచ్చి స్వార్థపూరిత జీవితము వచ్చినది. ధనవంతుడు రౌడీని వెంటబెట్టుకొని సమాజాన్ని తన్నాలని ప్రయత్నము చేస్తున్నాడు. ఆ రౌడీకి కోపము వస్తే ఆ ధనవంతుల్ని కూడ తన్ని అరాచకము మిగిలేటట్లు చేస్తాడు. అదే భారతదేశములో మిగలబోతుందా అనే భయము కలుగుతున్నది. ఆర్థికమంత్రిగారు యిచ్చిన బడ్జెటులో వారి దగ్గర డబ్బు లేదు, కేంద్రము వైపు చూస్తున్నాము అంటారు. కేంద్రాన్ని అడిగితే వారు ఇంటర్‌నేషనల్ బ్యాంకువైపు చూస్తున్నామని అంటారు. వారు ఒకరి మొగము ఒకరు చూసుకొని వెనుకపడ్డ దేశాల సంగతి జ్ఞాపకము లేదని అంటున్నారు. తరువాత రాజకీయ నీతితో ఆలోచిస్తే కౌంటింగ్ ఆఫ్ హెడ్స్ కట్టింగ్ ఆఫ్ హెడ్స్ అనే సిద్ధాంతంలో పార్లమెంటరి డెమోక్రసి ప్రారంభమైతే కౌంటింగ్ ఆఫ్ హెడ్స్ ఎగిరి కట్టింగ్ ఆఫ్ హెడ్డింగ్స్ తేల్చుకోవలసిన స్థితి. అరాచం దేశంలో వచ్చింది. ఆర్థిక విధానం చూస్తే national income 46 వేల కోట్లు అయితే సామాన్యుడికి రోజుకు రూ. 0-2-6 కూడా రావటం లేదు నైతికంగా చూస్తే సినిమాలు, నాటకాలు, ఈ కల్చరల్ ప్రోగ్రామ్స్‌తో పతనం జరుగుతోంది. ఇవన్నీ తలచు కొంటే ఏమి చేయాలి ? గయోపాఖ్యానంలో ఒక పద్యం జ్ఞాపకం వస్తోంది. "పదునాల్గు భువనములు వెదికిచూడ-నేను తలదాచుకొను నెలవు లేదు." అని గయుడు చెపుతాడు. అట్లాగే ఇప్పుడు నీతి, ధర్మం, నిజాయితి పదునాల్గు భువనములు వెదికిచూడ-మేము తలదాచుకొను నెలవు లేదు'' అని అంటున్నాయి. అయినా నిరాశ పడేవారం కాము. 1906 లోని స్వాతంత్రోద్యమం జ్ఞాపకం పెట్టుకొంటే-ఆనాడు జాతిని చీల్చరాదు. భారతదేశంలో ఒక్క రాష్ట్రం చీలిస్తే భారతదేశం చీలదు, కలిసే వుంటుందని లార్డు కర్జన్‌లో నీవు పనికిరావు అన్నాము. ఆరోజు అలా స్వరాజ్యోద్యమం సాగింది. సాగింది జాతీయోద్యమం సాగింది స్వదేశీ ఉద్యమం సాగింది. స్వయం ఉద్యమం సాగింది 1908 లో లార్డుకర్జన్ చేయలేకపోయిన దానిని 1947 లో మౌంట్‌బ్యాటన్ ఒక్క బెంగాల్‌నే కాకుండా, భారతదేశం మొత్తాన్నే చీల్చాడు. ఆ రోజునుండి అహంకారం పుట్టింది. స్వార్థం పుట్టింది చీల్చు. చీల్చు చీల్చు అనేది వచ్చింది. మొట్ట మొదట దేశాన్ని చీలుద్దాము అనుకొన్నారు తరువాత రాజకీయాలు చీలుద్దాము అనుకొన్నారు. పార్టీలు చీల్చారు. మనుష్యులను చీలుస్తున్నారు. సమాజాన్ని చీలుస్తున్నారు. ఆర్థిక విధానాన్ని చీలుస్తున్నారు. ఈ విధంగా పోతే ఎక్కడికి పోతుందో ఆలోచించాలి. బాధకలుగుతోంది. స్వాతంత్రోద్యమం నాడు బయలు దేరిన ఆశయం ఇదేనా ? అందుకేనా మనం పుట్టింది ? అందుకేనా మనం ఇదిచేసింది ? అందుకే గాంధీగారు అదృష్టవంతుడు. స్వరాజ్యం వచ్చి దేశం ముక్కలై దౌర్భాగ్య స్థితిని ఎదుర్కోబోతుంటే ఆయన చనిపోవటం తటస్థించింది. అది కూడా ఘాతు కత్వంలోనే జరిగింది. అది కూడా కేటింగ్ ఆఫ్ హెడ్స్‌కాకుండా కట్టింగ్ ఆఫ్ హెడ్స్ సిద్ధాంతంలోనే చంపారు. ఎసంబ్లీ మెంబర్ని అయినందుకు నేను సంతోషిస్తున్నాను. మంత్రులయినందుకు వారు సంతోషిస్తున్నారు. జిల్లా పరిషత్ చైర్‌మన్ అయినందుకు యింకోరు సంతోషిస్తున్నారు. తిండి లేదు, క్షేమం లేదు. ఆడంబరాలు పెరిగాయి. ఇది నాజీవితంలో 19వ బడ్జెటు, ఈ 19 బడ్జెటులలో కన్పిస్తున్నది. రోజారోజుకు

దిగజారిపోతూ దీవాళాతీసే బడ్జెటు తప్ప మరొకటి కల్పించటంలేదు. ఇదేనా భారత దేశం స్థితిని కాంగ్రెసు అధికారంలోకివచ్చి, స్వార్థ పూరితులై మొదట బయలుదేరిన ఉన్నత ఆశయాలు మరిచిపోయి స్వార్థం స్వార్థం అంటూ thyself పోయి myself వచ్చింది. అప్పుడేనాశనం అయింది. నేను మనవిచేసేది ఇప్పటికైనా ఆలోచిద్దాము మనభవిష్యత్తు సంతానానికి ఏమి అప్పగించి వెడదాము ? అప్పులు అప్పగించి వెడదామా ? అనాగరికత అప్పగించి వెడదాము, బీదత్వం అప్పగించి వెడదామా ? ధనవంతుడు సర్వైశ్వర్యాలు అనుభవిస్తున్నాడు కాని సామాన్యుడ్ని బజార్లో తంతే దిక్కులేదు, చంపితే దిక్కు లేదు. Law and order లేదు, ఎవరి చేతుల్లో వారు కత్తులు పట్టుకొని కొట్టు కొంటుంటే నోరు ఎత్తలేని పరిస్థితిలో ప్రభుత్వం వున్నప్పుడు అటు పోలీసు, ఇటు ధనవంతుడు సామాన్యుడ్ని గొంతు పిసికేస్తుంటే ఈ సమాజం ఏమి అవుతుందో తెలియటం లేదు. ఏడుపువస్తున్నది ఇవాళ సోషలజం కావాలంటున్నాము. సోషలిష్టు కంచెంట్‌లో నేషనల్ మూమెంట్‌ను మళ్ళీ అభివృద్ధి చేసుకోవలసివుంది. అదికాక పోతే మనల్ని తన్ని యువకులు వస్తున్నారు. అంతే చదవాలి. చదవాలి అంటున్నాము. చదువుకొన్నవారికి. కష్టపడి చదివి ఎక్కువ మార్కులు తెచ్చుకొన్నవారికి ఉద్యోగాలు లేవవి అంటున్నారు. చదవకపోయినా సర్టిఫికేట్‌వుంటే పలుకుబడి కలవాడికి ఉద్యోగం దొరుకుతున్నది. నా ఆవేదన ఈ House ద్వారా ప్రజలకు తెలియచేసుకొంటున్నాను. భవిష్యత్తు మీద ఈ ప్రభుత్వం ఏదైనా ఆశ చూపిస్తారా? వారిలో వారి తగాదాలేనా లేక సోషలిజం అమలు జరుపుతారా ? కాన్స్టిట్యూషన్ అతి పవిత్రమైనదని మనం చెబు తున్నాము మొట్టమొదట వ్రాసింది డైరెక్టివ్ ప్రిన్స్‌పల్స్ తరువాత ఫండమెంటల్స్ డైరెక్టివ్ ప్రిన్స్‌పల్స్‌లో ధనం ఎక్కడా చేరకూడదని వ్రాసిన దానివి—అతని ఆస్తిని కదిలించటానికి వీలులేదని చెప్పటం డెమోక్రసీయని డైరెక్టివ్ ప్రిన్స్‌పల్స్‌ను ఇంప్లి మెంటు చేయవలసిన బాధ్యత కాన్స్టిట్యూషనుకు లేదు. ఈ కాన్స్టిట్యూషను ఎవరి కోసం పుట్టింది ? ధనవంతుల కోసం పుట్టింది, వారి ఆస్థి రక్షణకు పుట్టింది, మార్క్స్ ఒక మాట చెప్పారు. ధనవంతుడి ఆస్థి రక్షణ కోసం ఎప్పుడైతే పోలీసులు సమాజం దగ్గరకు వెడుతుందో, అప్పుడు మిగిలింది అరాచకం. అప్పుడే క్రిందవున్న ప్రజానీకం తన్ని స్వతంత్రం తీసికొంటారు. సర్వాధికారం తీసికొంటారని చెప్పారు. ఇప్పుడే దేశాన్ని ఈ స్థితికి తీసుకువచ్చారు. కౌంటింగ్ ఆఫ్ హెడ్స్‌ద్వారా తేల్చు కొంటారో కటింగ్ ఆఫ్ హెడ్స్ ద్వారా తేల్చుకొంటారో ప్రభుత్వం ఆలోచించాలి, కటింగ్ ఆఫ్ హెడ్స్‌వద్దు. వద్దు, వద్దు అని చెబుతున్నాను. కాని దానికి కావలసిన అవకాశాలన్నీ సమాజానికి ప్రభుత్వం కల్పిస్తున్నది. ఈ సమాజాన్ని బలపరుస్తున్నది రాజ్యంగం. ఈ రాజ్యంగం ధ్వంసమైపోవాలి. ఈ దేశంలో మార్పురావాలి. ప్రజా నీకం స్వాతంత్ర్యం సాధించుకోవాలి. అడుగునవున్న ప్రజానీకం ఆనందం అనుభ వించే రోజు రావాలి.

శ్రీ వై. వెంకట్రావు :—డైరెక్టివ్ ప్రిన్సిపల్స్. ఫండమెంటల్ రైట్స్‌గురించి చెబుతూ ముందు అధి వ్రాశారు. తరువాత ఇదివ్రాశారు అని చెప్పారు. రెండూ అమలు పరచాలని చెప్పండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దానికి దీనికి కాంట్రవర్సి వస్తుంది.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి):—ఆ కాంట్రవర్సి ఇప్పుడు తేలేది కాదు లెండి.

శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం) :—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జటులో మనం అనుసరించే కొన్ని మూలసూత్రాలను ప్రతిబింబించలేదు అవేది వావిలాల గోపాలకృష్ణయ్యగారి ఆవేదనలో అర్థమవుతుంది. ఆయన చాల విషయాలు చెప్పారు. నేను తుఫానుగురించి మనవిచేస్తున్నాను. తుఫానుగురించి బడ్జటులో ప్రస్తావించారు కాబట్టి నేను తూర్పుగోదావరిజిల్లా కోనసీమకు చెందినవాడిని కాబట్టి ఒకటి మనవిచేస్తాను. ఆ జిల్లాలో కలిగిన నష్టానికి మన రాష్ట్రప్రభుత్వమే 30 కోట్లు ఇస్తే చాలునని కేంద్రాన్ని కోరింది, అయితే 105 కోట్లు అంచనావేసిన దానిలో తక్కినది మనరాష్ట్రప్రభుత్వం భరిస్తుందా అంటె అదిలేదు. యీ 105 కోట్లు యీ సైక్లోన్‌కు ఖర్చుచేసినట్లు ఆధారంలేదు. తూర్పుగోదావరిజిల్లాకు 6 కోట్ల 70 లక్షల రూపాయలు పశ్చిమగోదావరి జిల్లాకు 4 కోట్ల రూపాయలు కృష్ణాజిల్లాకు 2½ కోట్లు ఇచ్చారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, ఖమ్మం జిల్లాలుకూడ నష్టం భరించాయి. అయితే యీ కోనసీమప్రాంతంలో చెప్పాలంటే పేపర్లుకూడ సరిగా ఫోకస్ చేయలేదు. చాలమంది పెద్దలు ఆలస్యంగావచ్చి చూచారు. ముఖ్యమంత్రిగారు రెవిన్యూమంత్రిగారు పర్యటించారు. అక్కడజరిగిన బీభత్సమయిన పరిస్థితి కోనసీమలో లివింగ్ మెమొరిలో జరగని దుస్సంఘటన గత తుఫానులో జరిగింది. కోనసీమ కేరళలాగ కొబ్బరికి ప్రసిద్ధి. ఆ కొబ్బరి నష్టంచూస్తే చాలమంది రైతులు తోట ఎక్కడచూస్తే హార్టు ఫెయిల్ అవుతుందోనని వారికొడుకులు వారిని ఇల్లు కదలనీయలేదు. కొబ్బరిచెట్టు ఒకటి పోయిందంటే దానినష్టం అంచనావేయడం కష్టం. ఒక అరటిచెట్టుపోతే గెల నాలుగురూపాయలని అంచనావేయవచ్చు. కొబ్బరి మొక్క పోతే దానినష్టం అంచనావేయడం కష్టం. అది వందసంవత్సరాలపంట. కొబ్బరిమొక్క వేయాలంటే 10 రూపాయలు ఖర్చుచేయాలి. దాని ఫలసాయం తేవాలంటే 5, 6 సంవత్సరాలు పడుతుంది. యీ నష్టం ఒక కోనసీమకే 100 కోట్ల రూపాయలనష్టం అని అంచనావేశారు. ఏదో సాయంచేశారు. రయితులకు శిస్తు మాఫీచేయాలి, అప్పులివ్వాలని ఉంది. కాని ఇంకా పంపిణీ జరగలేదు. ముఖ్యంగా మాస్టర్ ప్లాన్స్ పెట్టారు. కో-ఆపరేటివ్ సొసైటీస్ పెట్టారు. 13 వేల ఎకరాల లంకభూములు వీకర్ సెక్షన్స్‌కు ఇచ్చారు, శిస్తులు కట్టమంటారు. పేదవారికి 50 రూపాయలు అయితే శిస్తుమాఫీ చేస్తామన్నా ఇంతవరకు ఆర్డర్సు జారీచేయలేదు. వెంటనే ఆర్డర్సు పంపించాలి. తరువాత షెడ్యూల్డు కాస్ట్సుకు ఒక కోటి రూపాయలు కేటాయించామన్నారు. షెడ్యూల్డు ట్రయిబ్సుకు పది సంవత్సరములలో 10 కోట్లు ఖర్చుచేసి ప్రతిసంవత్సరం 2½ కోట్లు ఖర్చుచేయాలనిఉంది. షెడ్యూల్డుకాస్ట్సుకు అనుకున్నంతగా అభివృద్ధిసాధించలేదు. వారికికూడా 10 కోట్లు కేటాయించి షెడ్యూల్డుకాస్ట్సు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నారు. ఇక షెడ్యూల్డుకాస్ట్సుకు స్కాలర్‌షిప్పుల విషయంలోగాని హాస్టల్ విషయంలోగాని ప్రభుత్వం ఇచ్చినడబ్బు దుర్వినియోగం అవుతోంది. అందుకని ప్రభుత్వమే

ఈ హాస్టల్సు అన్ని తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం జిల్లాస్థాయిలో తాలూకా స్థాయిలో క్రమేపీ యీ హాస్టల్సుఅన్ని ప్రయివేటు మేనేజ్‌మెంటు నుంచి తీసుకోవాలి. షెడ్యూల్డుకాస్టువాడు అయినంతమాత్రాన 50 మంది పిల్లల భవిష్యత్తుకంటె ఒక హాస్టల్ మానేజరు నిమ్నజాతివాడయినంతమాత్రాన అతని అభివృద్ధి గొప్పకాదు. స్కాలర్‌షిప్పులు పిల్లలకు డైరక్టుగా పంపించాలి. ఈ మధ్య దళారీలను తప్పించాలి. భూములగురించి క్రాష్ ప్రోగ్రాముఅని పెట్టారు: క్రాష్ ప్రోగ్రాము ఇంతవరకు గ్రామాలలో గ్రామ సంఘాలే నిర్మాణం కాలేదు. 3 మాసాలు పైగా అయింది ఇక్కడ ఏప్రిల్ నెల అయితే క్రాష్ ప్రోగ్రామ్ టైము అయిపోతుంది. కాబట్టి మేము ఇక చేసేదిలేదనకుండా ఇంకొక 6 నెలలు పొడిగించి ఈ క్రాష్ ప్రోగ్రాములు తాలూకాకమిటీలలో, గ్రామకమిటీలలో జరిగేలోపాలు సవరించాలని కోరుతున్నాను. చాలచోట్ల ఎప్పటినుంచో సాగుచేసుకుంటున్న 400-600 ఎకరాలకు బీదహరిజనులకు పట్టాలివ్వడం లేదు. యీ మధ్య నేను శ్రీకాకుళం వెళ్లాను. అక్కడ టెక్కలితాలూకా నందికొమ్మ అనే గ్రామంలో 60-70 సంవత్సరములనుంచి సాగుచేసుకునే భూమికి పట్టాలులేవు. అదేరకంగా మానియోజకవర్గంలో నిమ్మనాయలకొత్తపల్లి అనే గ్రామంలోఎప్పుడోనిమ్న జాతులవారు సాగుచేసుకుంటుంటె వారికి పట్టాలులేవు. అది వెంటనే ఏర్పాటు చేయాలి.

తరువాత సోషలిజం గురించి చాలమందిపెద్దలు చెప్పారు, సోషలిజం ఆవడినుంచి బెంగుళూరువరకు, బెంగుళూరునుంచి బొంబాయివరకు, బెంగుళూరునుంచి అహమదాబాదువరకు సోషలిజంగురించి వింటున్నాం. దురదృష్టవశాత్తు మనమంత్రివర్గంలో ఉన్న సభ్యులలోనే భేదాభిప్రాయాలున్నాయి, సోషలిజం అంటె భూసంస్కరణలలో పెద్దమార్పు తేనవసరంలేదు. రావలసినవి ఇదివరకే అనేకరకాలలో వచ్చాయని కొంతమంది అంటుంటె మంత్రిగారు తిమ్మారెడ్డిగారు అన్నట్లుగా ఒక పత్రికలో వార్తవచ్చింది. భూమి పంచడానికి ఎక్కడుంది? బ్రహ్మదేముడు ఒక సుత్తిని సృష్టించి ఆ సుత్తితో భూమిని బాగా సాగుచేస్తే అప్పుడు పంచడానికి వీలవుతుంది లేకపోతే లేదు అన్నట్లుగా ఆంధ్రజ్యోతిలోనో ఎక్కడో చూచాను. యీ రకమయినా భిన్నధోరణులు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్సులో ప్రదర్శించడం మంచిదికాదు. నిన్ననే పత్రికలో చూచాము. ఉత్తరప్రదేశ్‌లో ఏ ఒడుదుడుకులున్నప్పటికి చరణసింగు ప్రభుత్వం ఉండే సుగర్ ఫ్యాక్టరీస్‌ను గవర్నమెంటు అజమాయిషిలోకి తీసుకున్నారు. 3, 1, 2, ఎకరాలుగాఉన్న అన్నింటిమీద శిస్తు మాఫీ చేయడం జరిగింది. అటువంటిది ఏదో ఒక రకమయిన నిర్మాణాత్మకమయిన కృషిచేస్తే బాగుండేది. మనం సోషలిజం, డిమక్రసి అనే నినాదాలకోసం కాకుండా ప్రాక్టికల్‌గా ఆమోదించాలని కోరుతున్నాను. సోషలిజంగురించి మాట్లాడేటప్పుడు. I take strong objection to the All India Radio for entirely using Hindu religion in its activities. ప్రభుత్వ ఆఫీసులలోకూడ కాకినాడలో పోలీసు ఆఫీసులలో తిరుపతి వెంకటేశ్వరుని బొమ్మపెట్టారు. ఆర్.టి.సి. లో పెట్టారు. వ్యక్తిగతమయిన అభిప్రాయాలుండవచ్చు. కాని ప్రభుత్వ యంత్రాంగం నడిపించే ఇన్‌స్టిట్యూషనులలో, దేవుని ఫోటోలు ఎందుకు? మద్రాసులో అన్నాదురైగారు ఏర్పాటుచేశారు. అటువంటిది లేకుండా చేయాలని కోరుతున్నాను. ఒక ప్రక్కముస్లిములను భారతీయులను చేయాలని క్రయిస్తవులను. భారతదేశంనుంచి పంపించేయాలని

ఇటువంటివి ఉంటె సెక్యులరిజమ్ సర్వైవ్‌కాదు. షేక్ అబ్దుల్లావారు మనస్సు మార్చుకుని గఫూర్‌ఖాను ప్రభావంవలన దేశం పతనమయితే నేనూ పతనమవుతాననే ధోరణిలో ఉంటే మనం ఏదో ఫాదర్ పెరర్‌గారిని రాయలసీమ బోర్డుకు ఆహ్వానించారని ముస్లిములను భారతీయులను చేయాలని అంటే సెక్యులరిజములో లాభంలేదు. ఆఖరిసారిగా మనవిచేసేది ప్రాంతీయ తత్వాలను నిర్మూలించేసి తెలంగాణాఅని, రాయలసీమఅని, సర్కారుఅని యీ రకంగా తావుఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ అనే పేరుపెట్టి జిల్లాల పేరుమీదుగా పిలిస్తే బాగుంటుంది. తెలంగాణ కావచ్చు, రాయలసీమ కావచ్చు, శ్రీకాకుళం, విశాఖపట్టణం వారికి జోర్దు పెట్టాలని కోరినారు. ఏది అడగనివారు కోస్తా ఆంధ్రులేనా అని అడుగుతున్నాను. అందువలన ఆంధ్రప్రదేశ రాష్ట్రం వరంగల్లుగాని, నల్లగొండగాని, శ్రీకాకుళంగాని, కర్నూలు చిత్తూరు అయినా ఒక్కొక్క రాష్ట్రం జిల్లాపేరుపెట్టి ఆంధ్రప్రదేశ్‌గా వ్యవహరించాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

The House then adjourned till Half-past Eight on Saturday the 28th February, 1970.